సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 9 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 80
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం షష్ఠి ఉ.10.30, ఉత్తర సా.5.15, వర్జ్యం రా.2.08 నుండి 3.49 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.46 నుంచి 9.30 వరకు తిరిగి మ.12.25 నుంచి 1.09 వరకు

### ఈడీ దాడులపై
# మమత ఫైర్

● ఈడీ దాడులు జరుగుతుండగా ఐప్యాక్ చీఫ్ ఇంటికి చేరుకున్న మమతా బెనర్జీ ● నీచంగా వ్యవహరిస్తున్న హోమ్ మంత్రి షా : మమతా

మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా కోల్కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఆ సంస్థ సహవ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో కూడా సోదాలు చేస్తోంది. ప్రతీక్ జైన్ తృణముల్ కాంగ్రెస్ ఐటీ సెల్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. అటు ఈడీ దాడులను నిరసిస్తూ బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లారు. ఫేక్ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణంలో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. అయితే,రాజకీయ కుట్రలో భాగంగానే తనిఖీలు చేస్తున్నారని మమత దుయ్యబట్టారు.



### శాంతిని కోరుకోవడం
# రాజద్రోహమా




6 లో

● భారత్- పాకిస్థాన్ యుద్ధం వద్దనుకోవటం నేరమా? ● రాజద్రోహం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఓ యువకుడి కేసు విచారణ ● షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు

రాజద్రోహం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఓ యువకుడికి హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. భారత్- పాకిస్థాన్ యుద్ధ సమయంలో పాక్ జాతీయుడితో మాట్లాడుతూ అభ్యంతకర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై రాజద్రోహం కేసు నమోదైంది. రెండు దేశాల మధ్య శాంతిని కోరుకోవడం రాజద్రోహం కిందకు రాదని తీర్పు సమయంలో హైకోర్టు వ్యాఖ్యానించింది."భారత్- పాక్ యుద్ధంపై విమర్శలు చేస్తూ ఒకరితో మాట్లాడుతున్న ఫొటోలు, వీడియోలతో కూడిన పెన్ డ్రైవ్ను ప్రాథమిక సాక్ష్యాలుగా అందించారు. మతంతో సంబంధం లేకుండా ప్రజలందరూ కలిసి ఉండాలని, యుద్ధాలతో ఎలాంటి ఉపయోగం లేదని వారు అన్నారు.

### మోడీ ప్రభుత్వానికి
# పేదలపై కక్ష

● అందుకే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మార్చారు ● నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేసే కుట్ర ● కేంద్రం ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే అంగీకరించం ● సీఎం రేవంత్ రెడ్డి



2 లో

## నాకు 'నోబెల్ల పెద్ద మ్యాటర్ కాదు

● ఒంటిచేత్తో 8 యుద్ధాలు ఆపినోడిని ● మరోసారి యుద్ధాల ప్రస్తావన తీసుకొచ్చిన ట్రంప్ ● నోబెల్ బహుమతి తనకు పెద్దగా పట్టింపు లేదంటూ వ్యాఖ్యలు

వివరాలు-6లో



### భారత్‌పై 500 శాతం
# టారిఫ్‌లు

● కీలక బిల్లు కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..! ● రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ ఎక్స్ వేదికగా పోస్టు




6 లో

ఉక్రెయిన్లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్నకు అధికారం లభిస్తుంది.

### రవాణా రంగంలో
# విప్లవాత్మక మార్పులు

● ఓఆర్ఆర్ పరిధిలో 100 శాతం ఈవీలు ● మంత్రి పొన్నం ప్రభాకర్

కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన న్యూఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించిన రవాణా అభివృద్ధి మండలి 43వ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం రవాణా రంగంలో చేపడుతున్న సంస్కరణలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైవింగ్ శిక్షణ మరియు పరిశోధన సంస్థ (ఐడిటిఆర్) ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



2 లో

# మేడారం జాతరకు రండి

## కేసీఆర్‌కు మంత్రులు సురేఖ, సీతక్క ఆహ్వానం



2 లో

తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన మరియు ఆహ్లాదకరమైన దృశ్యం చోటుచేసుకుంది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర మంత్రులు సీతక్క , కొండా సురేఖలు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌లో కలిసి జాతరకు ఆహ్వానించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అమెరికా పడవలను
# ముంచేస్తాం



6 లో

● అవసరమైతే టార్పిడోలతో దాడులు చేస్తామన్న రష్యా ● రష్యా జెండా తో ఉన్న వెనెజువెలా చమురు నౌకను సీజ్ చేసిన అమెరికా ● ఐస్ లాండ్ దక్షిణ తీరానికి 190 మైళ్ల దూరంలో యూఎస్ కోస్ట్ గార్డ్ ఆపరేషన్

### శాస్త్రవిజ్ఞానం ప్రజల
# ముంగిట చేరాలి

● సైన్సుకు ఆదరణ, అవగాహన పెరగాలి ● హైదరాబాద్లో ల్యాబ్ టూ సొసైటీ రోల్ ● ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వికసిత్ భారత్ ఏ2047 సదస్సు ● ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సమాజం కోసం ఆలోచించడం, పని చేయడం 'ఈనాడు' డీఎన్ఏలోనే ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శాస్త్రీయ అంశాలకు పత్రికలో ప్రముఖ స్థానం కల్పిస్తోందని ఆయన ప్రశంసించారు. తెలుగు పత్రికా రంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని వెంకయ్యనాయుడు కొనియాడారు. హైదరాబాద్ నగరంలోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో 'ఈనాడు' గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ల్యాబ్ టూ సొసైటీ-రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వీబీ-2047' కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.



2 లో

### కేంద్రం నుంచి
# రాష్ట్రానికి ఎన్నో నిధులు

● రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుంది ● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది ● గత పది ఏళ్లుగా బిఆర్ఎస్ చేసింది శూన్యం ● రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం ● ఎన్నికలపై దిశా నిర్దేశం చేసినట్లు ప్రకటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు అనేక సంక్షమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించడం జరిగింది. కానీ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేంద్రం చేసిన అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు.



2 లో

# శాస్త్ర విజ్ఞానం ప్రజల ముంగిట చేరాలి

● సైన్స్కు ఆదరణ, అవగాహన పెరగాలి ● హైదరాబాద్‌లో ల్యాబ్ టూ సొసైటీ రోల్ ● ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వికసిత్ భారత్ ఏ2047 సదస్సు ● ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు





హైదరాబాద్ : సమాజం కోసం ఆలోచించడం, పని చేయడం 'ఈనాడు' డీఎన్ఏలోనే ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శాస్త్రీయ అంశాలకు పత్రికలో ప్రముఖ స్థానం కల్పిస్తోందని ఆయన ప్రశంసించారు. తెలుగు పత్రికా రంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని వెంకయ్యనాయుడు కొనియాడారు. హైదరాబాద్ నగరంలోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో 'ఈనాడు' గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ల్యాబ్ టూ సొసైటీ-రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వీబీ-2047' కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

**అంకితభావం, దూరదృష్టి ర్యామోజీర్యావు సొంతం** : క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతమని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని ఆయన ఎంతో తాపత్రయపడ్డారని గుర్తుచేశారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరమన్న ఆయన, శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు.

దీనిపై అవగాహన పెంచే బాధ్యత శాస్త్రవేత్తలు, నిపుణులు తీసుకోవాల్సిన అవసరముందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. శాస్త్రవిజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదని, ప్రజలకు చేరాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సైన్స్‌పై ఉత్సుకతను మరింత పెంచాలని ఆయన కోరారు. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా 'ఈనాడు'లో జ్ఞాననేత్రం శీర్షికన ప్రచురిస్తున్నారన్నారని తెలిపారు. సైన్స్‌పై ఎంత ఆదరణ పెంచగలిగితే ఆ రంగంలో దేశం అంత ముందుంటుందన్నారు.

శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో ఉండాలన్నదే లక్ష్యం : మన దేశంలో మేధస్సుకు కొదవ లేదని, రామానుజం, శకుంతలా దేవి, సీవీ రామన్ వంటి ప్రముఖులు దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేశారని వెంకయ్యనాయుడు తెలిపారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలు, క్షిపణులను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి మనం చేరుకోవడం సంతోషించదగ్గ విషయమన్న ఆయన, శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో భారత్ ఉండాలన్నదే మన లక్ష్యమన్నారు. మానవ జీవన నాణ్యత పెంచడంలో శాస్త్ర సాంకేతికత పాత్ర చాలా కీలకమైనదని వివరించారు. ఈ రంగంలో దూసుకెళ్లేందుకు ప్రైవేటు సంస్థలు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో భారత్ స్వయంసమృద్ధిని సాధించిందన్నారు.

"ఈ రోజుల్లో ఏఐ గురించి విస్తృతంగా మాట్లాడుకుంటున్నాం. ఏఐ పరిజ్ఞానం వెనుక కీలక పాత్ర పోషించేది డేటా సైన్స్. వివిధ గణాంక నమూనాలకు ఆధారం కల్యంపూడి రాధాకృష్ణరావు పరిశోధనలే. ప్రచారం లభించకపోయినా తెరవెనక ఉండి ఎంతోమంది భారతీయ శాస్త్రవేత్తల కృషిని స్మరించుకోవాలి. ఎల్లాప్రగడ సుబ్బారావు లాంటి మహనీయులు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఉండాలి. అలాంటి గొప్పవారు చేసిన కృషిని మనం ప్రోత్సహిస్తూ ఉండాలి. వారి నుంచి స్ఫూర్తిని పొందేందుకు యువతను ప్రోత్సహించాలి. మన మేధస్సును వ్యవస్థీకృతం చేయాలి. అది ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్లనే మనం పరిశోధన పత్రాల విషయంలో వెనకబడ్డాం. మనకు ఆ శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. పరిశోధనల దిశగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది"- వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

**ప్రతి శాస్త్రవేత్త ప్రధాన లక్ష్యం ప్రజాహితమే** : ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ముందుకెళ్తోంది అని అన్నారు. సైన్స్ అంటే కేవలం ల్యాబ్లో చేసే పరిక్షలు కావని సమాజానికి అత్యంత అవసరమైన అంశమని తెలిపారు. సైన్స్ వ్యాప్తికి సోషల్ లిజనింగ్ ముఖ్యమైన అంశమని చెప్పారు. వికసిత్ భారత్ కోసం మురీడు పనులు చేయాలన్నారు. వాటిలో మొదటిది వినడం, రెండోది విశ్వసనీయత ఉన్న వ్యక్తులచే మేసేజింగ్, క్షత్రస్థాయి పనితీరు అని వివరించారు.

"మానవ మెదడు మొదటి ఐదేళ్లలో బాగా వృద్ధి చెందుతుంది. ఆ సమయంలో పోషకాహారం చాలా కీలకం. పిల్లలు, యువత పోషకాహార లోపంతో ఉండకూడదు. దీనిపై అవగాహన చాలా తక్కువగా ఉంది. పాలసీ మేకర్స్తో శాస్త్రవేత్తలు సంయుక్త విషయ విశ్లేషణ చేయాలి. ప్రతీ శాస్త్రవేత్త ప్రధాన లక్ష్యం ప్రజా హితమే. జర్నలిస్టులు కూడా క్యూరియస్ గా ఉండాలి"-డాక్టర్ సౌమ్య స్వామినాథన్, ఎంఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్

గడిచిన 51 ఏళ్లుగా ఈనాడు పత్రిక శాస్త్ర విజ్ఞానాన్ని జనాలకు అందించడంలో ఈనాడు దినపత్రిక తమ వంతు పాత్ర పోషిస్తోందని 'ఈనాడు' ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. ఈనాడుతో పాటు ఈటీవీ, ఈటీవీ భారత్, ఈనాడు డిజిటల్, ఈనాడు రేడియో విభాగం కూడా శాస్త్రీయ అంశాలను కవర్ చేయడంలో ముందుటాయని పేర్కొన్నారు. ఇలాంటి సైన్స్ పండుగలో తాము కూడా భాగమవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. భారత్ సైన్స్కి పవర్ హౌస్ అన్న ఆయన మాతృభాషలో సైన్స్ బోధనను సమర్థించారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్‌టీసీ గౌరవ అధ్యక్షుడు డా.ఆర్‌బీఎన్ ప్రసాద్, ఎస్ఏసీ-ఏఎస్‌టీసీ ఛైర్మన్ డా.సీహెచ్ మోహన్‌రావు, డబ్ల్యూహెచ్‌వో మాజీ శాస్త్రవేత్త డా.సౌమ్యా స్వామినాథన్, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ డా.పావులూరి సుబ్బారావు, సీఎస్ఐఆర్ డైరెక్టర్ డా.డి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ సమావేశం తర్వాత పలువురు ప్రముఖులతో ప్యానల్ డిస్కషన్స్ జరిగాయి. కాగా శాస్త్రీయ విజ్ఞానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన కలిగితే 2047 వికసిత్ భారత్లో సైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

# రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు



● ఓఆర్ఆర్ పరిధిలో 100 శాతం ఈవీలు ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన న్యూఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించిన రవాణా అభివృద్ధి మండలి 43వ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం రవాణా రంగంలో చేపడుతున్న సంస్కరణలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైవింగ్ శిక్షణ మరియు పరిశోధన సంస్థ (ఐడిటిఆర్) ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఓఆర్ఆర్ పరిధిలో పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ, హైదరాబాద్ నగరంలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. మొదటి దశలో ఓఆర్ఆర్ పరిధిలో ఆర్టీసీ బస్సులను పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చనున్నట్లు తెలిపారు. అనంతరం ట్యాక్సీలు, ఆటో రిక్షలు, ఇతర కమర్షియల్ వాహనాలకు ఈ విధానం వర్తింపజేస్తామని చెప్పారు.

ఈవీ పాలసీతో పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు తెలంగాణ రాష్ట్రంలో 16-11-2024న జీవో 41 ద్వారా ఈవీ పాలసీ తీసుకొచ్చామని మంత్రి గుర్తు చేశారు. 2020లో రాష్ట్రంలో కేవలం 4,376 (0.03%) ఎలక్ట్రిక్ వాహనాలు ఉండగా, ఈవీ పాలసీ అమలుతో 2025 నాటికి అవి 2,58,325 (1.42%)కు పెరిగినట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ పరిధిలో ఈ సంఖ్యను 100 శాతానికి, ఓఆర్ఆర్ బయట ప్రాంతాల్లో 25 శాతం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వాహన స్క్రాపింగ్ పాలసీ ఉ రోడ్ సేఫ్టీకి బలం 2024లో తెలంగాణలో వాహన స్క్రాపింగ్ పాలసీ ప్రకటించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పాత వాహనాలు స్క్రాప్ చేయడానికి పన్ను మినహాయింపులు, పెనాల్టీ రద్దు వంటి ప్రోత్సాహకాలు ఇచ్చామని చెప్పారు. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు, ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ టాక్స్ విధించి అనుమతిస్తామని స్పష్టం చేశారు. 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు వాహనాల ఫిట్నెస్ ప్రక్రియలో మానవ ప్రమేయాన్ని తగ్గించేందుకు అధునాతన సాంకేతికతతో రాష్ట్రవ్యాప్తంగా 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు (ఊూూ) ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇవాటితో ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించి, ప్రమాదాలను తగ్గించడంతో పాటు రోడ్ సేఫ్టీ, కాలుష్య నియంత్రణకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు ఉ ఏఐ ఆధారిత పరీక్షలు డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియను మరింత కఠినతరం చేస్తూ, మానవ ప్రమేయం లేకుండా కెమెరాలు, సెన్సార్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజా రవాణాలో మహిళలు, పిల్లల భద్రత ట్యాక్సీలు, బస్సుల వంటి ప్రజా రవాణా వాహనాల్లో ట్రాకింగ్ డివైసెస్ ఏర్పాటు చేసి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించి సారథి (చీ×జ) వ్యవస్థ ఇప్పటికే అమలులో ఉందని, వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వాహన్ (చీ×జ) అప్లికేషన్ త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏకరీతి రవాణా వ్యవస్థ ఉ దేశవ్యాప్త ప్రయోజనం

సారథి, వాహన్ వ్యవస్థల ద్వారా దేశవ్యాప్తంగా ఏకరీతి విధానం అమలవుతుందని, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లినప్పుడు ప్రజలకు సులభంగా సేవలు పొందే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. రవాణా సేవలను ఆర్టీఏ కార్యాలయాలకు రాకుండానే ఆన్‌లైన్‌లోనే పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టెక్నాలజీతో ఎన్ఫోర్స్మెంట్ నాణ్యతలేని రిఫ్లెక్టివ్ టేపులను నివారించేందుకు ఞ= ఆధారిత మిస్ వ్యవస్థ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఞచీ= కెమెరాలు, ఏఐ ఆధారిత వ్యవస్థలతో ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి అతివేగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ వాడకం వంటి తప్పిదాలను నియంత్రిస్తామని తెలిపారు. రోడ్ సేఫ్టీపై విస్తృత అవగాహన తెలంగాణలో రోడ్ సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టామని మంత్రి చెప్పారు. ప్రతి పాఠశాలలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు, కాలేజీల్లో రోడ్ సేఫ్టీ క్లబ్బులు, రాష్ట్రవ్యాప్తంగా పాంప్లెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. విజన్ 2047 ఉ ప్రపంచస్థాయి ట్రాన్స్పోర్ట్ అకాడమీ విజన్ 2047లో భాగంగా తెలంగాణలో రెండు ఐడిటిఆర్ కేంద్రాలు, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచస్థాయి ట్రాన్స్పోర్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ డ్రైవింగ్ ఉ రోడ్ సేఫ్టీ ఏర్పాటు చేయడమే లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ ట్రక్ టెర్మినల్స్, పార్కింగ్ యార్డులు అభివృద్ధి చేయనున్నట్లు, పాస్‌పోర్ట్ కార్యాలయాల మాదిరిగా ఆర్టీవో కార్యాలయాలను ఆధునీకరించనున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అదనపు బస్ టెర్మినల్స్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు.

# అమ్మాయిలకు అందుబాటులో పరీక్ష కేంద్రాలు

● ఎప్‌సెట్ సహా ప్రవేశ పరీక్షల్లో అమలు ● కన్వీనర్ల సమావేశంలో ఉన్నత విద్యామండలి నిర్ణయం ● పరీక్ష కేంద్రాల పెంచే అంశంపై కూడా దృష్టి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మే నెలలో నిర్వహించే ఎడ్‌సెట్, ఎప్‌సెట్, ఐసెట్ తదితర ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అమ్మాయిలకు అందుబాటులో ఉండేలా పరీక్ష కేంద్రాలను కేటాయించనున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి సమక్షంలో జరిగిన 7 ప్రవేశ పరీక్షల కన్వీనర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

సుమారు 50 % మంది అమ్మాయిలే : మధ్యాహ్నం షిఫ్ట్ పరీక్ష పూర్తయ్యేసరికి సాయంత్రం 6 గంటలవుతోంది. వారికి హైదరాబాద్ సిటీ శివారులో పరీక్ష కేంద్రాలు కేటాయిస్తే ట్రాఫిక్, దూరాభారం వల్ల ఇళ్లకు వెళ్లే సరికి ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలో ఉదయం షిఫ్ట్‌లోనే అమ్మాయిలు పరీక్షలు రాసే అవకాశాలపై తొలుత ఆలోచన చేసినా, ఆన్‌లైన్ పరీక్షల వల్ల నార్మలైజేషన్ సమస్య వస్తుందని చర్చ సాగింది. అందుకే సాధ్యం అయినంత వరకు జీహెచ్ఎంసీ పరిధిలో అప్లై చేసుకున్నవారికి హైదరాబాద్ సిటీలోనే పరీక్ష కేంద్రాలు కేటాయించాలని, మధ్యాహ్నం షిఫ్ట్‌లో దాన్ని తప్పనిసరిగా పాటించాలన్న నిర్ణయానికి అధికారులు వచ్చారు. వివిధ ప్రవేశ పరీక్షలకు సుమారు 50 % మంది అమ్మాయిలే హాజరవుతున్నారు. ఎప్‌సెట్ అగ్రికల్చర్-ఫార్మసీ విభాగంలో 60 నుంచి 70 % మంది వారే ఉంటున్నారు. అందుకే వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాలకిష్టారెడ్డి తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి స్టూడెంట్స్కు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల పెంపునకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచనలు చేశారు.

ఫిబ్రవరి రెండో వారంలోపు నోటిఫికేషన్లు! : గత సంవత్సరం భిన్నంగా ఈ సారి ఈ నెలాఖరులోనే ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్స్)పై మీటింగ్లు నిర్వహించనున్నారు. అదే సందర్భంలో నోటిఫికేషన్ల జారీ, దరఖాస్తుల స్వీకరణ తదితర పూర్తి షెడ్యూల్‌ను నిర్ణయిస్తారు. మొత్తానికి ఫిబ్రవరి రెండో వారంలోపు నోటిఫికేషన్లు వెలువరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దరఖాస్తు ఫీజుల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ సమావేశంలో విద్యామండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమూద్ అలీ, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయ కుమార్‌రెడ్డి, పీజీఈసెట్ కన్వీనర్ ఆచార్య కె.వెంకటేశ్వర రావు, కన్వీనర్లు అలువాల రవి (ఐసెట్), రాజేశ్‌కుమార్ (పీఈసెట్), వెంకట్రాంరెడ్డి (ఎడ్‌సెట్), చంద్రశేఖర్ (ఈసెట్), విజయలక్ష్మ (లాసెట్) పాల్గొన్నారు.

పలు ప్రవేశ పరీక్షల(సెట్ల) షెడ్యూల్ : తెలంగాణ రాష్ట్రంలో 2026లో నిర్వహించే పలు ప్రవేశ పరీక్షల (సెట్‌ల) తేదీలు డిసెంబర్ 30న ఖరారయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి 7 ఎంట్రన్స్ టెస్టకు సంబంధించిన తేదీలను వెల్లడించింది. తొలుత అగ్రికల్చర్, ఫార్మసీ తర్వాత ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తారు. తెలంగాణ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడంతో ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, సెక్రటరీ ఆచార్య శ్రీరాం వెంకటేష్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన మాదిరిగానే ఈసారి కూడా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా పరీక్షలకు సంబంధించి కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి తాజాగా పలు ప్రవేశ పరీక్షలకు సంబంధి.ంచిన షెడ్యూల్ను ప్రకటించింది.

పలు ప్రవేశ పరీక్షల(సెట్ల)

ప్రవేశ పరీక్ష కోర్సులు నిర్వహించే తేదీలు

ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ మే 4, 5వ తేదీలు

ఎప్సెట్ బీటెక్ 9 నుంచి 11 వరకు

ఎడ్ సెట్ బీఈడీ 12

ఐసెట్ ఎంబీఏ, ఎంసీఏ 13, 14

ఈసెట్ బీటెక్, బీఫార్మసీల్లోకి లేటరల్ ఎంట్రీ 15

లా సెట్ ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం 18

పీజీఈసెట్ ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ 28 నుంచి 31 వరకు

పీఈసెట్ డీపీఎడ్, బీపీఎడ్ మే 31 నుంచి జూన్ 3

## ఇకపై కెరీర్ కేంద్రాల్లో ఉద్యోగ సమాచారం

● ఖాళీల భర్తీ చేయనున్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ● వివరాలు ఇకపై సామాజిక భద్రత కోడ్ మార్గదర్శకాల్లో వెల్లడి ● ఏటా మార్చి 31న ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ నివేదిక ఇవ్వాలని సూచన

హైదరాబాద్ : ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ భర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు జాతీయ, ప్రాంతీయ కెరీర్ కేంద్రాల్లో పొందుపరచాలని సామాజిక భద్రత కోడ్ మార్గదర్శకాల్లో కార్మికశాఖ పేర్కొంది. ప్రతి ఏడాది 31న ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ నివేదిక ఇవ్వాలని సూచించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ ఖాళీలు, నిరుద్యోగులకు సమగ్ర సమాచారం, మార్గదర్శనం కోసం ఉపాధి కల్పన కేంద్రాలను డిజిటల్ కెరీర్ కేంద్రాలుగా ఉన్నతీకరించాలని పేర్కొంది.

రాష్ట్రం కోసం కెరీర్ కౌన్సెలింగ్ : సామాజిక భద్రత కోడ్ మార్గదర్శకాల్లో ఉపాధి సమాచారం, పర్యవేక్షణ కింద ఈ విషయాన్ని ప్రత్యేకంగా తెలిపింది. ఇంతకముందు పేర్ల నమోదుకే పరిమితమైన ఉద్యోగ కల్పన కేంద్రాలను ఆధునికీకరించి వృత్తిపరమైన మార్గదర్శనం కోసం రాష్ట్ర ప్రభుత్వం కెరీర్ కౌన్సెలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దనుంది.

మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి : కేంద్ర ప్రభుత్వం నుంచి కేంద్ర కెరీర్ సెంటర్, రాష్ట్రాల నుంచి ప్రాంతీయ కెరీర్ సెంటర్లను ఏర్పాటు చేయాలి.

ఈ కేంద్రాలను నిర్వహించేందుకు ఆయా ప్రభుత్వ విభాగాలు ఇతర స్థానిక సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు చేసుకోవచ్చు. ఇలా ప్రతి సమాచారం డిజిటల్ రూపంలో అందుబాటులో పెట్టాలి.

సంస్థలు ఉద్యోగుల్ని నియమించుకోవాలనుకున్న సంస్థలు, ఉపాధి కోరుకుంటున్న యువత, ఉద్యోగార్థులు కొత్తగా ఏర్పడిన ఖాళీలు, స్వయం ఉపాధి కోసం కౌన్సెలింగ్ కోరుకుంటున్న యువత, వ్యక్తుల వివరాలు అందులో తెలిపాలి.

ప్రాంతీయ, జాతీయ కెరీర్ కేంద్రాలు ఎప్పటికప్పుడు జాబ్ మేళాలు నిర్వహించాలి. ఉపాధి ఆధారిత సర్వే, అధ్యయనాలతో పాటు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు కార్యాచరణ చేపట్టాలి.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఏర్పడిన ఖాళీల వివరాలు, భర్తీ చేయనున్న ఉద్యోగాల సమాచారాన్ని కెరీర్ కేంద్రాలకు ఇచ్చిన తర్వాత తప్పనిసరిగా 3-7 రోజుల్లో డిజిటల్ ఐడీ కేటాయించాలి.

డిజిటల్, మాన్యువల్ రూపంలో రికార్డులు : ప్రతి ఏడాది మార్చి 31 నాటికి ఆయా సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్, అగ్రిమెంట్, ఫిక్స్ టర్మ్ ఉద్యోగుల వివరాలు కొత్తగా చేరిన ఉద్యోగులు, అప్పటికే పనిచేస్తున్న వారి హోదాలు, అర్హులు లేకపోవడంతో భర్తీకాని ఉద్యోగాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏర్పడే ఖాళీల వివరాలను ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు డిజిటల్, మాన్యువ్ రూపంలో రికార్డులు నిర్వహించాలి.

# చైనా మాంజా వాడితే క్రిమినల్ కేసులే

● పండుగ పూట జాగ్రత్తంటూ హెచ్చరిక ● ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రంగంలోకి దిగిన పోలీసులు



హైదరాబాద్ : సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ఆకాశం రంగురంగుల గాలిపటాలతో నిండిపోతుంది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఉత్సాహంగా పతంగులు ఎగురవేస్తూ పండగను ఎంజాయ్ చేస్తారు. అయితే.. కొందరి ఇళ్లలో ఈ పండగ ఆనందం క్షణాల్లోనే ఆవిరైపోతోంది. దీనికి గల కారణం మనం ఉపయోగించే మాంజా. దీనిపై పోలీసులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ దొంగ చాటుగా ఈ మాంజా విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. అక్రమ విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతూ హైదరాబాద్ నగర పోలీసులు.. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రంగంలోకి దిగారు.

హైదరాబాద్ నగరంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నగర వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో మొత్తం 103 కేసులు నమోదు చేసి, 143 మందిని అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ దాడుల్లో సుమారు రూ.1.24 కోట్ల విలువైన 6,226 చైనా మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా సౌత్ వెస్ట్ జోన్, సౌత్ జోన్లలో భారీగా చైనా మాంజా నిల్వలు బయటపడినట్లు సీపీ తెలిపారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా చైనా మాంజాను విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజా కారణంగా ఎవరైనా ప్రాణాలు కోల్పోతే, గాలిపటాలు ఎగరేసిన వారిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజలు భద్రత దృష్ట్యా చైనా మాంజాను పూర్తిగా నివారించి, కేవలం సాధారణ నూలు దారంతో చేసిన మాంజానే ఉపయోగించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. చైనా మాంజా వల్ల పక్షులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన గుర్తుచేశారు.

గత కొన్ని రోజులుగా పోలీసులు టాస్క్‌ఫోర్స్‌తో కలిసి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర వంటి ప్రాంతాల నుంచి ఆర్డర్ల ద్వారా చైనా మాంజాను తెప్పిస్తున్న దుకాణదారులను గుర్తించి చర్యలు తీసుకున్నారు. సౌత్ వెస్ట్ జోన్‌లో మాత్రమే 34 కేసులు నమోదు కాగా, 46 మందిని అరెస్ట్ చేశారు.

## రాష్ట్రీయం తెలంగాణ

# మోడీ ప్రభుత్వానికి పేదలపై కక్ష

● అందుకే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మార్చారు ● నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేసే కుట్ర ● కేంద్రం ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే అంగీకరించం ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా? అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. "అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిది. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వీబీ-జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేద్దామని సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. వందేమాతరం గీతంతో ఈ సమావేశం మొదలైంది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్ష నటరాజన్, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ రామ్ జీ చట్టంపై చర్చించారు. అలాగే టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం అజెండా రూపొందించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను నిరసిస్తూ తీర్మానం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని వెనక్కు తీసుకుని.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలను చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ఏఐసీసీ సూచన మేరకు జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకిస్తూ నిరసనలు ఉధృతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత 20 నుంచి 30వ తేదీల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. చట్టం గొప్పతనం వివరిస్తూ ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల చొప్పున కరపత్రాలు పంపిణీ చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి కరపత్రం గ్రామాలు, వాడవాడకూ చేరాలని సూచించారు. విదేశాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధి హామీ పథకం గురించి ఆరా తీశారని పేర్కొన్నారు. ఈ పథకం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు. జీ రామ్ జీ చట్టంతో పేదల హక్కు కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ డీసీసీలు గ్రామసభలు నిర్వహించి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. జీ రామ్ జీ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీసీసీ పదవి బాధ్యతగలదని.. అన్ని కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షంచాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేశారు.

# మేడారం జాతరకు రండి

కేసీఆర్‌కు మంత్రులు సురేఖ, సీతక్క ఆహ్వానం



హైదరాబాద్ : తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన మరియు ఆహ్లాదకరమైన దృశ్యం చోటుచేసుకుంది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర మంత్రులు సీతక్క , కొండా సురేఖలు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌లో కలిసి జాతరకు ఆహ్వానించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

కేసీఆర్ దంపతులకు సాదర ఆహ్వానం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతరకు రావాల్సిందిగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ కేసీఆర్‌ను కోరారు. కేసీఆర్ , ఆయన సతీమణి శోభమ్మకు తల్లుల ప్రసాదమైన బెల్లం , పట్టు వస్త్రాలను అందజేసి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను ఆహ్వానించానని, అయితే కేసీఆర్ అందుబాటులో లేకపోవడంతో నేరుగా ఆయన నివాసానికే వచ్చి ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు.

**ఆడబిడ్డల గౌరవం - కేసీఆర్ స్పందన** : మంత్రులు తన నివాసానికి వచ్చిన క్రమంలో కేసీఆర్ వారికి సాదర స్వాగతం పలికారు. ఆహ్వానాన్ని మన్నించడమే కాకుండా, తెలంగాణ సంప్రదాయం ప్రకారం అతిథులుగా వచ్చిన మంత్రులకు కేసీఆర్ దంపతులు చీరలను బహుకరించి గౌరవించారు. తన ఆహ్వానానికి కేసీఆర్ సానుకూలంగా స్పందించారని, జాతరకు తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని సీతక్క సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయాలకు అతీతంగా, తెలంగాణ ఆడబిడ్డలుగా తాము చేసిన ప్రయత్నమని ఆమె పేర్కొన్నారు.

**రాజకీయాలకు అతీతంగా జాతర :** ఇది రాజకీయాలు మాట్లాడుకునే సమయం కాదు అని మంత్రులు స్పష్టం చేశారు. మేడారం జాతర అనేది రాష్ట్ర పండుగ అని, సమ్మక్క-సారలమ్మ తల్లులు ప్రాంతాలకు అతీతంగా అందరి కోర్కెలు తీరుస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి కూడా పాల్గొని కేసీఆర్‌ను కలిశారు. ప్రభుత్వపరంగా జాతర ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయని, విపక్ష నాయకులందరినీ కలుపుకుని పోవడమే తమ ఉద్దేశమని మంత్రులు వెల్లడించారు. కేసీఆర్ హయాంలో మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఉత్సాహంతో జాతరను నిర్వహిస్తూ, మాజీ ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించడం ఒక ఆరోగ్యకరమైన రాజకీయ పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు.




# కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్నో నిధులు

● రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుంది ● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది
● గత పది ఏళ్లుగా బిఆర్ఎస్ చేసింది శూన్యం ● రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం
● ఎన్నికలపై దిశా నిర్దేశం చేసినట్లు ప్రకటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు అనేక సంక్షమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించడం జరిగింది. కానీ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేంద్రం చేసిన అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. గురువారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారికంగా ఇదే నా మొదటి వరంగల్ పర్యటన. వరంగల్‌కి రావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.. గతంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సందర్శన సందర్భంగా కేంద్రమంత్రితో కలిసి ఇక్కడకు వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. వరంగల్‌లోని దివ్య భద్రకాళి అమ్మవారి దర్శనం పొందడం నా కోసం ఒక విశిష్టమైన అనుభవంగా ఉంది. అమ్మవారి ఆశీర్వాదం పొందడం వల్ల గొప్ప ఆధ్యాత్మిక శక్తి లభించింది. పార్టీ ప్రయాణానికి ఇది ఒక ఆశీర్వాదంలా భావిస్తున్నాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు పార్టీ కార్యకర్తలందరిపై మరియు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌కు చేసిందేమీ లేదు. హన్మకొండ, వరంగల్‌తో పాటు జిల్లా పరిధిలోని కార్పొరేషన్లకు కూడా ఏ విధమైన అభివృద్ధి పనులు జరగలేదన్నారు. బిజెపి తరఫున ఇక్కడి నుంచి ఒక్క ఎంపీ కూడా లేకపోయినా, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లతో వరంగల్ అభివృద్ధికి కృషి చేసిందన్నారు.

కేఎంసీలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, ములుగు సమ్మక్క–సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల వల్లనే సాధ్యం అయ్యాయి. ఈ యూనివర్సిటీలో కోర్సులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. తెలంగాణలో ప్రసిద్ధ కాకతీయ విశ్వవిద్యాలయంలో సరిపడా ప్రొఫెసర్లు, లెక్చరర్లు లేరు. అయితే ఈ యూనివర్సిటీ భూములపై రాష్ట్ర ప్రభుత్వం కన్నేసి, భూములు అమ్ముకునేందుకు కుట్ర చేస్తున్నదన్నారు.

గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 100 ఎకరాల భూమిని ఇండస్ట్రీలకు, రియల్ ఎస్టేట్ కోసం ఇచ్చే ప్రయత్నం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం భూముల అమ్మకంపై ఆధారపడే విధంగా రాష్ట్రాన్ని నడిపే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మన భూములు, విశ్వవిద్యాలయ భూములు జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని, ప్రజలకు అభివృద్ధికి సరిగ్గా అవకాశం ఇవ్వాలని కోరారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణలో అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తోంది. అమృత్ స్కీమ్స్, స్మార్ట్ సిటీలు, హృదయ్ స్కీమ్స్ తో పాటు వివిధ పథకాలు, సంక్షమ కార్యక్రమాల ద్వారా వేలకోట్ల నిధులు కేటాయించింది. వీటిద్వారా మున్సిపాలిటీలను సమర్థవంతంగా అభివృద్ధి చేస్తోందన్నారు. వరంగల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రచార కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసినట్టు తెలిపారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే కౌన్సిలర్లను గెలిపించడానికి పార్టీ సభ్యులు సమన్వయంతో ముందుకు రావాలని, ప్రజల్లో బిజెపి ఆదరణ మరింత పెరుగుతుందని సూచించానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవికుమార్, ప్రదీప్ రావు, శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతమ్ రావు, వీరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు రాజేశ్వరరావు, ఆరూరి రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొన్న కారు

### నలుగురు విద్యార్థుల దుర్మరణం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ వర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌గా గుర్తించారు. నక్షత్ర అనే విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా మోకిల నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## దొడ్ల డెయిరీ మేనేజర్‌పై తల్వార్‌తో దాడి

### తీవ్ర గాయాలు .. ఆసుపత్రికి తరలింపు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దొడ్ల డెయిరీ మేనేజర్‌పై పాల దుకాణం యజమాని దాడి చేసిన ఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో చోటుచేసుకుంది. కీసర కూడలిలో గురువారం తెల్లవారుజామున 6 గంటలకు ఈ ఘటన జరిగింది. పాల బిల్లు చెల్లించమని అడిగినందుకు తల్వార్‌తో దొడ్ల డెయిరీ మేనేజర్ శ్రీనివాస్‌పై దుకాణం యజమాని కిరణ్ దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మౌలాలికి చెందిన నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కిరణ్ కోసం కీసర పోలీసులు గాలింపుచేపట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### విచారణకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు లో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. కాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు.

## 10న సీనియర్ జర్నలిస్టు లక్ష్మణ రావు సంతాపసభ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు సంతాపసభ ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. దాదాపు నలభై ఏళ్లు పలు ప్రధాన పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు పత్రికారంగానికి, జర్నలిస్టులకు చేసిన సేవలను గుర్తించి ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

పత్రికా రంగంలో లక్ష్మణ రావుతో కలిసి పనిచేసిన సీనియర్ పాత్రికేయులు, సన్నిహితులు, ఆత్మీయులు, జర్నలిస్టులు ఈనెల 10న జరిగే సంతాపసభ సభలో పాల్గొనాలని మామిడి సోమయ్య కోరారు.

## బీసీ రాజకీయ శక్తి శిబిరం




● బీసీల ఐక్యత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిరూపించింది ● గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని నిలుపుతూ ఢిల్లీ స్థాయి వరకు వెళతాం ● బీసీలు రాజకీయంగా ఎదిగితేనే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా, వ్యాపారాల్లో రాణిస్తారు
● మన ఆలోచన సాధన సమితి ,మాసు అధ్యక్షులు కటకం నర్సింగరావు, కవి జూలూరి గౌరీ శంకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ లందరూ ఏకమై రాజ్యాధికారాన్ని సాధించుకుంటేనే భవిష్యత్తులో బీసీలకు రాష్ట్రంలో మనుగడ ఉంటుందని ప్రముఖ కవి జూలూరి గౌరీ శంకర్ అన్నారు. బీసీల చైతన్యం కోసం యాదగిరిగుట్టలో రెండు రోజులపాటు నిర్వహించిన బీసీల చైతన్య శిబిరం కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. సమాజంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు రాజకీయంగా ఎదుగుతే సామాజికంగా ఆర్థికంగా సైతం అభివృద్ధి చెందుతారని అన్నారు. ఆ దిశగా మన ఆలోచన సాధన సమితి కృషి చేయడం అభినందనీయమన్నారు. బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలందరూ ఒక్కతాటిపై వచ్చి రాజకీయంగా గ్రకులాలను ఎదుర్కొంటే భవిష్యత్తులో వాళ్ళకి కనీసం రాజకీయమనగడే ఉండదని అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 51% పైగా బీసీ అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నికయ్యారని ఇది భవిష్యత్తు బిసి రాజకీయ ఉద్యమానికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందన్నారు. భవిష్యత్తులో జరిగే బీసీ ఉద్యమానికి అందరూ ఒక్కతాటిపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు మాట్లాడుతూ సంఘటన శక్తి నిర్మాణ శిక్షణ శిబిరం ప్రాముఖ్యతను వివరించారు. బీసీ వర్గాల ఐక్యత, సామాజిక చైతన్యం, రాజకీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. బీసీ ఉద్యమాల చరిత్రను, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను, భవిష్యత్ కార్యాచరణను వివరంగా చర్చించారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని, యువత ఇందులో ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ శిబిరం బీసీ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని, భవిష్యత్‌లో మరింత బలమైన ఉద్యమాలకు పునాది వేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. బీసీల చైతన్యం కోసం మన ఆలోచన సాధన సమితి (మాస్) కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సంఘటనా శక్తి నిర్మాణ శిక్షణా శిబిరం యాదగిరిగుట్ట పద్మశాలి భవన్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో మొదటి రోజు కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి యోగా శిక్షణ, 9 గంటలకు మాస్ జెండా ఆవిష్కరణ తో ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ప్రముఖ కవి జూలూరి గౌరీ శంకర్, బీసీ జాతీయ నాయకులు గుజ్జ సత్యం, సంగెం సూర్యారావు, గణేష్ చారి, అలాగే వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, పూస నర్సింహా బెస్త, సలహా మండలి సభ్యులు తడక యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, పంతంగి విట్టలయ్య గౌడ్, అధికార ప్రతినిధులు మంగిలిపల్లి శంకర్ గంగపుత్ర, ఆవుల వెంకట్ యాదవ్, సంగెం రామేశ్వర్ నేత, కోరంగి దుర్గా రాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు, గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు పెద్దవురా బ్రహ్మయ్య రజక, కొంపోజు నరహరి చారి, జక్కుల బాలరాజు యాదవ్, నక్క కాశినాథ్, చుక్కల సత్యనారాయణ, పవన్ కుమార్, మరోజు రాజు చారి, నిమ్మల సత్యం, పెండం లక్ష్మణ్, వద్దేపల్లి దశరథ సాగర్, మురళి చారి, దశరథ్ రజక, అలాగే నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలపై కుట్ర..

● కేఆర్ఎంబీ నిధుల మళ్లింపును చూస్తూ ఊరుకుంటారా ● టెలిమెట్రీల ఏర్పాటుపై హరీష్ రావు ఫైర్



హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల గొంతు ఎండిపోతుంటే, ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు అత్యంత కీలకమైన 'టెలిమెట్రీ' ల ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఆయన ఎండగట్టారు.

కృష్ణా నది జలాల వాటాల లెక్కలు తేల్చడానికి టెలిమెట్రీ పరికరాలు కొనుగోలు చేసేందుకు కేటాయించిన రూ. 4.18 కోట్ల నిధులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు దారి మళ్లిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటని హరీష్ రావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు పక్కదారి పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. టెలిమెట్రీల ఏర్పాటును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ, పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ అక్రమ నీటి వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

జూన్ 2016లో జరిగిన కేఆర్ఎంబీ సమావేశ నిర్ణయం ప్రకారం.. మొదటి దశలో 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ, రెండో దశలో మరో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ ఊసే లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేఆర్ఎంబీ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం ధిక్కరిస్తూ నిధులు ఇవ్వకపోయినా, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఏపీపై ఒత్తిడి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కోర్టు పరిధిలో అంశాలు ఉన్నాయని కేంద్రం సాకులు చెప్పడాన్ని హరీష్ రావు తప్పుబట్టారు. సుప్రీంకోర్టులో కేసులు ఉన్నప్పుడే కేసీఆర్ ప్రభుత్వం చొరవ తీసుకుని 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా అని నిలదీశారు. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు, కేంద్రంలోని బీజేపీ కలిసి నాటకాలాడటం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కేవలం లేఖలు రాస్తూ కాలయాపన చేయకుండా, నిధులు మళ్లించిన కేఆర్ఎంబీపై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని, రూ. 4.18 కోట్లను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

అసలు 'టెలిమెట్రీ' అంటే ఏమిటి?

నదీ జలాల పంపిణీలో పారదర్శకత కోసం వాడే సాంకేతిక పరిజ్ఞానమే 'టెలిమెట్రీ'. నదులు, కాలువలు, రిజర్వాయర్ల వద్ద నీటి ప్రవాహాన్ని , నీటి మట్టాన్ని కచ్చితంగా కొలిచేందుకు ఎలక్ట్రానిక్ సెన్సార్లతో కూడిన పరికరాలను ఏర్పాటు చేస్తారు. ఇవి ఆటోమేటిక్‌గా నీటి వినియోగం తాలూకు డేటాను రికార్డు చేసి, శాటిలైట్ లేదా ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థల ద్వారా కంట్రోల్ రూమ్ కి పంపిస్తాయి. దీనివల్ల ఏ రాష్ట్రం, ఏ సమయంలో, ఎంత నీటిని వాడుకుందనే విషయం ఎప్పటికప్పుడు కచ్చితంగా తెలుస్తుంది. మనుషులు వెళ్లి కొలిచే పని ఉండదు కాబట్టి, రీడింగ్స్ మార్చడానికి లేదా అబద్ధాలు చెప్పడానికి ఆస్కారం ఉండదు.

## హైకోర్టు బార్ కౌన్సిల్‌లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేస్తారా?

● సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం, అర్హత సాధిస్తాం ● బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా
● తెలంగాణ హైకోర్టులో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేయకుండా న్యాయవాది రాపోలు భాస్కర్‌పై వేటు
● పోటీ చేయకూడదు అంటూ నిర్ణయించడంతో రచ్చకెక్కిన వివాదం ● ఎంతోమంది క్రిమినల్ కేసులు ఉన్నవారు, జడ్జిలపై దాడి చేసిన వారు సైతం పోటీ చేస్తున్నారు ● నన్నెట్లా అనర్హునిగా ప్రకటిస్తారు
అని ప్రశ్నించిన హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైకోర్టులో జరిగే న్యాయవాది పోటీ చేసే బార్ కౌన్సిల్ ఎన్నికలకు ముందే వివాదం రాజుకుంది. తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు ఈనెల 31 తేదీన జరగాల్సి ఉంది. అయితే ఎన్నికలకు ముందే కొంతమంది న్యాయవాదులు బార్ కౌన్సిల్లో పోటీ చేసేందుకు అనర్హులంటూ నిర్ణయించడంతో వివాదం రచ్చకెక్కింది. మరోవైపు అగ్రవర్ణాల ఆధిపత్యంతోనే బీసీ అయిన రాపోలు భాస్కర్ ను పోటీ చేయకుండా అనాలహత వేటు వేశారని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రజా హక్కుల ఉద్యమ నేత, ప్రముఖ ప్రజా న్యాయవాది రాపోలు భాస్కర్ పై ఎందుకు ఇంత వివక్షత ఎందుకని ఒక వర్గం న్యాయవాదులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సుమారు రెండు వందల మంది పైగా ఎన్నికల బరిలో ఉన్నారు. నామినేషన్ ప్రక్రియ లో వివద చిన్న కారణాలు చూపించి వారి నామినేషన్ తిరస్కరణ చేస్తున్నారు... చట్టం ప్రకారం ఏ వ్యక్తి పైన అయినా ఒక అభియోగం ఉన్నకారణం చేత అతన్ని ఎన్నికలు లో పోటీ కి అనర్హులు గా ప్రకటన చేయరు. ఆ నేరం రుజువు అయ్యిన తరువాత శిక్షలు పడిన తరువాత మాత్రమే పోటీ చేయటానికి అనర్హులు. కానీ కొంత మంది న్యాయవాదులు ను చిన్న చిన్న కారణం చేత తోటి న్యాయవాదులు ఎన్నుకున్న సంఘ సభ్యులు పెద్దలుగా నిర్ణయం తీసుకొనే బార్ కౌన్సిల్ కమిటీ వారే వారి సభ్యుల రాజకీయ జీవితం పై నీళ్లు చల్లటం అన్యాయం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న సుమారు 20 మంది న్యాయవాదులు పై రాష్ట్ర బార్ కౌన్సిల్ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో డిస్పెనరీ కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గా మరియు వివిధ పోలీస్ కేసులు పెండింగ్ లో ఉన్నట్టు చెబుతున్నారు. ముఖ్యంగా కొన్ని ఉదాహరణలు ఇక్కడ వారు చెబుతున్నారు. 1. వరంగల్ న్యాయవాది పై దొంగతనం కేసు 2.హనుమకొండ న్యాయవాది పై చీటింగ్ కేసు. 3)కూకట్పల్లి న్యాయవాది పై రేప్ కేసు 4)వరంగల్ న్యాయవాది పై లైంగిక వేధింపులు కేసు 5 ) ఇంకో న్యాయవాది పై జడ్జి గారిపై భౌతిక దాడీ కేసు.. ఇలాగా బార్ కౌన్సిల్ బరి లో ఉన్న న్యాయవాదులు పై సుమారు గా 25 మంది పై కేసు లు ఉన్నట్టు చెబుతున్నారు. ఇది చాలా పక్షపాత ధోరణి గా ఆందోళన లు వ్యక్తం చేస్తున్నారు. న్యాయవాది రాపోలు భాస్కర్ యుక్త వయసు నుండి విద్యార్థి సంఘం నాయకునిగా, మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రముఖ సంఘ సంస్కర్త గా ఎన్నో ప్రజా ఉద్యమాలు కు సారధ్యం వహించిన బడుగు, బలహీన వర్గాల, అనాథ అభాగ్యుల న్యాయమైన హక్కులు కోసము, సంక్షమ ము కోసం పని చేసిన చరిత్ర ఉంది. ప్రభుత్వ పాలన లో ఉన్న లొసుగులుపై,అవినీతి పోలీస్, అధికారులు పై హైకోర్టు ల లో వందలాది ప్రజా ప్రయోజన కేసులు, వివిధ హ్యూమన్ రైట్స్, లోకాయుక్తా, ఆర్టిఐ యాక్ట్ లాంటి వేలాది కేసులు, వేసి న్యాయం కోసం పని చేసిన మంచి మనసు ఉన్నప్రజా ఉద్యమ కెరటం., హక్కుల ఉద్యమ నేత రాపోలు భాస్కర్. అలాంటి గొప్ప సేవభావం ఉన్న న్యాయవాది పై ఒక చిన్నతప్పుడు అభియోగం ఉన్న కేసు., మరియు ఒక బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో కొట్టి వేసిన తప్పుడు కేసు, ఇంకా నెంబర్ కానీ ఇంకో తప్పుడు కేసు బూసి గా హైకోర్టులో తప్పుగా సమాచారం ఇచ్చి గొప్ప రాజకీయ జీవితం ఉన్న శ్రీ రాపోలు భాస్కర్ అని చెబుతారు. ఇదే విధానం లో గొప్ప సామాజిక రుగ్మతలుపై చిరకాలం గా పోరాటం చేస్తూ గొప్ప పేరు సాధించిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది పద్మా రావు పుట్టా అనే సంఘ సంస్కర్త పై పేరు, ఊరు లేని వారు పెట్టిన తప్పుడు అభియోగం పై ఎన్నికలు ల లో పోటీ కి అనర్హులుగా ప్రకటన చేయటం సామాజిక వివక్షత లో ఒక భాగంగా, సామాజిక అణచివేతగా వారి అభిమాన న్యాయవాదులు గత వారం నుండి ఢిల్లీలో ఆందోళన చేయటం ప్రతి ఒక్కరి హృదయం సానుభూతి తో తమ విచారం వ్యక్తం చేస్తున్నారు.

సుప్రీంకోర్టుకు వెళ్తాం అనుమతి తీసుకొని పోటీ చేస్తా

తనను కొందరు అక్రమంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయకుండా నామినేషన్ ను తిరస్కరించారని అన్నారు. సుమారు రెండు వందలకు పైగా పోటీ చేసేందుకు న్యాయవాదులు దరఖాస్తులు చేసుకుంటే కనీసం 35, 40 మంది పై క్రిమినల్ కేసులతోపాటు న్యాయవాదులపై దాడి చేసిన వారు కూడా పోటీ చేస్తున్న వారిపై ఎలాంటి అనర్హత వేటు వేయకుండా తనపై ఎందుకు అనర్హత వేటు వేశారని ప్రశ్నించారు. అయితే తాము సుప్రీంకోర్టుకు వెళ్లి అర్హత సాధించి బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనైన పోటీ చేసి గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు.

## విబిజి రాంజీ పథకాన్ని తప్పు పట్టడం ఏమిటి?

● బిజెపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నవారు ఘోరంగా ఓడిపోతున్నారు ● అయినా బుద్ధి రావడం లేదు ● కాంగ్రెస్ అనే పదంలో భారతీయం ఎక్కడ ఉంది ● బిజెపిని బ్రిటిష్ జనతా పార్టీ అనడం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి ● బిజెఎల్‌పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం కుర్చీని కాపాడుకునేందుకు, రాహుల్ గాంధీకి దగ్గరై కాంగ్రెస్ హైకమాండ్ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆశతోనే సీఎం రేవంత్ రెడ్డి అదే పనిగా ఉపాధి హామీ పథకాన్ని వి బి – జి రామ్ జీ" చట్టంగా బలోపేతం చేసిన కేంద్రాన్ని తప్పు పడుతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారనే అదే తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ మహారాష్ట్ర, ఢిల్లీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగి దారుణంగా ఓడిపోయిందన్నారు. బిజెపిని బ్రిటీష్ జనతా పార్టీ అనడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి. బిజెపి పేరులోనే భారతీయత ఉంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ను స్థాపించిందన్నారు. 1885. కాంగ్రెస్ అనే పదంలో భారతీయత లేదు. అది బ్రిటీషోళ్లు పెట్టిన పార్టీ. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాస్తా ఇపుడు ఇస్లామిక్ నేషనల్ కాంగ్రెస్ అయింది. సీఎం రేవంత్ రెడ్డినే స్వయంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలోనే కాంగ్రెస్ అంటేనే ముస్లింలు ముస్లింలు అంటేనే కాంగ్రెస్ అంటూ మాట్లాడారు. అందుకే ఇస్లామిక్ నేషనల్ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డినే కాంగ్రెస్ పేరు మార్చారన్నారు. ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ఓట్ చోర్ అనే నినాదంతో హడావుడి చేసిన రాహుల్ గాంధీకి బిహార్ రాష్ట్ర ప్రజలు చెంప చెళ్లుమనిపించే తీర్పు ఇచ్చారు. అయినా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రాలేదు. ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించిన ఇదే రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను చేపడితే కూడా తప్పుపట్టారు. ఇది రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం అని అన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యాల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ తెచ్చిందని అసెంబ్లీలో మంత్రులు చెప్పారు. అసెంబ్లీ బయట కూడా ఇదే చెప్పారు. మరిపుడు వికసిత్ భారత్ కాదు సంక్షోభ భారత్ అంటూ విమర్శించడం అర్థరహితం కాదా అని ప్రశ్నించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను " వి బి జి రామ్ జి" చట్టాన్ని వ్యతిరేకిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఇదే అంశంపై తెలంగాణలో కాంగ్రెసుకున్న ఎనిమిది మందితో లోక్ సభ ఎంపీలను రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ చేస్తున్నాం అని అన్నారు.

## మారిషస్ ప్రపంచ తెలుగు మహా సభల ముఖ్య సమన్వయ కర్తగా బృందావన పార్థ సారథి

### ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు, - డా.గజల్ శ్రీనివాస్



తిరుమల: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 9,10 జనవరి 2027 లో మారిషస్ జరుగబోయే నాలుగో ప్రపంచ తెలుగు మహా సభలకు మారిషస్ ముఖ్య సమన్వయ కర్త గా శ్రీ బృందావన పార్థ సారథి,మారిషస్ వారిని నియమించినట్లు పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.ఈ నియామక ఉత్తర్వుల ప్రతిని మారిషస్ దేశాధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ దంపతులు, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త కార్య నిర్వహణాధికారి వెంకన్న చౌదరి చేతుల మీదుగా తిరుమల పద్మావతి అతిథి గృహంలో అందజేశారు. బృందావన పార్థ సారథి 4వ ప్రపంచ తెలుగు మహా సభల నిర్వహణ, వివిధ స్థానిక కమిటీల నియామకం, వేదికల ఎంపిక, వసతి, విదేశీ ప్రతినిధుల స్థానిక పర్యాటక ప్రయాణ ఏర్పాట్ల బాధ్యతలను నిర్వహిస్తారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

AU SMALL FINANCE BANK | బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్) యొక్క సాధారణ ప్రజలకు మరియు కస్టమర్లకు తెలియజేయడానికి, ఈ క్రింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుంది. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహించబడుతున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. పాత, కొత్త చిరునామాతో పాటు, మార్పు అమలులోకి వచ్చే తేదీ వివరాలను అనుబంధం-A గా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని/కొత్త ప్రదేశాన్ని సందర్శించాలని కోరడమైనది.
మరిన్ని సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా కింది బ్రాంచ్ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ ఈ నోటీసుతో జతచేయబడిన అనుబంధం-A లో అందించబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్).

"Annexure-A"

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు అమలులోకి వచ్చే తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించు నెంబర్ |
|---|---|---|---|---|---|---|
| 1. | కోదాడ 4755 | తెలంగాణ | 14-ఫిబ్రవరి-26 | గ్రౌండ్ ఫ్లోర్, 12, 143/5/4, సూర్యాపేట్ రోడ్, శ్రీనివాస నగర్, (హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర) రోడ్, సూర్యాపేట్, తెలంగాణ - 508206 | అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, వార్డ్ నెం. 1, సర్వే/ప్రెమిసెస్ నెం. 1061, ఫ్లాట్ 4,5 ఓల్డ్ ఎన్. హెచ్.సూర్యాపేట్ రోడ్, రఘురాం సినిమా థియేటర్స్ దగ్గర, కోదాడ, తెలంగాణ-508206 | 9381429405 |

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## నాటో' ధమాల్!

ప్రస్తుత౦ం అంతర్జాతీయ రాజకీయాల్లో నాటో కూటమి భవిష్యత్తుపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్లాండ్ విషయంలో చేస్తున్న వ్యాఖ్యలు ఈ కూటమి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నాటో అనేది 1949లో రష్యా వంటి బాహ్య శత్రువుల నుండి రక్షణ పొందడానికి ఏర్పడిన ఒక శక్తివంతమైన కూటమి. ఇందులో అమెరికా అత్యంత కీలకమైన సభ్య దేశం. కానీ ఇప్పుడు అమెరికా తన సొంత కూటమిలోని సభ్య దేశమైన డెన్మార్క్‌కు చెందిన గ్రీన్లాండ్‌పై సైనిక చర్యకు సిద్ధమని సంకేతాలు ఇవ్వడం ప్రపంచ దేశాలను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ వ్యవహారాల ప్రొఫెసర్ జాన్ మెయర్‌షీమర్, ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాలను తీవ్రంగా విమర్శించారు. ట్రంప్ తన అనాలోచిత విదేశీ విధానాలతో అమెరికాను ఒక "రోగ్ స్టేటు (నియమాలు పాటించని దేశం) గా మార్చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా వెనిజులా మరియు గ్రీన్లాండ్ విషయంలో ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రీన్లాండ్ అనేది వ్యూహాత్మకంగా మరియు సహజ వన జరుల పరంగా చాలా ముఖ్యమైన ప్రాంతం. ఈ ప్రాంతాన్ని అమెరికా స్వాధీనం చేసుకోవాలని భావిస్తోందని, అవసరమైతే సైనిక శక్తిని కూడా ఉపయోగిస్తామని వైట్ హౌస్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఒకవేళ అమెరికా నిజంగానే తన తోటి సభ్య దేశమైన డెన్మార్క్‌పై ఒత్తిడి తెచ్చి గ్రీన్లాండ్‌ను తీసుకుంటే, అది నాటో పునాదులనే కదిలిస్తుంది. ఎందుకంటే ఈ కూటమిలోని ప్రధాన సూత్రం ప్రకారం ఒక సభ్య దేశంపై దాడి జరిగితే అందరూ కలిసి పోరాడాలి. కానీ ఒక సభ్య దేశమే మరొక సభ్య దేశంపై దాడికి దిగితే ఈ కూటమి ఉనికికే అర్థం ఉండదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డెన్మార్క్ ప్రధాన మంత్రి మెట్టె ఫ్రెడరిక్సన్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించారు. అమెరికా గనుక గ్రీన్లాండ్ విషయంలో బలవంతంగా ముందుకు వెళ్తే అది నాటో అంతానికి దారితీస్తుందని ఆమె హెచ్చరించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి ఇతర దేశాలు కూడా డెన్మార్క్ సార్వభౌమత్వానికి మద్దతు ప్రకటించాయి. గ్రీన్లాండ్ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం కేవలం డెన్మార్క్ మరియు గ్రీన్లాండ్ ప్రజలకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశాయి. ఇలాంటి సమయంలో అమె రికా దూకుడుగా వ్యవహరించడం వల్ల కూట మిలోని దేశాల మధ్య పరస్పర నమ్మకం దెబ్బతింటోంది. నాటో బలహీనపడటం అనేది రష్యా మరియు చైనా వంటి దేశాలకు పెద్ద వరంగా మారుతుంది. ట్రంప్ స్వయంగా సోషల్ మీడియాలో పేర్కొన్నట్లుగా, అమెరికా లేని నాటో అంటే రష్యాకు భయం ఉండదు. ఈ వివాదం వల్ల ఉక్రెయిన్ వంటి దేశాలకు అందుతున్న భద్రతా హామీలు కూడా సందిగ్ధంలో పడతాయి. ఒకవైపు నాటో సభ్య దేశాలు తమ రక్షణ బడ్జెట్‌ను పెంచాలని ట్రంప్ కోరుతుండగా, మరోవైపు ఆయనే కూటమి ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం విరుద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితులు గనుక చక్కబడకపోతే ప్రపంచంలోనేఅతిపెద్ద రక్షణకూటమి పతనం కావడం ఖాయమనిపిస్తోంది.నాటో కూటమిలో ప్రస్తుతం తలెత్తిన ఈ ఉద్రిక్తతలు కేవలం ఒక ద్వీపం కొనుగోలుకు సంబంధించినవి మాత్రమే కావు, ఇవి ప్రపంచ భద్రతా వ్యవస్థలో రాబోయే పెద్ద మార్పులకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ఉక్రెయిన్ యుద్ధం కీలక దశకు చేరుకున్న తరుణంలో, అమెరికా తన దృష్టిని గ్రీన్లాండ్ వైపు మళ్లించడం నాటో సభ్య దేశాల మధ్య అయోమయాన్ని సృష్టిస్తోంది. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడం, రష్యాను అడ్డుకోవడం వంటి ప్రధాన లక్ష్యాల నుండి ఈ వివాదం అందరినీ పక్కదారి పట్టిస్తోంది. దీనివల్ల నాటో విశ్వసనీయత అంతర్జాతీయ స్థాయిలో తగ్గిపోయే ప్రమాదం ఉంది.గ్రీన్లాండ్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను గమనిస్తే, ఇది ఆర్కిటిక్ ప్రాంతంలో ఉంది. వాతావరణ మార్పుల వల్ల మంచు కరుగుతున్న కొద్దీ, ఇక్కడ కొత్త వాణిజ్య మార్గాలు మరియు అపారమైన ఖనిజ సంపద బయటపడుతున్నాయి. అందుకే రష్యా మరియు చైనా కూడా ఈ ప్రాంతంపై కన్నేశాయి. అమెరికా తన జాతీయ భద్రత కోసం గ్రీన్లాండ్‌ను తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని భావిస్తోంది. అయితే, మిత్రదేశమైన డెన్మార్క్ సమ్మతి లేకుండా సైనిక బలంతో దీనిని సాధించాలని అనుకోవడం నాటోలోని 'ఆర్టికల్ 5' నిబంధనను అపహాస్యం చేసినట్లవుతుంది. ఒక సభ్యదేశంపై మరొక సభ్య దేశం దాడి చేస్తే, మిగిలిన దేశాలు ఎవరికి మద్దతు ఇవ్వాలనేది ఒక పెద్ద చిక్కుముడిగా మారుతుంది. మరోవైపు, నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ఇటీవలే ట్రంప్ వల్ల నాటో మరింత బలోపేతమైందని ప్రశంసించారు. ట్రంప్ ఒత్తిడి వల్ల అనేక ఐరోపా దేశాలు తమ రక్షణ ఖర్చులను పెంచాయని ఆయన గుర్తు చేశారు. కానీ, ఒకవైపు సైనిక సామర్థ్యం పెరుగుతున్నా, రాజకీయంగా దేశాల మధ్య ఐక్యత లేకపోతే ఆ సైనిక శక్తి వృథ అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రష్యా రాబోయే కొద్ది ఏళ్లలో ఐరోపాపై దాడి చేసే అవకాశం ఉందని రుట్టే హెచ్చరించిన తరుణంలో, కూటమిలో ఇటువంటి అంతర్గత కలహాలు రష్యాకు ఒక అయాచిత వరంగా మారతాయి. ఒకవేళ అమెరికా గనుక నిజంగానే నాటో నుండి తప్పుకుంటే లేదా డెన్మార్క్‌తో యుద్ధానికి దిగితే, అది నాటోపతనానికే కాకుండా ఐరోపాలో దశాబ్దాలుగా ఉన్న శాంతి అంతానికి దారితీస్తుంది. అమెరికా తన మిత్రదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించకపోతే, భవిష్యత్తులో ఏ దేశం కూడా అమెరికాను నమ్మే పరిస్థితి ఉండదు. ఈ గ్రీన్లాండ్ వివాదం కేవలం ఒక చిన్న భూభాగం కోసం జరుగుతున్న పోరాటం కాదు, ఇది నాటో కూటమి మనుగడ సాగిస్తుందా లేదా అనేదానికి ఒక అగ్ని పరీక్ష వంటిది.నాటోకూటమిలోనెలకొన్న ఈ అనిశ్చితికేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితం కాకుండా, ఇతర దౌత్యపరమైన అంశాలపై కూడా ప్రభావం చూపుతోంది. గ్రీన్లాండ్ వివాదం ముదురుతున్న తరుణంలోనే, అమెరికా ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట దేశాల పౌరులపై కొత్త వీసా నిబంధనలను విధించింది.అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు దాదాపు 15,000 డాలర్ల వరకు సెక్యూరిటీ బాండ్లను చెల్లించాలనే నిబంధనను తీసుకురావడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఇది ఆయా దేశాలతో అమెరికాకు ఉన్న సంబంధాలను మరింత క్లిష్టం చేసే అవకాశం ఉంది.మరోవైపు, నాటో సభ్య దేశాల మధ్య సఖ్యత లోపించడం వల్ల రష్యా మరియు చైనా తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఒకవేళ అమెరికా గనుక నాటో నుండి వైదొలిగితే, ఐరోపా ఖండంలో భద్రతా శూన్యత ఏర్పడుతుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రష్యా తన సరిహద్దులను మరింత విస్తరించుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా ఉక్రెయిన్ తర్వాత పోలాండ్ మరియు బాల్టిక్ దేశాలైన ఎస్టోనియా, లాట్వియా, లిథువేనియా వంటి దేశాలు ఇప్పుడు తీవ్రమైన భయాందోళనలో ఉన్నాయి. ఎందుకంటే అమెరికా సైనిక అండ లేకుండా రష్యాను ఢీకొనే శక్తి ఈ చిన్న దేశాలకు లేదు. ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, నాటో భవిష్యత్తు అనేది ట్రంప్ తీసుకోబోయే తదుపరి నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది. ఒకవేళ అమెరికా తన మొండి వైఖరిని వీడకపోతే, ఐరోపా దేశాలు అమెరికాతో సంబంధం లేని ఒక కొత్త సైనిక కూటమిని ఏర్పాటు చేసుకునే దిశగా అడుగులు వేయవచ్చు. కానీ అపారమైన సైనిక సంపద మరియు అణ్వాయుధాలు కలిగిన అమెరికా లేని ఏ కూటమి అయినా రష్యా వంటి శక్తుల ముందు బలహీనంగానే ఉంటుంది. గ్రీన్లాండ్ విషయంలో అమెరికా చేసే చిన్న పొరపాటు అయినా దశాబ్దాల నాటి అంతర్జాతీయ శాంతి ఒప్పందాలను కాలరాసే ప్రమాదం ఉంది. నాటో కూటమి చరిత్రలో ఎన్నడూ లేనంతటి క్లిష్ట పరిస్థితిని ప్రస్తుతం ఎదుర్కొంటోంది. 75 ఏళ్లుగా ప్రపంచ శాంతికి వెన్నెముకగా నిలిచిన ఈ వ్యవస్థ, ఇప్పుడు బాహ్య శత్రువుల కంటే అంతర్గత విభేదాల వల్లే పతనం అంచుకు చేరుకుంది. డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న "అమెరికా ఫస్టు విధానం , గ్రీన్లాండ్ విషయంలో ఆయన చూపిస్తున్న మొండి వైఖరి, సభ్య దేశాల మధ్య ఉండాల్సిన నమ్మకాన్ని పూర్తిగా దెబ్బతీశాయి.నాటో మనుగడ సాగించాలంటే అమెరికా నాయకత్వం ,ఆర్థిక బలం ఎంతో అవసరం. కానీ, అదే సమయంలో సభ్య దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం కూడా అంతే ముఖ్యం. ఒకవేళ అమెరికా తన పట్టుదలకు పోయి గ్రీన్లాండ్ వంటి విషయాల్లో సైనిక చర్యకు దిగితే, అది నాటో పతనానికే కాకుండా ప్రపంచ యుద్ధ మేఘాలకు దారితీస్తుంది. ఇది రష్యా మరియు చైనా వంటి దేశాలకు అంతర్జాతీయంగా తమ ప్రభావాన్ని పెంచుకోవడానికి ఒక సువర్ణ అవకాశంగా మారుతుంది.

# బడ్జెట్‌కి 'గ్రహణం' వీడేనా?

- ఈ ఆదివారం నుంచి బడ్జెట్ సమావేశాలు
- ఐదు ట్రిలియన్ డాలర్ల దిశగా తీసుకెళ్లడానికి ప్రయత్నాలు
- ప్రపంచమే ఆర్థిక గ్రహణం పట్టిన స్థితిలో ఉన్నా భారత్ కొంత మెరుగు
- 'ఆత్మనిర్భర్ భారతంలో భాగంగా
- స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రతి ఒక్క రూపాయి ఖర్చు, ఆర్థిక వ్యవస్థలో అనేక రెట్ల ప్రయోజనం



తేజస్విని
హైదరాబాద్

భారతదేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన బడ్జెట్ సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితులు మరియు ఆర్థిక సవాళ్ల మధ్య, ఈ ఏడాది బడ్జెట్ పై సామాన్యుల నుండి పారిశ్రామికవేత్తల వరకు అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థను ఐదు ట్రిలియన్ డాలర్ల దిశగా తీసుకెళ్లడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టాల్సిన ముఖ్యమైన సంస్కరణలు మరియు కేటాయింపులపై దృష్టి పెట్టాలి. భారతదేశం త్వరలో ఎదుర్కోబోయే బడ్జెట్ సమావేశాలు దేశ ఆర్థిక దిశను మార్చే ఒక గొప్ప అవకాశంగా నిలవనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు మరియు ఆర్థిక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది ప్రభుత్వం సాహసోపేతమైన సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచమే ఆర్థిక గ్రహణం పట్టిన స్థితిలో ఉంటే, భారత్ కి ఆ 'గ్రహణం'వీడుతుందో ,లేదో అన్నది ఈ బడ్జెట్ కేటాయింపులే తేల్చాలి.

**రక్షణ రంగం: పెరగాల్సిన కేటాయింపులు :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉక్రెయిన్, రష్యా మరియు మధ్యప్రాచ్య దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెం చింది. ఈ నేపథ్యంలో భారతదేశ రక్షణ బడ్జెట్‌ను గణనీయంగా పెంచడం అనివార్యం. గత ఏడాది రక్షణ రంగానికి సుమారు 6.21 లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి దానిని కనీసం 10 శాతం నుండి 15 శాతం వరకు పెంచాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చైనా, పాకిస్థాన్ వంటి సరిహద్దుల వద్ద రక్షణను బలోపేతం చేయడానికి, అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ మరియు క్షిపణి వ్యవస్థల తయారీకి ఈ నిధులు అత్యవసరం. 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గించవచ్చు.

**పి ఎల్ ఐ పథకం:** భారతదేశాన్ని ప్రపంచ ఉత్పాదక కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది. అయితే, ప్రస్తుతం ఉన్న రంగాలు సరిపోవు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, మరియు ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీలో మనం ఇంకా పురోగతి సాధించాలి. అందుకే ఈ బడ్జెట్‌లో పిఎల్ఐ పథకం కింద కేటాయింపులను 1 లక్ష కోట్ల రూపాయల పైన ఉంచాలి. దీనివల్ల భారీ పరిశ్రమలు రావడమే కాకుండా, స్థానికంగా సరఫరా గొలుసు బలపడుతుంది. ఇది దేశీయంగా లక్ష లాది కొత్త ఉద్యోగాల సృష్టికి మరియు ఎగుమతుల పెరుగుదలకు తోడ్పడుతుంది.

**మూలధన వ్యయం:** దేశ ఆర్థిక వృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన అత్యంత ప్రధానం. గత బడ్జెట్‌లో మూలధన వ్యయం సుమారు 11.11 లక్షల కోట్లుగా ఉంది. అయితే దేశంఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలంటే, ఈ వ్యయాన్ని 12 లక్షల కోట్ల స్లాబ్ నుండి దాదాపు 20 లక్షల కోట్ల రూపాయల స్థాయికి పెంచాలి. రహదారులు, హై-స్పీడ్ రైల్వే కారిడార్లు, ఓడరేవులు మరియు విమానాశ్రయాల నిర్మాణానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేయడం వల్ల దేశ జీడీపీ వృద్ధి రేటు 7 శాతం నుండి 8 శాతం వరకు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. మౌలిక సదుపాయాల రంగంలో చేసే ప్రతి ఒక్క రూపాయి ఖర్చు, ఆర్థిక వ్యవస్థలో అనేక రెట్ల ప్రయోజనాన్ని కలిగిస్తుంది.

**వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి :** వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రావాలి. కేవలం సాగు మాత్రమే కాకుండా, పంట కోత తర్వాత జరిగే నష్టాలను తగ్గించడానికి కోల్డ్ స్టోరేజ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై పెట్టుబడులు పెంచాలి. డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందుల చల్లే విధానాన్ని ప్రోత్సహించడానికి రైతులకు రాయితీలు ఇవ్వాలి. అలాగే, సహజ సిద్ధమైన సాగు పద్ధతులకు ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చు తగ్గి, ఆదాయం పెరిగేలా చూడాలి.

**ఎం ఎస్ ఎం ఈ , సామాన్యుల కోసం సంస్కరణలు:** చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. వీటికి తక్కువ వడ్డీకే రుణాలు అందేలా చూడటంతో పాటు, పన్ను నిబంధనలను సరళీకృతం చేయాలి. విద్య మరియు ఆరోగ్య రంగాలకు జీడీపీలో కేటాయింపులను పెంచాలి. ఆరోగ్య రంగానికి కనీసం 3 శాతం నుండి 4 శాతం నిధులు కేటాయిస్తేనే గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందుతుంది. అదేవిధంగా విద్యా రంగానికి 6 శాతం నిధులు కేటాయించడం ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుంది.

**టెక్నాలజీ – డిజిటల్ భారత్**

భారతదేశం ప్రస్తుతం డిజిటల్ విప్లవంలో ప్రపంచానికే మార్గదర్శిగా ఉంది. అయితే, ఈ వేగాన్ని కొనసాగించాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు 5జి టెక్నాలజీ విస్తరణకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడానికి నిధులు పెంచాలి. దీనివల్ల డిజిటల్ విద్య మరియు టెలి-మెడిసిన్ వంటి సేవలు మారుమూల గ్రామాలకు కూడా అందుతాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు భారతదేశాన్ని అనువైన దేశంగా మార్చేందుకు పన్ను రాయితీలు ప్రకటించాలి.

**గ్రీన్ ఎనర్జీ – సుస్థిర అభివృద్ధి:** పర్యావరణ మార్పులను తట్టుకోవడానికి మరియు చమురు దిగుమతులపై ఆధారపడటం తగ్గించడానికి గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తిపై పెట్టుబడులు పెంచాలి. 2030 నాటికి నిర్దేశించుకున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకోవడానికి ఈ బడ్జెట్ ఒక పునాదిలా ఉండాలి. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై సామాన్యులకు ఇచ్చే సబ్సిడీలను పెంచడమే కాకుండా, దేశవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ఇది పర్యావరణానికే కాకుండా కొత్త ఉపాధి మార్గాలకు కూడా దారితీస్తుంది.

**పన్ను సంస్కరణలు –మధ్యతరగతికి ఊరట:** దేశాభివృద్ధిలో కీలక భాగస్వామ్యలైన మధ్యతరగతి ప్రజలకు పన్నుల పరంగా ఊరట కల్పించాలి. ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను పరిమితులను సవరించి, సామాన్యుడి చేతిలో ఖర్చు చేయడానికి ఎక్కువ నగదు మిగిలేలా చూడాలి. దీనివల్ల మార్కెట్‌లో వస్తువుల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుంది. పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సరళీకృతం చేసి, సాంకేతికత ద్వారా పారదర్శకతను పెంచాలి. ఇది పన్ను ఎగవేతను తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతుంది.

**నైపుణ్యాభివృద్ధి – మానవ వనరులు:** కేవలం మౌలిక సదుపాయాలు ఉంటే సరిపోదు, వాటిని నిర్వహించడానికి మరియు నూతన ఆవిష్కరణలు చేయడానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం. ఈ బడ్జెట్‌లో 'నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ల కు నిధులు పెంచాలి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ మరియు రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో యువతకు ఉచిత శిక్షణ ఇచ్చేలా విద్యా రంగానికి జీడీపీలో 6 శాతం నిధులను కేటాయించాలి. దీనివల్ల భారతదేశం కేవలం 'శ్రమశక్తి' దేశంగానే కాకుండా 'మేధోశక్తి' దేశంగా మారుతుంది.

**లాజిస్టిక్స్ – రవాణా ఖర్చుల తగ్గింపు:** ప్రస్తుతం భారతదేశంలో ఒక వస్తువును ఒక చోటు నుండి మరో చోటికి రవాణా చేయడానికి అయ్యే ఖర్చు ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది. దీనిని తగ్గించడానికి 'గతి శక్తి' యోజనను వేగవంతం చేయాలి. రైల్వే లైన్ల విద్యుదీకరణ, ప్రత్యేక సరుకు రవాణా కారిడార్ల నిర్మాణం మరియు జల రవాణా మార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా వ్యయాన్ని 14 శాతం నుండి 8 శాతానికి తగ్గించాలి. ఇది మన ఎగుమతులు ప్రపంచ మార్కెట్‌లో తక్కువ ధరకే లభించేలా చేసి, పోటీని పెంచుతుంది.

**ఆరోగ్య రంగ సంస్కరణలు:** ప్రపంచవ్యాప్తంగా వస్తున్న కొత్త ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి ఆరోగ్య బడ్జెట్‌ను జీడీపీలో కనీసం 3 శాతం నుండి 4 శాతానికి పెంచాలి. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ మరియు అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఉండేలా చూడాలి. ఔషధ తయారీ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. దీనివల్ల భారతదేశం ప్రపంచానికి 'ఔషధ పాత్ర'గా కొనసాగడమే కాకుండా, ప్రజారోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**నిలకడైన అభివృద్ధి– పన్ను రాయితీలు:** స్టార్టప్ రంగానికి సంబంధించి పన్ను నిబంధనలను మరింత సరళీకృతం చేయాలి. ముఖ్యంగా యువ పారిశ్రామికవేత్తలు కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా 'సింగిల్ విండో క్లియరెన్స్' వ్యవస్థను బలోపేతం చేయాలి. సామాన్యుడికి గృహ రుణాల మీద ఇచ్చే వడ్డీ రాయితీని పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇవ్వవచ్చు. ఇలాంటి బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తేనే భారతదేశం నిజమైన ఆర్థిక స్వావలంబన సాధిస్తుంది.

**బ్లూ ఎకానమీ :** సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి భారతదేశానికి సుమారు 7,500 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉంది. దీనిని ఆర్థిక వృద్ధికి ఒక ఇంజిన్‌గా మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

**సాగరమాల ప్రాజెక్ట్:** ఓడరేవుల ఆధునీకరణ మరియు పోర్ట్-కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఈ బడ్జెట్‌లో మరిన్ని నిధులు కేటాయించాలి.

మత్స్య సంపద: మత్స్యకారులకు ఆధునిక సాంకేతికత, డీప్-సీ ఫిషింగ్ ట్రాలర్లు మరియు మెరుగైన ప్రాసెసింగ్ యూనిట్లను అందించడం ద్వారా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను రెట్టింపు చేయవచ్చు.

**కోస్టల్ టూరిజం:** పర్యావరణానికి హాని కలగకుండా తీరప్రాంత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ఉపాధిని భారీగా పెంచవచ్చు.

**మహిళా నేతృత్వంలోని అభివృద్ధి :** ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే జీడీపీ వృద్ధి వేగవంతమవుతుంది.

**ముద్ర రుణాలు:** మహిళా పారిశ్రామికవేత్తల కోసం వడ్డీ లేని లేదా తక్కువ వడ్డీరుణాలు అందించే ప్రత్యేక పథకాలను విస్తరించాలి. నైపుణ్య శిక్షణ: కేవలం కుట్టుపని లేదా చిన్న పరిశ్రమలకే పరిమితం కాకుండా, టెక్నాలజీ, కోడింగ్ మరియు మేనేజ్‌మెంట్ రంగాల్లో మహిళలకు ఉచిత శిక్షణ అందించాలి.

**ఆరోగ్యం మరియు భద్రత:** పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం మౌలిక సదుపాయాల కల్పన మరియు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక నిధులు అవసరం.

**పట్టణీకరణ – స్మార్ట్ సిటీల నిర్మాణం:** రాబోయే దశాబ్దంలో భారతదేశ జనాభాలో ఎక్కువ భాగం నగరాల్లో నివసించబోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పట్టణ మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టాలి.ప్రజా రవాణా: మెట్రో రైలు ప్రాజెక్టులను రెండో శ్రేణి నగరాలకు కూడా విస్తరించాలి.

**వ్యర్థాల నిర్వహణ:** స్వచ్ఛ భారత్ మిషన్ కింద నగరాల్లో వ్యర్థాల నుండి ఇంధనాన్ని తయారు చేసే ప్లాంట్లను పెంచాలి.అందుబాటులో ఇళ్లు: 'అందరికీ ఇల్లు' పథకం కింద పట్టణ ప్రాంతాల్లో మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ వర్గాల కోసం సబ్సిడీలను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ మరియు అనుబంధ రంగాలకు ఊతం ఇవ్వవచ్చు.

**ఆర్థిక క్రమశిక్షణ :** భారీగా నిధులు కేటాయిస్తున్నప్పుడు, దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం.బడ్జెట్ మేనేజ్‌మెంట్: మౌలిక సదుపాయాలపై ఖర్చు పెంచుతూనే, రాజకోశ లోటును నియంత్రణలో ఉంచడం ప్రభుత్వానికి పెద్ద సవాలు.

**పెట్టుబడుల ఉపసంహరణ :** నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడులను ఉపసంహరించుకోవడం ద్వారా వచ్చే నిధులను సంక్షేమ పథకాలకు మరియు కొత్త ప్రాజెక్టులకు మళ్లించాలి.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు : తయారీ రంగంలో 100% ఎఫ్‌డిఐలను ఆకర్షించేలా నిబంధనలను మరింత సరళీకృతం చేయాలి.

**క్రిప్టో కరెన్సీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ :** చివరగా, మారుతున్న గ్లోబల్ టెక్నాలజీని దృష్టిలో ఉంచుకుని భారతదేశం క్రిప్టో కరెన్సీని మరియు బ్లాక్‌చైన్ టెక్నాలజీని సానుకూలంగా స్వాగతించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం ఉన్న అధిక పన్ను నిబంధనలను సవరించి, క్రిప్టోను ఒక చట్టబద్ధమైన డిజిటల్ అసెట్‌గా గుర్తించాలి. దీనికి సంబంధించిన ఒక స్పష్టమైన చట్టాన్ని తీసుకురావడం ద్వారా పెట్టుబడిదారులలో నమ్మకం పెరుగుతుంది. వెబ్ 3.0 మరియు డిజిటల్ కరెన్సీ రంగాల్లో భారతదేశం ముందంజలో ఉంటే, అది భవిష్యత్తులో దేశానికి అపారమైన విదేశీ పెట్టుబడులను తెచ్చిపెడుతుంది. ఈ వినూత్న ఆర్థిక సంస్కరణలను ప్రోత్సహించడం ద్వారానే భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలవగలదు.

**ఒక నవ భారత్ దిశగా** మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్ కేవలం లెక్కల పత్రంలా కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చే దిశగా ఒక ప్రణాళికలా ఉండాలి. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాల్లో భారీ పెట్టుబడులు, మరియు క్రిప్టో వంటి ఆధునిక ఆర్థిక వ్యవస్థలను స్వాగతించడం ద్వారా మనం లక్ష్యంగా పెట్టుకున్న ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సులభంగా చేరుకోవచ్చు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం దేశంలోని ప్రతి పౌరుడి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావాలని ఆశిద్దాం.

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా మరికొన్ని విప్లవాత్మక మార్పులను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలి. కేవలం నిధుల కేటాయింపుతో ఆగకుండా, అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అడ్డంకులను తొలగించడంపై దృష్టి సారించాలి.ఈ బడ్జెట్ కేవలం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లెక్కల పట్టిక మాత్రమే కాదు, ఇది 'వికసిత్ భారత్ 2047' వైపు మనం వేసే బలమైన అడుగు. పైన పేర్కొన్న సంస్కరణలుడిజిటల్ విప్లవం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, రక్షణ రంగం నుండి సామాన్యుడి పన్ను రాయితీ వరకుఅన్నీ సమన్వయంతో అమలు చేసినప్పుడే భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది.సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, మూలాల్లో ఉన్న వ్యవసాయాన్ని గౌరవిస్తూ, యువతకు అవకాశాలు కల్పించే బడ్జెట్ కోసం దేశం మొత్తం వేచి చూస్తోంది.

# సరిహద్దుల మార్పు.. పాలనలో మలుపు!

- ప్రజా ఆకాంక్షలా లేక అధికార వికేంద్రీకరణా?
- తెలంగాణ కొత్త జిల్లాల వెనుక అసలు కథ ఏమిటి?
- జన సమస్యల పరిష్కారానికిశాస్త్రీయ దృక్పథ నిర్ణయం అవసరం
- పాలనా సౌలభ్యమే కాదు వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం
- గిరిజన నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లకుండా చూడాల్సిన బాధ్యత అందరిదీ

వెంక గారి భూమయ్య
9848559863

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అంశం మరోసారి రాజకీయ యవనికపై ప్రకంపనలు సృష్టిస్తోంది. పరిపాలనా సౌలభ్యం, స్థానిక అవసరాలు మరియు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ప్రస్తుతం ఉన్న 33 జిల్లాల వ్యవస్థను సమీక్షించి, అదనంగా మరో ఐదు జిల్లాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత దశాబ్ద కాలంలో జరిగిన విభజన ప్రక్రియలో కొన్ని లోపాలు ఉన్నాయని, అవి అశాస్త్రీయంగా సాగాయని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టబోయే 'శాస్త్రీయ పునర్వ్యవస్థీకరణ'పై సర్వత్రా చర్చ మొదలైంది. జిల్లాల ఏర్పాటు అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలపై నేరుగా ప్రభావం చూపే కీలక నిర్ణయం కావడంతో దీనిపై క్షేత్రస్థాయిలో ఉత్కంఠ నెలకొంది.ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి పెద్ద జిల్లాల్లో గతంలో జరిగిన విభజన వల్ల కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి దూరమై, పాలన అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి శాస్త్రీయ దృక్పథంతో కూడిన సరిహద్దుల నిర్ణయం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. ప్రజలు తమ పనుల నిమిత్తం సులభంగా జిల్లా కేంద్రానికి వెళ్లి వచ్చేలా ఉండటం, ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ప్రాంతాల వారికి సమాన దూరంలో అందుబాటులో ఉండటం అనేది ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో అత్యంత ప్రధానమైన సూత్రం. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల అనంతరం ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని భావిస్తోంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా కేవలం పాలనా సౌలభ్యం మాత్రమే కాకుండా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం కూడా కలుగుతుంది. అయితే ఈ ప్రక్రియలో రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎటువంటి వివాదాలకు తావులేకుండా సరిహద్దులను శాస్త్రీయంగా ఖరారు చేయడమే ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. సరిహద్దుల నిర్ణయం పారదర్శకంగా జరగకపోతే మళ్లీ పాత సమస్యలే పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**ఐదో షెడ్యూల్ మరియు ఆదివాసుల రాజ్యాంగ రక్షణలు :** ఈ మొత్తం చర్చలో అత్యంత కీలమైన మరియు సున్నితమైన అంశం ఐదో షెడ్యూల్ భూభాగాలు. భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని, రక్షణలను కల్పిస్తుంది. గతంలో జరిగిన విభజనలో ఏజెన్సీ ప్రాంతాలు సాధారణ జిల్లాల్లో కలిసిపోవడం వల్ల 'పెసా' (ౡజుౠౠ) చట్టం అమలులో అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శాస్త్రీయ విభజన జరగాలంటే, ఈ ఐదో షెడ్యూల్ ప్రాంతాలను విడదీయకుండా వాటిని ప్రత్యేక పరిపాలనా యూనిట్లుగా లేదా ప్రత్యేక జిల్లాలుగా గుర్తించడం అనివార్యం. రాజ్యాంగబద్ధంగా ఈ ప్రాంతాల్లో భూమి బదలాయింపుపై 1/70 చట్టం వంటి కఠినమైన ఆంక్షలు ఉంటాయి. వీటిని సమర్థవంతంగా అమలు చేయాలంటే, ఏజెన్సీ ప్రాంతాలు ఒకే జిల్లా గొడుగు కింద ఉండటం అవసరం. ఐదో షెడ్యూల్ భూభాగాన్ని ప్రత్యేకంగా జిల్లాగా ఏర్పాటు చేస్తే, గిరిజన సలహా మండలి (ౡౠజ) పాత్ర మరింత కీలకం అవుతుంది. ఇది కేవలం రాజకీయ విభజన కాదు, ఆదివాసుల అస్తిత్వాన్ని, వారి సంస్కృతిని కాపాడే ఒక రక్షణ కవచం వంటిది. ఇక్కడ కలెక్టర్ మరియు ఐటీడీఏ అధికారులు ఒకే ప్రాంగణంలో సమన్వయంతో పనిచేయడం ద్వారా గిరిజన నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లకుండా నేరుగా లబ్ధిదారులకు చేరేలా చూడవచ్చు.

**ఆదివాసుల సాధికారతకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు :** ఆదివాసుల కోసం ప్రభుత్వం చేసే మేలు వారి స్వయంపాలనను గుర్తించడంలోనే ఉంది. ప్రత్యేక గిరిజన జిల్లాల ఏర్పాటు వల్ల గిరిజన ఉప-ప్రణాళిక (ుతీఅఝుశ్రీ ౡబఎ-ౡశ్రీఖఅ) నిధులు పూర్తిస్థాయిలో వారి అభివృద్ధికి ఖర్చు చేసే వీలుంటుంది. అటవీ హక్కుల చట్టం (=ౡఖీ=) కింద సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించడంలో ఎదురవుతున్న వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగం అందుబాటులోకి వస్తుంది. మారుమూల అటవీ గ్రామాల వరకు విద్యా, వైద్య సౌకర్యాలను చేరవేయడం, గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం మరియు స్థానిక నియామకాల్లో గిరిజన యువతకు ప్రాధాన్యత కల్పించడం వంటి చర్యల ద్వారా వారిని సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు.




**పరిపాలనా అయోమయం.. పరిష్కారమా లేక కొత్త చిక్కుముడిలా?:** అయితే, ఈ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ ఒక పరిష్కారంగా కనిపిస్తున్నా, దాని వెనుక ఉన్న ఆచరణాత్మక అంశాలు ఒకరకమైన అస్పష్టతను, గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ఇప్పటికే ఉన్న 33 జిల్లాలకే పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు, అధికారులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, మరో 5 జిల్లాలను చేర్చడం వల్ల పాలన మరింత వికేంద్రీకరణ చెందుతుందా లేక పర్యవేక్షణ లోపించి అస్తవ్యస్తంగా మారుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఐదో షెడ్యూల్ ఏరియాలను ప్రత్యేకంగా విడదీస్తే, ఆ జిల్లాల ఆర్థిక వనరుల పరిస్థితి ఏమిటి? సాధారణ జిల్లాలతో పోలిస్తే ఇవి కేవలం గ్రాంట్ల మీద ఆధారపడాల్సి వస్తే, అభివృద్ధి కుంటుపడుతుందా? శాస్త్రీయం అని చెబుతున్నప్పటికీ, సరిహద్దుల నిర్ణయంలో రాజకీయ జోక్యం ఉంటే, ప్రజల సమస్యలు తీరుతాయా లేక కొత్త సరిహద్దు వివాదాలు పుట్టుకొస్తాయా? పాలనా సౌలభ్యం కోసం జిల్లాలను పెంచుకుంటూ పోవడం వల్ల భారమంతా చివరకు ఖజానాపై పడి, అసలు అభివృద్ధి పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందా అనే సందేహాలు మేధావులను పీడిస్తున్నాయి. ప్రజలకు పాలన చేరువవుతుందన్న ఆశ ఒకవైపు, వ్యవస్థలు నీరుగారిపోతాయన్న భయం మరోవైపు వెరసి ఈ జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఒక పెద్ద ప్రశ్నార్థకంగా మారుతోంది.

# అంతరిక్ష అద్భుతాలు అనంతం

**(08 జనవరి : "భూభ్రమణ దినోత్సవం" సందర్భంగా)**

08 జనవరి 1851 శుభ వేళ 'లియోన్ ఫౌకాల్ట్' అను ఫ్రెంచ్ శాస్త్రజ్ఞుడు భూగ్రహం తన చుట్టు తాను తిరుగుతున్నదని ప్రయోగాత్మకంగా రుజువు చేసిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 08 జనవరి రోజున ప్రపంచ మానవాళి "భూభ్రమణ దినోత్సవం" ఘనంగా నిర్వహించుకుంటున్నది. భూమి తన చుట్టు తాను భ్రమణం చెందుటను "ఫౌకాల్ట్ పెండ్యులమ్(లోలకం)అబశ్రీశ్రీ" సహాయంతో సరళ పద్ధతిలో రుజువు చేసి శాస్త్రవేత్తల మన్ననలు పొందారు. నేటి ప్రపంచవ్యాప్తంగా అన్ని మ్యూజియమ్‌లు, అబ్జర్‌వేటరీలు, యూనివర్సిటీల్లో ఒక సర్వ సాధారణమైన ప్రయోగ పరికరంగా ఫౌకాల్ట్ లోలకం యువతకు శాస్త్రపరిశోధనల స్ఫూర్తిని రగుల్చుతున్నది. భూగ్రహం ఆత్మ ప్రదక్షణాన్ని కోల్పోతే భూమి మీద ఏమీ మిగలదని తెలుసుకోవాలి.

భూమి తన చుట్టు తాను భ్రమిస్తూనే, సూర్యుని చుట్టు కూడా తిరుగుతున్నదనే విషయం మనకు తెలుసు. భూమి తన చుట్టు తాను తిరగడానికి 24 గంటల సమయం పట్టడం వల్ల ఈ సమయాన్ని ఒక దినంగా లెక్కిస్తున్నాం. అదే విధంగా సూర్యుని చుట్టు భూమి తిరగడానికి 365 రోజులు పడుతుండడంతో ఆ కాలాన్ని ఒక సంవత్సరంగా పరిగణిస్తున్నాం. భూభ్రమణం వల్ల రోజులు మాత్రమే కాకుండా సీజన్స్ కూడా ఏర్పడున్నాయని గమనించాలి. భూభ్రమణ దినం రోజుల విద్యాలయాలు, సైన్స్ మ్యూజియమ్స్ కేంద్రాలుగా విద్యార్థులకు సవిరంగా వివరించడం కొనసాగుతున్నది.

**భూగ్రహ అద్భుత విశేషాలు:** భూమి మీద దాదాపు 70 శాతం వరకు నీరు ఆక్రమించింది. భూగ్రహంపై ఉన్న నీటిలో 97 శాతం లవణ జలము ఉండగా, కేవలం 3 శాతం వరకు మాత్రమే మంచి నీరు లభిస్తున్నది. భూమిలో అధిక శాతం ఇనుము, ఆక్సీజన్, సిలికాన్ మూలకాలకు సంబంధించిన ఖనిజాలు ఉన్నాయి. భూమి లోపల ఉన్న ద్రవ రూప ఇనుప ఖనిజాల వల్ల భూమికి ఆకర్షణ శక్తి జనించిందని, లేనిచో భూమి ఉపరితలంపై జీవకోటి మనుగడ అసాధ్యం అయ్యేది. భూమి ఏర్పడి దాదాపు 4.5 బిలియన్ సంవత్సరాలు అయిఉండవచ్చని అంచనా వేశారు. సూర్యమండలంలోని భూగ్రహంపై మాత్రమే ప్రాణుల మనుగడకు అనువైన వాతావరణం ఉందని తెలుసుకోవాలి. భూగ్రహం చుట్టు సహజ ఉపగ్రహం చంద్రుడు తిరుతున్న విషయం కూడా మనకు విధితమే.

అంతరిక్షం ఓ అద్భుతాల వేదిక. అనంత అంతరిక్షంలో లెక్కలేనన్ని నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు, ఇతరములు అనేకం ఉన్నాయి. అంతరిక్షం అంతుచూడడం మనిషికి అసాధ్యమే. అంతరిక్ష పరిశోధనలకు అంకితభావంతో జీవితాలను అర్పిస్తున్న ఆస్ట్రానమర్స్, ఆస్ట్రోనాట్స్, అంతరిక్ష శాస్త్రజ్ఞులకు మనం కృతజ్ఞతలు తెలియజేద్దాం, భూమిని ఒక అద్భుత నివాసయోగ్య గ్రహంగా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# బిజినెస్

## భారత స్టాక్ మార్కెట్ ఒక్కరోజులో భారీ నష్టాలతో ముగిశాయి

**భారత స్టాక్ సూచీలు ఒక్కరోజులో భారీ నష్టాలు, మదుపర్ల సంపద తగ్గింది-అమెరికా ఆంక్షలు, విదేశీ అమ్మకాలు మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేశాయి**



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలపై పెరిగిన సందిగ్ధత నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అమెరికా అధ్యక్షుడు రష్యాపై ఆంక్షలు విధించేందుకు తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం ఇవ్వడం, భారత్, చైనా వంటి దేశాలపై అధిక శాతం సుంకాలు విధించబడే అవకాశాన్ని కలిగించడం, మదుపర్లలో ఆందోళన కలిగించింది. భౌగోళిక ఉద్రిక్తలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయి.

సెన్సెక్స్ రోజు మొత్తం నష్టాల్లోనే కొనసాగింది. ఉదయం 84,778.02 వద్ద ప్రారంభమైన సూచీ ఇంట్రాడేలో కనిష్టంగా 84,110.10కు తగ్గింది. చివరకి 780.18 పాయింట్ల నష్టంతో 84,180.96 వద్ద ముగిసింది.

నిఫ్టీ 25,876.85 వద్ద స్థిరపడింది. ఈ ఒక్కరోజులో మదుపర్ల సంపద సుమారు 8 లక్షల కోట్ల రూపాయలుగా తగ్గింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ 480 లక్షల కోట్ల నుంచి 472 లక్షల కోట్లకు దిగింది. విదేశీ మదుపర్ల భారీగా ఈక్విటీ షేర్లను అమ్మడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ నెలలో ఇప్పటికే సుమారు 5,760 కోట్ల విలువైన షేర్లు విక్రయించబడినట్లు నమోదయింది. దీంతో దేశీయ మార్కెట్‌లో లిక్విడిటీ తగ్గింది, అమ్మకాల ఒత్తిడి పెరిగింది.

అంతర్జాతీయ మార్కెట్ల నుండి వచ్చిన సంకేతాలు కూడా భారత మార్కెట్‌పై ప్రతికూలంగా ప్రభావం చూపాయి.

అంతర్జాతీయంగా కూడా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియాలో జపాన్ నిక్కీ, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి.

అమెరికా మార్కెట్లలో కూడా ఫ్యూచర్స్ నష్టాలు కొనసాగాయి. బ్రెంట్ క్రూడ్ 60.35 డాలర్ల వద్ద ట్రేడవుతూ, బంగారం 4,426.90 డాలర్ల వద్ద కొనసాగింది. రూపాయి మారకం విలువ 89.95 వద్ద ఉంది. ఈ పరిస్థితుల్లో భారత స్టాక్ మార్కెట్‌ను ఒత్తిడికి లోన పెంపుదు చేసినట్లు పేర్కొనవచ్చు.

దేశీయ ఫైనాన్షియల్ సంస్థలు, బ్యాంకులు, పెద్ద కంపెనీలు ఈ అమ్మకాల ఒత్తిడికి ఎదుర్కొన్నాల్సి వచ్చింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. చిన్న, మధ్య తరహా మదుపర్లు ఈ పరిస్థితుల్లో ఎక్కువ నష్టాలు భరించాల్సి వచ్చింది. ఇలాంటి వేళల్లో మదుపర్లు ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం, మార్కెట్ పరిస్థితులు మరింత అస్థిరంగా మార్పడం సహజం.

ప్రస్తుత పరిస్థితులు దీర్ఘకాలంలో ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మదుపర్లు జాగ్రత్తగా పెట్టుబడులు చేయడం, పోటెన్షియల్ రిస్క్‌లను గణనలోకి తీసుకోవడం అవసరం. భారత మార్కెట్ త్వరలో స్థిరమవుతుందా అనే అనిశ్చితి మదుపర్లలో ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ పరిస్థితులు, వాణిజ్య విధానాలు, భౌగోళిక ఉద్రిక్తత పరిష్కారం ఆధారంగా మార్కెట్ సూచీలు పునరుద్ధరించబడే అవకాశం ఉంది.

## సుజుకి మోటార్ ఇండియా ఘన మైలురాయి సాధన




సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తన భారత తయారీ ప్రయాణంలో ఇరవై సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురుగ్రామ్ కర్మాగారంలో కోటి వాహనాల ఉత్పత్తి ఘనతను సాధించింది. రెండు వేల ఆరు సంవత్సరంలో ప్రారంభమైన సంస్థ, రెండు వేల ఇరవై నాటికి యాభై లక్షల వాహనాలు తయారు చేయగా, తదుపరి ఆరు సంవత్సరాల్లో మరో యాభై లక్షలు ఉత్పత్తి చేసి వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ మైలురాయిని సుజుకి యాక్సెస్ రైడ్ కనెక్ట్ ఎడిషన్ ప్రతినిధ్యం వహించింది. యాక్సెస్ ఒక వంద ఇరవై అయిదు సీసీ స్కూటర్ విభాగానికి దిశానిర్దేశం చేయగా, జిక్సర్, బర్గ్‌మాన్, అవెనిస్, వి స్ట్రోమ్, హయబూసా వంటి మోడళ్లు సంస్థ బలాన్ని పెంచాయి. అరవైకి పైగా దేశాలకు ఎగుమతులు, దేశవ్యాప్తంగా వెయ్యి రెండువందలకుపైగా సేవా కేంద్రాలు, పర్యావరణహిత ఇంధన మరియు విద్యుత్ వాహనాల దిశగా అడుగులు, ఖర్కోడాలో కొత్త కర్మాగారంతో భవిష్యత్ విస్తరణకు సుజుకి ఇండియా సిద్ధమవుతోంది.

## ఫోన్‌పే దశాబ్ద ప్రస్థానం భారత్‌కు గర్వకారణం

భారత ఆర్థిక సాంకేతిక రంగంలో ఫోన్‌పే పదేళ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని కోట్లాది మందికి ఆర్థిక సేవలను సులభంగా అందించిన సంస్థగా నిలిచింది. రెండు వేల ఇరవై ఐదు నాటికి ఆరు వందల మిలియన్లకు పైగా వినియోగదారులను చేరుకొని డిజిటల్ లావాదేవీల్లో కీలక పాత్ర పోషించింది. భద్రతతో కూడిన లావాదేవీల కోసం కొత్త రక్షణ వ్యవస్థలు, విశ్వసనీయ వ్యక్తుల ద్వారా చెల్లింపుల సౌకర్యం, చిన్న వ్యాపారాలకు దేశీయంగా తయారైన పరికరాలు, సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు రుణ ప్రాప్యత వంటి పథకాలతో ఆర్థిక సమావేశాన్ని బలోపేతం చేసింది. గృహ బీమా, ఆరోగ్య బీమా, పెట్టుబడి మరియు రుణ సదుపాయాలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చి, చెల్లింపుల అనువర్తనంగా మొదలై సంపూర్ణ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశంలోనే కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రతి పౌరుడికి ఆర్థిక భద్రత, పెట్టుబడి మరియు రుణ హక్కులుగా మారే దిశగా ఫోన్‌పే తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

## నోవావాచ్ స్మార్ట్‌వేర్ విప్లవానికి ఆరంభం




సాంకేతికతతో పాటు శైలిని మేళవిస్తూ ఐ ప్లస్ సంస్థ నోవావాచ్ పేరుతో కొత్త స్మార్ట్ గడియారల శ్రేణిని విడుదల చేసింది. రెండు వేల ఇరవై ఆరు మొదటి త్రైమాసికంలో విడుదల కానున్న ఈ శ్రేణి ఆరోగ్య పర్యవేక్షణకు యాక్టివ్, గడియారంతోనే శ్రవణ పరికరాలు కలిగిన వేర్‌బడ్స్, పిల్లల భద్రతకు భౌగోళిక పరిమితి గల నాలుగు జీ గడియారం, అలాగే తిప్పగల కెమెరాతో ప్రత్యేకతను చాటే గడియారం ఉన్నాయి. ప్రతి వయస్సు మరియు అవసరానికి సరిపోయేలా రూపకల్పన చేసిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యం, కుటుంబ భద్రత, వ్యక్తిగత అభిరుచిని సమతుల్యంగా కలుపుతాయి. ధరించదగిన సహజంగా ఉండే రూపం, రోజువారీ జీవితంలో ఉపయోగకరమైన లక్షణాలతో నోవావాచ్ ద్వారా ఐ ప్లస్ భద్రత, శైలి, సౌకర్యాన్ని మరింత సులభంగా ప్రజలకు చేరువ చేస్తోంది.

## ఒబెన్ ఎలక్ట్రిక్ విజయగాథకు జాతీయ గుర్తింపు




భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న విద్యుత్ మోటార్‌సైకిల్ తయారీ సంస్థ ఒబెన్ ఎలక్ట్రిక్, జీ టీవీ స్టార్టప్ కార్యక్రమంలో తొలి విజయగాథగా ఎంపికై విశేష గుర్తింపును పొందింది. చిన్న గ్యారేజ్ నుంచి ప్రారంభమైన ఈ సంస్థ, మహిళల నేతృత్వంలోని వ్యవస్థాపక బృందం కృషితో పరిశోధన ఆధారిత సాంకేతికత, స్వదేశీ తయారీ సామర్థ్యంతో దేశవ్యాప్తంగా విస్తరించింది. సురక్షితమైన మరియు దీర్ఘకాలిక బ్యాటరీ సాంకేతికతను స్వయంగా అభివృద్ధి చేసి, బెంగళూరులోని కర్మాగారంలోనే కీలక భాగాలను తయారు చేస్తూ నాణ్యతపై సంపూర్ణ నియంత్రణ సాధించింది. పెట్టుబడిదారుల విశ్వాసం, వందలాది పోరుమాలు, నిరంతర ఆవిష్కరణలతో ఒబెన్ ఎలక్ట్రిక్ భారత విద్యుత్ వాహన రంగంలో భవిష్యత్తును కొత్త దిశలో మలుస్తోంది.

## పోకో కొత్త ఫోన్ వినోద అనుభవం




భారతదేశంలో పోకో ఎం ఎనిమిది ఐదు జీ స్మార్ట్ ఫోన్ విడుదలై, ఆకర్షణీయమైన వంకర అమోలెడ్ తెర, తేలికైన సన్నని రూపకల్పన, బలమైన నిర్మాణంతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. రోజంతా వినోదం, ఆటలు, సామాజిక మాధ్యమాలు, పని అవసరాలకు సరిపడేలా రూపొందించిన ఈ ఫోన్‌లో వేగవంతమైన పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీ సామర్థ్యం, వేగమైన ఛార్జింగ్ సౌకర్యం ఉన్నాయి. దుమ్ము మరియు నీటి నిరోధకతతో పాటు కఠిన పరిస్థితులను తట్టుకునే బలమైన ధృవీకరణ పొందిన ఈ పరికరం, స్పష్టమైన ధ్వని అనుభవం మరియు నాణ్యమైన కెమెరాలతో రోజువారీ క్షణాలను సులభంగా భద్రపరుస్తుంది. సరసమైన ధరలో ఆధునిక సాంకేతికతను అందిస్తూ, భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఈ ఫోన్ రూపొందిద్దుకుంది.

## గ్రామీణ వ్యాపారాభివృద్ధికి క్రెస్ట్ కొత్త దిశ




భారత గ్రామీణ మరియు అర్ధపట్టణ వ్యాపార వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక అడుగుగా నిజామాబాద్‌లో కస్తల్ రేఖ్ గ్రామీణ వ్యాపార మరియు ఆరంభ కేంద్రాన్ని ప్రారంభించారు. ఉత్తర తెలంగాణ ఆర్థిక మార్పు లక్ష్యంగా ఏర్పాటైన ఈ కేంద్రం, విద్యార్థులు మరియు తొలి తరం వ్యాపారవేత్తలకు శిక్షణ, మార్గదర్శనం, పెట్టుబడి అవకాశాలు అందించనుంది. ఆలోచన నుంచి అమలువరకు ప్రయాణాన్ని సులభతరం చేసే సహకార కార్యాలయాలు, తయారీ ప్రయోగశాలలు, ప్రదర్శన వేదికలతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంది. గ్రామీణ భారతంలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, సాంకేతికత ఆధారంగా ఆదాయం మరియు ఉద్యోగావకాశాలను పెంచడం ద్వారా దేశవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధికి దోహదపడే లక్ష్యంతో క్రెస్ట్ ముందుకు సాగుతోంది.

## కోకా-కోలా లైవ్ కన్సర్ట్‌లో మురికి నిర్వహణ ప్రక్రియలు

**కోకా-కోలా లైవ్‌లో ఎమ్యెడాన్స్ నిర్మాణాత్మక వ్యర్థాల వ్యవస్థలు**




న్యూఢిల్లీ, గువాహటి: కోకా-కోలా ఇండియా కోక్ స్టూడియో భారత్ లైవ్ కచేరీల్లో మురికి సేకరణ, రీసైక్లింగ్ పద్ధతులను అనుసరిస్తుంది. ఎమెడాన్స్‌తో కార్యక్రమం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఉన్న సంస్కృతిక కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం, మడి పదార్థాల సేకరణ, వర్గీకరణ మరియు రీసైక్లింగ్ పద్ధతులని ప్రదర్శించడం లక్ష్యం. ఈ కార్యక్రమం ప్రేక్షకులలో, వేదికపై మరియు వినియోగ ప్రాంతాల్లో నిర్వాహకులకు స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తుంది.

ప్రతి వేదికలో ఎమ్యెడాన్స్ స్టేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి, తాత్కాలిక పదార్థాల సేకరణ కేంద్రాలు మరియు స్వచ్ఛంగా గుర్తించిన సేకరణ పాయింట్లు ఉన్నాయి. శిక్షణ పొందిన వాలంటీర్లు సమూచితమైన వర్గీకరణలో సహాయం చేస్తారు, ప్రేక్షకులను మార్గనిర్దేశం చేస్తారు, మురికి అనుమతి పొందిన రికవరీ మార్గాలలోకి ప్రవేశపెట్టడానికి సహకరిస్తారు.

ఈ విధానం కచేరీ తర్వాత మురికి సమర్థవంతమైన రీసైక్లింగ్‌కు దోహదం చేస్తుంది.

కోకా-కోలా ఇండియా ఈ ప్రయత్నాల ద్వారా అభిమానులు, వ్యాపారులు మరియు స్థానిక వేదిక భాగస్వాములలో బాధ్యతాయుత సాంప్రదాయాలను ప్రోత్సహిస్తుంది. కచేరీలలో పానీయ వినియోగ బిందువుల నుంచి పదార్థాలను సేకరించడం ద్వారా, ప్లాస్టిక్ మరియు స్వచ్ఛమైన వ్యర్థాల నిర్వహణ సిస్టమ్‌ను ప్రదర్శించవచ్చు. ఈ విధానం పెద్ద, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పదార్థాల సమర్థవంతమైన పునరుద్ధరణకు మార్గం చూపిస్తుంది.

కోక్ స్టూడియో భారత్ ప్రత్యక్ష ప్రసారం ఈ జనవరి నుంచి న్యూఢిల్లీ మరియు గువాహటి లో ప్రారంభమైంది, ఇందులో ప్రముఖ సంగీతకారులు, ఫోక్ మరియు ఆధునిక సంగీతాలను కలిపి ప్రదర్శిస్తారు. కోకా-కోలా ఇండియా స్థానిక భాగస్వాములు, వాలంటీర్లు మరియు సిటీ సర్వీస్ విభాగాలతో కలిసి నిర్మాణాత్మక వ్యర్థాల పద్ధతులు ను పెద్దపెద్ద సాంస్కృతిక, క్రీడ, కమ్యూనిటీ కార్యక్రమాలలో అనుసరిస్తోంది. ఈ విధానం ద్వారా ప్రేక్షకులలో మరింత మైండ్‌ఫుల్ వ్యర్థాల పారవేయడం అనుభవం ఏర్పడుతుంది.

## హ్యుందాయి ఇండియా తమిళనాడు రాష్ట్ర స్థాయి భద్రతా అవార్డు

**హ్యుందాయి ఇండియా భద్రతా అవార్డు పొందింది-శ్రీపెరుంబుదూర్ ఫ్యాక్టరీ భద్రతా ప్రమాణాలు గౌరవించబడ్డాయి**



చెన్నై: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ యొక్క శ్రీపెరుంబుదూర్ ఫ్యాక్టరీకి తమిళనాడు ప్రభుత్వం, ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ హెల్త్ డైరెక్టరేట్ ద్వారా రాష్ట్ర స్థాయి భద్రతా అవార్డుప్రదానించింది. ఈ అవార్డు 2022 సంవత్సరానికి చెందినది, ఫ్యాక్టరీలో కొనసాగుతున్న భద్రతా ప్రాముఖ్యత మరియు ఉద్యోగుల బలిసితతలను గుర్తించే విధానాల పట్ల గుర్తింపు. మంత్రివర్గ ప్రతినిధులు మరియు ఇండస్ట్రియల్ సేఫ్టీ డైరెక్టర్ చేత అవార్డు అందజేయబడింది.

హ్యుందాయి భద్రతా సాంస్కృతికంపై మూడు దశాబ్దాలుగా కట్టుబడి ఉంది. ఫ్యాక్టరీలో భద్రతా ప్రచారాలు, కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థలు, నిరంతర మెరుగుదల కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఈ విధానం పని చేసే ప్రతీ ఉద్యోగి భద్రతా ప్రమాణాలను పాటించేలా నిర్ధారిస్తుంది. ఫ్యాక్టరీ లోపల గణనీయంగా సంఘటనలు తగ్గడం, సక్రమమైన రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు దీన్ని సూచిస్తున్నాయి.

హ్యుందాయి ప్రతినిధులు ఈ అవార్డు వారి భద్రతా విధానాల బలాన్ని గుర్తించడం, భవిష్యత్తులో భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ప్రేరణగా పనిచేస్తుందని తెలిపారు. భద్రతా కార్యక్రమాలు కంపెనీ వ్యూహంలో మంగళకరమైనది, ఇది ఏ స్థాయిలోనైనా పని చేసే ప్రతీ వ్యక్తి కోసం భద్రత, రక్షిత వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా ఉంచుకుంది. రాష్ట్ర భద్రతా అవార్డులు వివిధ పరిశ్రమలలో అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తిస్తాయి. హ్యుందాయ్ ఫ్యాక్టరీలో పాటించే ప్రాక్టీసులు, భద్రతలు మరియు ప్రోత్సాహక విధానాలు ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయి. దీని ద్వారా ఉద్యోగుల భద్రతా సాంస్కృతికం మరింత బలపడుతుంది.

## అనంతపురంలో రామ్‌రాజ్ కాటన్ కొత్త షోరూం ప్రారంభం

**ధోతీలు, షర్టులు, బనియన్స్ కొత్త కలెక్షన్ అందుబాటులో**



అనంతపురం, ఆంధ్రప్రదేశ్‌లో రామ్‌రాజ్ కాటన్ కంపెనీ కొత్త షోరూం ప్రారంభమైంది. "ఫర్ ది రిస్పెక్టెడ్ టీరితో" అనే నినాదంతో రామ్‌రాజ్ ఉత్పత్తులు సౌందర్యం, ఆత్మగౌరవం, సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి. షర్టులు, ధోతీలు మరియు బనియన్స్ మృదువైన కాటన్‌తో రూపొందించబడ్డాయి, ఇవి దక్షిణ భారతదేశంలో మాత్రమే కాకుండా ఉత్తర ప్రాంతాల్లో మరియు విదేశాలలో కూడా అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. రామ్‌రాజ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా www.ramrajcotton.in లో కూడా అమ్మకాలు కొనసాగుతోంది, ఇది శ్రీలంక, సింగపూర్, మలేషియా వంటి దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది.

శ్రీ కె.ఆర్. నగరాజన్, ఫౌండర్ & చైర్మన్, పరిశ్రమ ప్రారంభోత్సవంలో సభకు స్వాగతం పలికారు. రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులు ప్రత్యేక శ్రద్ధతో రూపొందించబడిన మృదువైన కాటన్ ఫ్యాబ్రిక్‌లతో తయారవుతాయి. ధోతీలు, షర్టులు, బనియన్స్, ఇంటర్నేర్‌లతో పాటు యువత, పిల్లల కోసం ప్రత్యేక కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ధోతీ రేంజ్‌లో ఫ్యాన్సీ బోర్డర్, సెంట్స్-గార్డ్, పరిమితం, సుభ్ర ముహూర్త ధోతీలు, ఎంబ్రాయిడరీ, మయిలోకన్ మరియు పంచకచ్చ వంటి ప్రత్యేక రకాలు ఉన్నాయి.

రామ్‌రాజ్ కాటన్ యొక్క వ్యాపారం ప్రతి సంవత్సరం 25% కంటే ఎక్కువగా పెరుగుతోంది. "క్వాలిటీ విశాల్ కంఫ్టోజెబుల్ అనే మంత్రంతో కంపెనీ సాంప్రదాయ మరియు ఆధునిక ధోతీలను, షర్టులను, ఇతర వస్త్రులను ఉత్పత్తి చేస్తోంది. కొత్త ఇనోవేటివ్ ఉత్పత్తులు, యువత కోసం ప్రత్యేక కలెక్షన్ మరియు అవిష్కరణలు రామ్‌రాజ్ బ్రాండ్ విజయానికి కీలకం. షోరూమ్‌లో ఎయిర్-కండిషన్డ్ విభాగాలు, వైడ్ కలెక్షన్ ప్రత్యేకతతో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. రామ్‌రాజ్ షోరూమ్‌లు దక్షిణ భారతంలోని ప్రధాన నగరాలు, ఎయిర్‌పోర్ట్‌లలో విస్తరిస్తున్నాయి. అన్ని వయసుల వారికి ధోతీలు, షర్టులు, బనియన్స్, ఇంటర్నేర్లను అందించే రామ్‌రాజ్ ఉత్పత్తులు సాంప్రదాయాన్ని, ఆధునికతను మరియు ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వినియోగదారులందరికీ రామ్‌రాజ్ కాటన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

## తెలంగాణ ఎ.యు. బ్యాంక్ లో ప్రత్యేక సంక్రాంతి ఆఫర్లు

హైదరాబాద్: భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తెలంగాణలో సంక్రాంతి పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా కుటుంబాలకు ఆనందాన్ని మరియు పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచేలా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, ప్రయాణాలు, భోజనం, ఆభరణాలు, వినోదం వంటి విభాగాల్లో ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోంది. ఈ ఆఫర్లు తెలంగాణ కస్టమర్లకు పండుగ షాపింగ్ మరియు లైఫ్‌స్టైల్ అవసరాలను తక్కువ ఖర్చుతో పూర్తి చేసేలా రూపొందించబడ్డాయి. ఫ్యాషన్ మరియు గ్రోసరీస్ లో ప్రత్యేక తగ్గింపులు, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ద్వారా ₹111 వరకు తగ్గింపు, ఫ్లిప్‌కార్ట్ మరియు ఆర్డర్‌లో ప్రత్యేక తగ్గింపు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ లో క్రోమా, మొబైల్స్, ఇతర గ్యాడ్జెట్లు గరిష్టంగా ₹10,000 వరకు తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. ప్రయాణాల కోసం ఈజ్ మై ట్రిప్, మేక్ మై ట్రిప్, అబిబస్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో, యాత్రా మరియు అభిబస్ బస్ బుకింగ్స్ పై ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయి. డైనింగ్ మరియు వినోదం కోసం జొమాటో, స్విగ్గీ, బుక్ మై షో ద్వారా ఆఫర్లు, 50% వరకు తగ్గింపు అందుబాటులో ఉన్నాయి. ఆభరణాల కొనుగోళ్లకు కళ్యాణ్ జ్యువెలర్స్, జోయా వంటి ప్రత్యేక తగ్గింపులు కూడా లభిస్తున్నాయి. ఈ ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే ఉంటాయి మరియు ఎంపిక చేసిన ఎ.యు. క్రెడిట్, డెబిట్ కార్డులపై వర్తిస్తాయి. ఎ.యు. బ్యాంక్ ఈ సంక్రాంతి వేడుకలలో కుటుంబాలు పండుగ ఆనందాన్ని పెంచుతూ, కస్టమర్లతో లోతైన సంబంధాలను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నది.

## సామ్‌సంగ్ పరిచయం చేసింది 130 అంగుళాల మైక్రో టీవీ



సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సిఇఎస్ 2026లో ప్రపంచంలోనే అతి పెద్ద 130 అంగుళాల మైక్రో ఆర్‌జీబీ (ఆర్95హెచ్ మోడల్) ను పరిచయం చేసింది. ఈ మోడల్ అత్యాధునిక చిత్ర నాణ్యతతో ఉత్కృష్టమైన ప్రీమియం డిస్ప్లేకు కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తుంది. కంపెనీ తన దశాబ్దాల పూర్తిగా, సాంకేతిక నైపుణ్యం మరియు కళారూపకల్పన కలయిక ద్వారా ఈ టీవీని ప్రత్యేకంగా రూపొందించిందని హన్ బీ, సామ్‌సంగ్ విజువల్ డిస్ప్లే బిజినెస్ ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చెప్పారు.

మైక్రో ఆర్‌జీబీ యొక్క 130 అంగుళాల భారీ స్క్రీన్, ఆధునిక రంగు సాంకేతికత మరియు ఆకర్షణీయమైన రూపకల్పన గదిని విస్తరించే విండోలా అనిపిస్తుంది. 2013లో పరిచయమైన "టైమ్‌లెస్ గ్యాలరీ" రూపకల్పన ఆధారంగా రూపొందించబడిన ఫ్రేమ్, స్క్రీన్‌ను గాలిలాడుక్కోరీలో తేలియాడుతున్నట్లు చూపిస్తూ గదికి కళాత్మక కేంద్రబిందువుగా మారుస్తుంది. ఫ్రేమ్‌లోనే సమతుల్యమైన ఆడియోను అందించడం ద్వారా చిత్ర-ధ్వని అనుభవం సహజంగా అనిపిస్తుంది.

చిత్ర నాణ్యత కోసం మైక్రో ఆర్‌జీబీ సాంకేతికతలోని మైక్రో ఆర్‌జీబీ ఏఐ ఇంజిన్ ప్రో, కలర్ బూస్టర్ ప్రో, హెచ్‌డిఆర్ ప్రో ఉపయోగించబడే ఏఐ శక్తితో రంగులను, కాంతి మరియు కాంట్రాస్ట్ ను మెరుగుపరుస్తుంది. మైక్రో ఆర్‌జీబీ ప్రెసిషన్ కలర్ 100 తో బిటి.2020 విస్తృత రంగు రంగులు 100 శాతం అందించడం, వివిధ సర్టిఫికేషన్ ద్వారా నిజమైన రంగులను చూపించడం, గ్లేర్ ఫ్రీ టెక్నాలజీతో ప్రతిబింబాలను తగ్గించడం వంటి ఫీచర్లు చిత్ర ప్రామాణికతను పెంచుతాయి. మోడల్ హెచ్‌డిఆర్10ం అడ్వాన్స్‌డ్ మరియు ఎక్లిప్సా ఆడియో ఫీచర్లను మద్దతు ఇస్తుంది. విజన్ ఏఐ కంపానియన్ ద్వారా వినియోగదారుల సంభాషణాత్మక శోధన, ఏఐ ఫీచర్లు, ప్రో ఫుట్‌బాల్ మోడ్, ఏఐ సౌండ్ కంట్రోలర్, లైవ్ ట్రాన్స్‌లేట్, జనరేటివ్ వాల్‌పేపర్, మైక్రోసాఫ్ట్ కోపైలట్ వంటి సౌకర్యాలను పొందవచ్చు. సిఇఎస్ 2026లో సామ్‌సంగ్ ఎగ్జిబిషన్ జోన్‌లో ఈ విశిష్ట టీవీ ప్రదర్శన కానుంది.

## యువ నైపుణ్యాభివృద్ధికి కొత్త భాగస్వామ్యం ప్రారంభం




తెలంగాణ రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన యువ భారత నైపుణ్య విశ్వవిద్యాలయం, వేగవంతమైన వాణిజ్య రంగంలో ముందున్న సంస్థతో కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఐదు వేలకుపైగా యువతకు సరఫరా గొలుసు, గిడ్డంగి నిర్వహణ, రవాణా సమన్వయం, వినియోగదారుల సేవల వంటి రంగాల్లో ప్రాయోగిక నైపుణ్యాలు అందించనున్నారు. మూడు నెలల శిక్షణతో పాటు క్షేత్ర అనుభవం కల్పించి, ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న పర్యవేక్షకులు మరియు నిర్వాహణ స్థాయి ప్రతిభను తయారు చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. భవిష్యత్ నగరంలో ఏర్పాటు కానున్న శిక్షణ కేంద్రం ద్వారా సిద్ధాంతం మరియు అనుభవం మధ్య అంతరాన్ని తగ్గించి, రాష్ట్ర యువతకు ఆధునిక డిజిటల్ మరియు రవాణా రంగ అవకాశాలను అనుగుణంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రయత్నం కీలకంగా నిలవనుంది.

## డిజిటల్ రూపాయితో హెచ్‌డీఎఫ్‌సీ చెల్లింపుల విస్తరణ

HDFC BANK

భారత రిజర్వ్ బ్యాంక్ ప్రవేశపెట్టిన కేంద్ర బ్యాంకు డిజిటల్ కరెన్సీ అయిన డిజిటల్ రూపాయిని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన స్మార్ట్ గేట్‌వే వ్యాపారి చెల్లింపు వేదికలో సమీకరించింది. దీనివల్ల వ్యాపారులు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా, భద్రతతో కూడిన ప్రత్యక్ష హోమ్ గల డిజిటల్ చెల్లింపులను వినియోగదారులకు అందించగలుగుతున్నారు. వినియోగదారులకు తక్షణమే పూర్తయ్యే, సురక్షితమైన చెల్లింపు అనుభవం లభిస్తుండగా, వ్యాపారులకు మధ్యవర్తుల అవసరం లేకుండా లావాదేవీ పరిష్కారం సాధ్యమవుతోంది. ఇప్పటికే లక్షలాది డిజిటల్ రూపాయి ఖాతాలను నిర్వహిస్తున్న బ్యాంక్, ఈ చర్య ద్వారా నగదు వినియోగం తగ్గిన, సమగ్ర డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వైపు భారతదేశం అడుగులు వేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## ధరల పెరుగుదలతో చిన్న వ్యాపారుల ఆందోళన



దేశవ్యాప్తంగా చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న జీవనోపాధి సమస్యలపై భారత రిటైలర్ సంఘాల సమాఖ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిత్యావసర వినియోగ వస్తువులపై, ముఖ్యంగా చట్టబద్ధమైన పొగాకు ఉత్పత్తులపై అసాధారణంగా పెరిగిన పన్నుల వల్ల ధరలు గణనీయంగా పెరిగి, వినియోగదారులు చట్టబద్ధ మార్కెట్లను వదిలి అక్రమ సరఫరా వైపు మళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. తక్కువ ఆదాయంతో జీవించే సూక్ష్మ వ్యాపారులు ఇప్పటికే కష్టాల బాటలో పరిస్థితుండగా, ఈ ధరల దెబ్బ వారి రోజువారీ ఆదాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొంది. చట్టబద్ధ ఉత్పత్తులు అందుబాటులో లేకపోతే అక్రమ సరఫరా గొలుసు ఒత్తిడికి దారి లోనయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సామాజిక మరియు ఆర్థిక అస్థిరతకు దారి తీస్తుందని సమాఖ్య స్పష్టం చేసింది. అందుకే ప్రభుత్వం పన్ను రేట్లను పునఃపరిశీలించి, ధరల స్థిరత్వాన్ని కాపాడుతూ చిన్న వ్యాపారుల జీవనోపాధిని రక్షించాలని కోరింది.

## ఉద్యోగ అన్వేషణపై నిపుణులలో పెరుగుతున్న అనిశ్చితి

LinkedIn

భారతదేశంలో ఉద్యోగ నిపుణుల్లో మెజారిటీ మంది రెండు వేల ఇరవై ఆరు సంవత్సరానికి ఉద్యోగం పొందేందుకు తాము సిద్ధంగా లేమని భావిస్తున్నారని లింక్డ్ ఇన్ అధ్యయనం వెల్లడించింది. పోటీ పెరగడం, నైపుణ్య లోపాలు, నియామక ప్రక్రియలో కృత్రిమ మేధస్సు వినియోగం పెరగడం వల్ల ఉద్యోగ అన్వేషణ మరింత క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. అన్ని తరాల ఉద్యోగార్థులు తమ దరఖాస్తును ఎలా ప్రత్యేకంగా నిలబెట్టాలనే విషయంలో అయోమయంలో ఉన్నప్పటికీ, ఎక్కువ మంది ఉద్యోగ వెతుకులాటలో కృత్రిమ మేధస్సు సాధనాలను ఉపయోగించాలని యోచిస్తున్నారు. అదే సమయంలో సంస్థలకు సరైన నైపుణ్యం గల ప్రతిభను కనుగొనడం కష్టమవుతున్న నేపథ్యంలో, కొత్త రంగాలు, కొత్త పాత్రల వైపు యువతతో పాటు అనుభవజ్ఞులు కూడా దృష్టి మళ్లిస్తున్నారు. ఈ మారుతున్న ఉద్యోగ విపణిలో అవకాశాలను గుర్తించేందుకు, నైపుణ్యాలను సరైన దిశలో అభివృద్ధి చేసుకోవడానికి లింక్డ్ ఇన్ తన విశ్లేషణలు, సాధనాలు మరియు మార్గదర్శకత్వంతో మద్దతు అందిస్తోంది.

## ఆరుధ హైబ్రిడ్ లాంగ్-షార్ట్ ఫండ్




హైదరాబాదు లోని బంధన్ మ్యూచువల్ ఫండ్ ద్వారా ఆరుధ ఎస్ఐఎఫ్ తన మొదటి ఎస్ఐఎఫ్ వ్యూహం, ఆరుధ హైబ్రిడ్ లాంగ్-షార్ట్ ఫండ్ ను ప్రారంభించింది. ఈ ఫండ్ అధిక-నాణ్యత డెట్ మరియు ఈక్విటీ హెడ్జ్ చేయబడింది మార్కెట్-న్యూట్రల్ ఈక్విటీ స్థానాలను కలపడం ద్వారా పెట్టుబడిదారులకు స్థిరమైన, రిస్క్-నియంత్రిత మరియు పన్ను సామర్థ్యం ఉన్న రాబడులను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వ్యూహం మొత్తం పెట్టుబడిలో 35% నుండి 65% వరకు డెట్ మరియు ఈక్విటీకి కేటాయిస్తుంది, డెట్ 1–4 సంవత్సరాల వ్యవధిలో ఏఏఏ/సార్వభౌమ రేటింగ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లో పెట్టబడుతుంది, ఈక్విటీ భాగం మార్కెట్-న్యూట్రల్ వ్యూహంతో ఆర్బిట్రేజ్ అవకాశాలను ఉపయోగించి తక్కువ-రిస్క్ రాబడిని అందిస్తుంది.

## హైదరాబాదు వెల్‌నెస్ ఫేర్ ప్రారంభం




హైదరాబాదులో ఫుడ్‌స్టోరీస్, ముదిత ట్రైబ్ తో కలిసి 9వ 11 జనవరి 2026 వరకు మూడు రోజుల వెల్‌నెస్ ఫేర్ నిర్వహిస్తోంది. ఈ ఫేర్ ఆహారం, శరీరచలనం, శ్వాస, సౌందర్యం, మరియు సంభాషణల ద్వారా ఆరోగ్యకర జీవన విధానాలను ప్రోత్సహిస్తుంది. హైదరాబాదు నిపుణులు, స్థాపకులు, మరియు వర్క్‌షాప్ లతో గట్ హెల్త్, యోగా, క్రియేటివ్ ఆర్ట్స్, బ్యూటీ రిటువల్స్, ఫంక్షనల్ న్యూట్రిషన్ మరియు మెంటల్ హెల్త్ వంటి అంశాలను అనుభవపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. వేదికలో పౌజెరినేవారు స్వీయ-ఆరంభం, సానుకూల జీవన అలవాట్లను స్వయంగా నేర్చుకోవడానికి, ఆలోచించడానికి, మరియు ప్రతిదిన జీవితంలో అమలు చేసేందుకు అవకాశాన్ని పొందుతారు.

## నికాన్ జెడ్ లెన్స్ విడుదల



నికాన్ ఇండియా కంపెనీ తాజాగా నిక్కోర్ జెడ్ 24–105మిమీ ఎఫ్/4–7.1 స్టాండర్డ్ జూమ్ లెన్స్‌ను విడుదల చేసింది. ఈ లెన్స్ ఫుల్-ఫ్రేమ్ క్షేత్రాలుగా పనిచేసే మిర్రర్‌లెస్ కెమెరాలకు అనుకూలంగా రూపొందించబడింది. 24 నుండి 105 మిల్లీమీటర్ల ఫోకల్ లెంగ్త్ పరిధి విస్తృతంగా, ఛాయాచిత్రాలు, దూరపు వస్తువులు, వ్యక్తుల ఫోటోలు వంటి వివిధ దృశ్యాలను అందంగా చిత్రీకరించేందుకు సౌకర్యం కల్పిస్తుంది. 350 గ్రాముల తేలికపాటి డిజైన్ దీన్ని సులభంగా వహించడానికి, పొడిగిన షూటింగ్‌లలో కూడా సయం చేసేలా చేస్తుంది. 0.2 మీటర్ల నుండి 0.28 మీటర్ల వరకు చిన్న ఫోకస్ దూరంతో సన్నిహిత దృశ్యాలను బోకేతో,0.5 ఎక్స్ పునరుత్పత్తి నిష్పత్తితో చిత్రీకరించవచ్చు. స్టెప్పింగ్ మోటార్ వ్యవస్థతో వేగవంతమైన మరియు నిశ్శబ్ద ఆటోఫోకస్, వీడియో షూటింగ్‌లో సౌకర్యం కల్పిస్తుంది. హై-రెజ్ జూమ్ ఫీచర్ ద్వారా ఫోకల్ లెంగ్త్‌ను 210మిమీ వరకు విస్తరించవచ్చు. నియంత్రణ రింగ్ ద్వారా ఫోకస్, అపెర్చర్, ఎక్స్‌పోజర్ కాంపెన్సేషన్ లేదా ఐఎస్ఓ నియంత్రణ సౌకర్యంగా చేయవచ్చు. దుమ్ము మరియు తుషారం నిరోధకతతో రూపొందించబడిన ఈ లెన్స్ 2026 జనవరి మధ్య నుండి భారతదేశంలోని నికాన్ అవుట్లెట్లలో ₹49,995/- ధరతో లభిస్తుంది.

# నీచంగా వ్యవహరిస్తున్న హెూం మంత్రి షా



● ఐప్యాక్ ఆఫీసుల్లో ఈడీ దాడులపై మమతా ఫైర్ ● ఈడీ దాడులు జరుగుతుండగా ఐప్యాక్ చీఫ్ ఇంటికి చేరుకున్న మమతా బెనర్జీ

కోల్కతా : మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా కోల్కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఆ సంస్థ సహవ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో కూడా సోదాలు చేస్తోంది. ప్రతీక్ జైన్ తృణముల్ కాంగ్రెస్ ఐటీ సెల్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. అటు ఈడీ దాడులను నిరసిస్తూ బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లారు. ఫేక్ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణంలో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు.

**బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా?**

అయితే,రాజకీయ కుట్రలో భాగంగానే తనిఖీలు చేస్తున్నారని మమత దుయ్యబట్టారు. తమ పార్టీకి చెందిన హార్డిస్క్, అభ్యర్థుల జాబితా, సంస్థాగత డేటాను ఈడీ అధికారులు సీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మమత ఆరోపించారు. ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ దాడులను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఆమె అభివర్ణించారు. తమ పార్టీకి చెందిన వ్యూహాలను తెలుసుకునేందుకే ఈడీ సోదాలు జరుపుతోందని అన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన నివేదికలను సేకరించడమే ఈడీ పనా అని మమత ప్రశ్నించారు. దేశాన్ని రక్షంచాల్సిన హెూంమంత్రి నీచంగా వ్యవహరిస్తున్నారని అమిత్ షాను ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు సర్ పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తూ మరోపక్క తమ పార్టీకి చెందిన సమాచారాన్ని దొంగలిస్తున్నారని మమత ఆరోపించారు."అసలు ఇక్కడ ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఐ ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్కు కాల్ చేశాను. కానీ అక్కడ ఎవరూ ఫోన్ ఎత్తడం లేదు. ఆ తర్వాతే ఈడీ సోదాలు చేస్తుందని, ఫోన్లు తీసుకుందని నాకు తెలిసింది. మీ హెూం మంత్రి అమిత్ షాను నియంత్రణలో పెట్టండి. ఒకవేళ మీరు మాతో పోటీపడలేమంటే మరి ఎందుకు బంగాల్కు వస్తున్నారు? ప్రజాస్వామ్య పద్ధతిలో మమ్మల్ని ఓడించండి. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి మా పత్రాలు, వ్యూహాలు, ఓటర్ల డేటాను దొంగిలించాలని చూస్తున్నారు. ఇవన్నీ చేయడం వల్ల మీరు గెలుచుకునే సీట్ల సంఖ్య సున్నాకు చేరుతుంది. ఈ సోదాలు రాజ్యాంగవిరుద్ధం. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ తనిఖీలు చేస్తున్నారు. మా పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారు. ఇదేనా ఈడీ పని? బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా? ఎన్నికల్లో గెలిచేందుకు సర్ పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తున్నారు. మరోవైపు టీఎంసీ పార్టీ హార్డిస్కు తీసుకునేందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారు." అని ముఖ్యమంత్రి ఎమమతా బెనర్జీ, వ్యాఖ్యానించారు.

ప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బీజేపీ విమర్శలు : మరోవైపు ఈడీ దాడులు జరుగుతుండగా ప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బంగాల్ ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దర్యాప్తులో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని విమర్శించారు. ఇలాంటి ప్రవర్తన అనైతికం అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి.

టీఎంసీతో కలిసి పనిచేస్తున్న ఐప్యాక్ : ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడైన ప్రతీక్ జైన్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగానికి హెడ్గానూ ఉన్నారు. 2019 లోక్సభ ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. అయితే, మరికొన్ని నెలల్లో బంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

# శాంతిని కోరుకోవడం రాజద్రోహమా




● భారత్- పాకిస్థాన్ యుద్ధం వద్దనుకోవటం నేరమా? ● రాజద్రోహం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఓ యువకుడి కేసు విచారణ ● షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు

న్యూఢిల్లీ : రాజద్రోహం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఓ యువకుడికి హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. భారత్- పాకిస్థాన్ యుద్ధ సమయంలో పాక్ జాతీయుడితో మాట్లాడుతూ అభ్యంతకర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై రాజద్రోహం కేసు నమోదైంది. రెండు దేశాల మధ్య శాంతిని కోరుకోవడం రాజద్రోహం కిందకు రాదని తీర్పు సమయంలో హైకోర్టు వ్యాఖ్యానించింది."భారత్- పాక్ యుద్ధంపై విమర్శలు చేస్తూ ఒకరితో మాట్లాడుతున్న ఫొటోలు, వీడియోలతో కూడిన పెన్ డ్రైవ్ను ప్రాథమిక సాక్యాలుగా అందించారు. మతంతో సంబంధం లేకుండా ప్రజలందరూ కలిసి ఉండాలని, యుద్ధాలతో ఎలాంటి ఉపయోగం లేదని వారు అన్నారు. ఇరు దేశాల మధ్య శత్రుత్వాలను అంతం చేసి, శాంతిని పునరుద్ధరించాలనే కోరిక దేశద్రోహం ఎలా అవుతుందో అర్థం చేసుకోవడం కష్టం. అతడి పోస్ట్ అశాంతి వాతావరణాన్ని సృష్టించలేదు. అందువల్ల వాటిని దేశద్రోహంగా పరిగణించలేము."అని జస్టిస్ రాకేశ్ కైంత్లా వ్యాఖ్యానించారు.

పాస్పోర్ట్ అప్పగించడం సహా ఐదు షరతులతో బెయిల్ మంజూరు

రాజద్రోహంగా పరిగణించని హైకోర్టు, షరతులతో కూడి బెయిల్ మంజూరు చేసింది. పాస్పోర్ట్ అప్పగించడం సహా ఐదు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యంగా సాక్ష్యలను, సాక్ష్యలను ప్రభావితం చేయకూడదని స్పష్టం చేసింది. దీంతో పాటు రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలని ఆదేశించింది. ఏదైనా ఉల్లంఘన జరిగితే ట్రయల్ కోర్టు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని క్రమంలో బెయిల్ను రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేసేందుకు స్వేచ్ఛ ఉంటుందని హైకోర్టు పేర్కొంది.

'మతం కన్నా మానవత్వం గొప్పది'

అభిషేక్ సింగ్ భరద్వాజ్ అనే యువకుడు భారత్- పాక్ యుద్ధ సమయంలో కీలక వ్యాఖ్యలు చేశాడు. యుద్ధాలతో ఎలాంటి ఉపయోగం ఉండదని ఆయన అన్నారు. మతం కన్నా మానవత్వం గొప్పదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ జెండాలు, ఆయుధాలతో కూడిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ క్రమంలోనే అతడి వ్యాఖ్యలపై దెహ్రా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. ప్రస్తుతం ధర్మశాల జైలులో శిక్ష అతను అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా, అతడికి ఉపశమనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా సమాతంరంగా దీనిపై విచారణ 2024 జూన్లో పాకిస్థాన్ జెండాలతో పాటు ఏకే 47 లాంటి ఆయుధాలతో కూడిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు ఓ యువకుడు. దీనిపై 2025 మే 28న భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 152 ప్రకారం కేసు నమోదైంది. ఈ కేసు సున్నితత్వం నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా సమాతంరంగా దీనిపై విచారణ చేపట్టాయి. కేసు సున్నితత్వాన్ని పరిగణనలోకి తీసుకుని, జాతీయ దర్యాప్తు సంస్థలు కూడా ఈ కేసులో సమాంతర దర్యాప్తును నిర్వహించాయి. విచారణ అనంతరం పోలీసులు అతడిపై దేశద్రోహం, గూఢచర్యం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుని విచారించారు. కాంగ్రా జిల్లాలోని దేహ్రా పరిధికి చెందిన అభిషేక్ భరద్వాజ్, కళాశాల చదువు మధ్యలోనే మానేసిన విద్యార్థిగా గుర్తించారు. ఒక సాధారణ కుటుంబానికి చెందిన అతడి తండ్రి డ్రైవర్గా పని చేస్తుండగా, తల్లి స్థానిక హెూటల్లో క్లీనర్గా పనిచేస్తోంది.

# అమెరికా పడవలను ముంచేస్తాం



● అవసరమైతే టార్పిడోలతో దాడు లు చేస్తామన్న రష్యా ● రష్యా జెండా తో ఉన్న వెనెజువెలా చమురు నౌకను సీజ్ చేసిన అమెరికా ● ఐస్ లాండ్ దక్షణ తీరానికి 190 మైళ్ల దూరంలో యూఎస్ కోస్ట్ గార్డ్ ఆపరేషన్

మాస్కో: రష్యా జెండాతో ప్రయాణిస్తున్న వెనెజువెలా చమురు నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడం ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనపై రష్యా ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ, అవసరమైతే సైనిక ప్రతీకార చర్యలకు కూడా వెనకాడబోమని రష్యా చట్టసభ్యులు హెచ్చరిస్తున్నారు.

ఇలాంటి చర్యలకు గట్టి ప్రతిస్పందన అవసరం!

ఈ వ్యవహారంపై రష్యా పార్లమెంట్ సభ్యుడు అలెక్సీ జురావ్లెవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఏం చేసినా మాకు శిక్ష పడదు అన్న అహంకారంతో అమెరికా వ్యవహరిస్తోంది. ఇలాంటి చర్యలకు గట్టి ప్రతిస్పందన అవసరం. అంతర్జాతీయ చట్టాలను పదే పదే ఉల్లంఘిస్తే అమెరికా మిలిటరీ దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఆయన హెచ్చరించారు. అవసరమైతే టార్పిడోలతో దాడులు చేయడం, అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచివేయడం వంటి చర్యలు కూడా చేపట్టాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించడం సంచలనం రేపుతోంది.

ఆంక్షల ఉల్లంఘనలపై నిఘా : ఇదిలా ఉండగా, ఈ నౌక స్వాధీనానికి సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ తాజాగా విడుదల చేసింది. అమెరికా రక్షణ శాఖ, తీర రక్షక దళం సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో రష్యా నౌకను సీజ్ చేసినట్లు ఆ వీడియోలో వెల్లడించింది. ఈ నౌకకు ప్రస్తుతం మ్యారినెరా అనే పేరు ఉండగా, గతంలో బెల్లా-1గా పిలిచేవారు. అమెరికా భద్రతకు, అంతర్జాతీయ చట్టాల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని యూఎస్ కోస్ట్ గార్డ్ పేర్కొంది. అనుమానాస్పద కార్యకలాపాలు, ఆంక్షల ఉల్లంఘనలపై నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేసింది.ఐస్లాండ్ దక్షణ తీరానికి సుమారు 190 మైళ్ల దూరంలో ఈ నౌకను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. హెలికాప్టర్ ద్వారా అమెరికా మెరైన్లు నౌకపైకి దిగి, అందులోని సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్లో బ్రిటన్ కూడా అమెరికాకు సహకరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా ఈ ఘటన చోటుచేసుకున్న సమయంలో రష్యా నౌకాదళానికి చెందిన ఓ యుద్ధ నౌక సమీప ప్రాంతంలోనే ఉన్నట్లు సమాచారం. అయినప్పటికీ అమెరికా ఈ ఆపరేషన్ను పూర్తి చేయడం గమనార్హంగా మారింది. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను మరింత పెంచే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మరో నౌక కూడా సీజ్ : ఇదే సమయంలో ఏ దేశపు జెండా లేని మరో నౌక సోఫియాను కూడా అమెరికా దళాలు సీజ్ చేసినట్లు వెల్లడైంది. ఈ నౌకల కార్యకలాపాలు అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని అమెరికా వాదిస్తోంది. రష్యా-అమెరికా మధ్య ఇప్పటికే ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో సంబంధాలు తీవ్రంగా దిగజారిన పరిస్థితుల్లో ఈ తాజా ఘటన కొత్త ఉద్రిక్తతలకు తెరలేపింది.మరోవైపు, కొన్ని రోజుల క్రితం అరేబియన్ సముద్రంలో సొమాలియాకు చెందిన సముద్రపు దొంగలు మరోసారి రెచ్చిపోయారు. ఇరాన్కు చెందిన మత్స్యకార ఓడ ఇమాన్ను హైజాక్ చేశారు. అందులోని 17 మంది సిబ్బందిని బందీలుగా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న భారత నౌకా దళం వెంటనే ఐఎన్ఎస్ సుమిత్ర, అడ్వాన్స్ లైట్ హెలికాప్టర్ ధ్రువ్ను రంగంలోకి దించింది. ఐఎన్ఎస్ సుమిత్ర, ధ్రువ్ హెలికాప్టర్ నౌకను చుట్టుముట్టి అందులోని సిబ్బందిని రక్షంచింది. సముద్రపు దొంగలను నిరాయుధులను చేసి వారిని సోమాలియా వైపునకు వెళ్లగొట్టింది. అనంతరం ఇరాన్ నౌకను తన ప్రయాణానికి అనుమతిచ్చింది. కొచ్చికి 700 నాటికల్ మైళ్ల దూరంలో ఓడను సముద్రపు దొంగలు హైజాక్ చేశారని భారత నౌకా దళం తెలిపింది. అంతకుముందు అరేబియా సముద్రంలో భారత నౌకాదళానికి చెందిన మెరైన్ కమాండోలు సత్తా చూపారు. సముద్రపు దొంగల ఆట కట్టించారు.

# 4రోజుల్లోనే చేతులెత్తేసిన పాక్




● బంగ్లాదేశ్తో 'రక్షణ' డీల్? 'జేఎఫ్-17' యుద్ధ విమానాల విక్రయం ● ఇస్లామాబాద్ వేదికగా ఇరుదేశాల వాయుసేన సారధుల భేటీ

ఢాకా : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ధ ధాటికి నాలుగు రోజుల్లోనే చేతులెత్తేసిన పాక్, ఇప్పుడు బంగ్లాదేశ్ను రక్షిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతోంది. పాకిస్థాన్ తనను తానే రక్షంచుకోలేని స్థితిలో ఉందని తెలిసినా, దానితో రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి బంగ్లాదేశ్ రెడీ అవుతోంది. కేవలం భారత్పై ఉన్న అక్కసుతో పాక్, బంగ్లాదేశ్ సైన్యాలు చేతులు కలుపుతున్నాయి. దొందూదొందే అన్నట్టుగా వ్యవహరిస్తూ తమ నిజస్వరూపాన్ని బయట పెట్టుకుంటున్నాయి. మంగళవారం (జనవరి 6న) పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా బంగ్లాదేశ్ వాయుసేన సారథి హసన్ మహమూద్ ఖాన్, పాక్ వాయుసేన సారథి మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిధు సమావేశమయ్యారు. పాక్ నుంచి 'జేఎఫ్-17 థండర్ల యుద్ధ విమానాలను కొంటామనే ఆసక్తిని బంగ్లాదేశ్ వాయుసేన చీఫ్ వ్యక్తం చేశారు. వాటిని అందించేందుకు తాము సిద్ధమేనని పాక్ వాయుసేన చీఫ్ చెప్పారు. అయితే ఆ డీల్ విలువ ఎంత? ఎన్ని 'జేఎఫ్-17 థండర్ల యుద్ధ విమానాలను బంగ్లాదేశ్కు పాక్ అందించబోతోంది? అనే సమాచారం తెలియరాలేదు.తొలుత శరవేగంగా సూపర్ ముష్షాక్ ట్రైనర్ యుద్ధ విమానాల్ని బంగ్లాదేశ్కు అందిస్తామని పాక్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విమానాలను నడపడం, సాంకేతికంగా నిర్వహించడంపై దీర్ఘకాలం పాటు ట్రైనింగ్ కూడా ఇస్తామని పాక్ తెలిపినట్లు సమాచారం. జేఎఫ్-17 యుద్ధ విమానాల విషయానికొస్తే, వీటిని పాక్, చైనా సంయుక్తంగా తయారు చేస్తున్నాయి. వీటి తయారీ యూనిట్లు ఇరుదేశాల్లోనూ ఉన్నాయి. ఇది తేలికపాటి యుద్ధ విమానం. గగనతలంతో శత్రుదేశపు యుద్ధ విమానాలను ఎదుర్కోవడానికి, వైమానిక దాడుల కోసం ఈ విమానం ఉపయోగపడుతుంది.

వారం క్రితం యూనస్ కీలక భేటీ : గతేడాది డిసెంబరు 28న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ వేదికగా ఒక కీలక సమావేశం జరిగింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహ్మద్ యూనస్తో బంగ్లాదేశ్లోని పాకిస్థాన్ హైకమిషనర్ ఇమ్రాన్ హైదర్ భేటీ అయ్యారు. 2026 జనవరి నుంచి ఢాకా - కరాచీ డైరెక్ట్ విమాన సర్వీసులను ప్రారంభించాలని పాకిస్థాన్ హైకమిషనర్ ఇమ్రాన్ హైదర్ కోరారని మహ్మద్ యూనస్ కార్యాలయం మీడియాకు వెల్లడించింది. వాణిజ్యం, పెట్టుబడులు, విమానయానం, విద్య, వైద్యం, సాంస్కృతిక విభాగాల్లో ఇరుదేశాల ద్వైపాక్షక సంబంధాల బలోపేతంపై ఇమ్రాన్ హైదర్, యూనస్ చర్చించారని పేర్కొంది. కట్ చేస్తే, వారం తర్వాత (జనవరి 6న) బంగ్లాదేశ్ వాయుసేన చీఫ్ హసన్ మహమూద్ ఖాన్ పాక్ రాజధాని ఇస్లామాబాద్కు వెళ్లి రక్షణ ఒప్పందంపై చర్చలు మొదలుపెట్టడం గమనార్హం.

గతేడాది అక్టోబరులో యూనస్కు ఆ కాల్ : గతేడాది అక్టోబరులో పాకిస్థాన్ ఆర్మీ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ శంషాద్ మీర్జా కూడా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహ్మద్ యూనస్కు ఫోన్ కాల్ చేశారు. వారు కూడా ద్వైపాక్షక వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ సహకారం పెంపుపై చర్చించారని అప్పట్లో యూనస్ కార్యాలయం మీడియాకు వెల్లడించింది.

పదేళ్ల తర్వాత బంగ్లాదేశ్ - పాకిస్థాన్ విమాన సర్వీసులు దాదాపు పదేళ్ల తర్వాత జనవరి 29 నుంచి బంగ్లాదేశ్ - పాకిస్థాన్ మధ్య డైరెక్ట్ విమాన సర్వీసులు మొదలుకానున్నాయి. ఢాకా - కరాచీ నగరాల మధ్య బిమన్ బంగ్లాదేశ్ ఎయిర్ లైన్స్ విమాన సర్వీసులను నడపనుంది. తొలివిడతలో గురువారం, శనివారం మాత్రమే విమాన సర్వీసులు నడుస్తాయి. చివరిసారిగా 2012లో ఈ దేశాల మధ్య విమాన సర్వీసులు నడిచాయి. 2012లో పాకిస్థాన్లో పెద్దసంఖ్యలో ఉగ్రదాడులు జరిగాయి. దీంతో ఆనాడు బంగ్లాదేశ్లోని ఓ హైకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. పాక్ పర్యటనకు బంగ్లాదేశ్ క్రికెట్ టీమ్ను పంపొద్దని నిర్దేశించింది. ఈనేపథ్యంలో భద్రతా కారణాలతో విమాన సర్వీసులను కూడా నిలిపివేస్తూ ఆనాటి బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## ప్రతి కుక్కను తరలించమని చెప్పలేదు

● గత తీర్పుపై స్పందించిన సుప్రీం
● బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చేయాలని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల దగ్గరి నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. వీధి కుక్కల అంశం (రొత్తుఎ పై గురువారం కూడా విచారణ జరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది.జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టిపెట్టాలని సుప్రీం ధర్మాసనం (రాబజూతీవఎవ జశీబతీ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. సున్నితమైన ప్రదేశాలలో భద్రతపై ఆందోళన వ్యక్తంచేసిన న్యాయస్థానం.. ఆసుపత్రి వార్డుల్లో, రోగుల చుట్టూ కుక్కలు సంచరించడానికి అనుమతించాలా అని ప్రశ్నించింది. దేశంలో కుక్క కాటు ఘటనలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల భద్రత, ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. విద్యాసంస్థలు, బస్, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు తదితర జనసమ్మర్ద ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆయా సంస్థల ప్రాంగణాల్లోకి అవి చొరబడకుండా కంచెలు తెలిపింది.

## దేశంలోనే అత్యంత జాతీయవాద విశ్వవిద్యాలయం జెఎన్యు




●జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయి ● క్యాంపస్లో చెలరేగిన వివాదంపై జెఎన్యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ కామెంట్స్

న్యూఢిల్లీ : దిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం క్యాంపస్లో ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగిన నినాదాల వివాదంపై జేఎన్యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి స్పందించారు. యూనివర్సిటీలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని, ప్రస్తుతం ఎలాంటి నిరసనలు జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే జేఎన్యూ దేశంలోనే అత్యంత జాతీయవాదం కలిగిన విశ్వవిద్యాలయమని ఆమె అభివర్ణించారు. వందేమాతర గేయాన్ని సైతం వర్సిటీలో ఆలపిస్తున్నామని పేర్కొన్నారు.

" పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. జేఎన్యూ దేశంలోనే అత్యున్నత జాతీయవాద వర్సిటీ. ఇక్కడ వందేమాతర గేయాన్ని ఆలపిస్తాం. అందులో ఎలాంటి వ్యతిరేకత లేదు. ఇతర సంస్థల్లో వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారో లేదో మీరు చూడండి." అని

-జేఎన్యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ - శాంతిశ్రీ ధూళిపూడి అన్నారు. ఇదిలా ఉండగా బంగ్లాదేశ్లో మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై జేఎన్యూ వీసీ శాంతిశ్రీ ధూళిపూడి విచారణ వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా వలసల అంశంపై ఆమె మాట్లాడుతూ చట్టబద్ధంగా భారత్కు వచ్చే వారి పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే భారతీయుల సంస్కృతిని గౌరవించి, అందులో కలిసిపోయేవారినే తాము స్వాగతిస్తామని చెప్పారు. 1947 నాటి మతపరమైన విభజనను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"1947లో మనం మత ప్రాతిపదికన జరిగిన విభజనను చూశాం. అది ప్రపంచలోనే అత్యంత హింసాత్మక విభజనల్లో ఒకటి. అందులో ఎంతమంది చనిపోయారో, ఎన్ని హత్యలు జరిగాయో మర్చిపోకూడదు. ఇక్కడ ఆలోచనా ధోరణిని అంగీకరించలేం.




## భారత్పై 500 శాతం టారిఫ్లు

●కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!
● రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పోస్టు




వాషింగ్టన్ : ఉక్రెయిన్లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్కు అధికారం లభిస్తుంది . ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్లో పుతిన్ చేస్తోన్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు మాస్కో చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై 500 శాతం టారిఫ్లు వేసే అధికారం యూఎస్కు లభిస్తుందన్నారు. ఈ బిల్లుపై త్వరితగతిన ముందుకుసాగుతామని తెలిపారు. యుద్ధం ఆపేందుకు సిద్ధమంటూ పుతిన్ మాటలు చెబుతూనే అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ మండిపడ్డారు.

కొలంబియాపై మారిన ట్రంప్ స్వరం.. గుస్తావోతో భేటీకి సిద్ధమని ప్రకటన

రష్యా చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ చమురు కొనుగోళ్లపై ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే గతేడాది భారత దిగుమతులపై ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్లు 50 శాతానికి చేరాయి. మరోవైపు.. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్- అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

## నాకు నోబెల్ పెద్ద మ్యాటర్ కాదు

● ఒంటిచేత్తో 8 యుద్ధాలు ఆపినోడిని
● మరోసారి యుద్ధాల ప్రస్తావన తీసుకొచ్చిన ట్రంప్
● నోబెల్ బహుమతి తనకు పెద్దగా పట్టింపు లేదంటూ వ్యాఖ్యలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన విదేశాంగ విధానాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తన నాయకత్వంలో ఒంటి చేత్తో 8 యుద్ధాలకు ముగింపు పలికానని ప్రకటించారు. అంతేకాదు, నోబెల్ శాంతి బహుమతి తనకు దక్కకపోవడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. నోబెల్ బహుమతి తనకు పెద్దగా పట్టింపు లేదని చెప్పినప్పటికీ, నార్వే తనను పక్కన పెట్టడం మాత్రం మూర?పు నిర్ణయమటూ విమర్శించారు.ట్రూత్ సోషల్లో చేసిన ఓ పోస్టులో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను తీసుకున్న నిర్ణయాల వల్ల లక్షలాది, మిలియన్ల మంది ప్రాణాలు నిలిచాయని పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతిని ఆయన నోబుల్ పీస్ ప్రైజ్గా పేర్కొనడం కూడా గమనార్హం. నార్వేలోనే నోబెల్ శాంతి బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని గుర్తు చేస్తూ, అదే దేశం తనకు గౌరవం ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

అమెరికా సైనిక శక్తే ప్రధాన కారణం : తన విదేశాంగ విధానాల వెనుక అమెరికా సైనిక శక్తే ప్రధాన కారణమని ట్రంప్ స్పష్టం చేశారు. తన పాలనలో అమెరికా సైన్యాన్ని తిరిగి బలోపేతం చేశానని, దాంతో ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు మళ్లీ గౌరవం, భయం ఏర్పడిందని చెప్పారు.ఒప్పంద సంస్థలోని చాలా దేశాలు తమ రక్షణ ఖర్చుల బాధ్యతను నిర్వర్తించలేదని ఆరోపించారు. తాను ఒత్తిడి తెచ్చే వరకు చాలా దేశాలు రక్షణ వ్యయాన్ని పెంచలేదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అమెరికా మాత్రమే మిగతా దేశాల భద్రత కోసం మూర?ంగా ఖర్చులు భరిస్తూ వచ్చిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. నార్వే నాటో వ్యవస్థాపక సభ్య దేశాల్లో ఒకటని గుర్తు చేసిన ట్రంప్, అమెరికా భద్రతా హామీల వల్లే ఆ దేశం లాభపడుతోందని అన్నారు. అలాంటి దేశమే తన శాంతి ప్రయత్నాలకు "చైనా, రష్యా భయపడేది, గౌరవించేది ఒక్క అమెరికానే. అది కూడా నేను తిరిగి నిర్మించిన అమెరికా" అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా సైనిక బలం పెరగడం వల్లే పెద్ద స్థాయి యుద్ధాలు జరగకుండా అడ్డుకున్నామని, శాంతి ప్రయత్నాల్లో పురోగతి సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

నోబెల్కు అర్హుడిని: ట్రంప్ పశ్చిమాసియాలో తన తొలి అధ్యక్ష పదవీకాలంలో చేపట్టిన దౌత్యపరమైన చర్యల వల్లే తాను నోబెల్ శాంతి బహుమతికి అర్హుడినని ట్రంప్ మరోసారి గుర్తు చేశారు. గతంలో ఆ బహుమతి పొందిన నేతలతో తనను తాను పోల్చుకుంటూ, తన సేవలకు సరైన గుర్తింపు దక్కలేదని ఆరోపించారు. ఇదే పోస్టులో ట్రంప్ నాటో (చీూుూ) సభ్య దేశాలపై కూడా తీవ్ర విమర్శలు చేశారు.

అమెరికా భద్రతా హామీల వల్లే ఆ దేశం లాభపడుతోంది!

ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థలోని చాలా దేశాలు తమ రక్షణ ఖర్చుల బాధ్యతను నిర్వర్తించలేదని ఆరోపించారు. తాను ఒత్తిడి తెచ్చే వరకు చాలా దేశాలు రక్షణ వ్యయాన్ని పెంచలేదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అమెరికా మాత్రమే మిగతా దేశాల భద్రత కోసం మూర?ంగా ఖర్చులు భరిస్తూ వచ్చిందని ట్రంప్ వ్యాఖ్యానించారు.పోస్టులో కొన్ని భాగాలను పెద్ద అక్షరాల్లో రాస్తూ ట్రంప్ తన వాదనలను మరింత గట్టిగా ఉంచారు. అమెరికా లేకుండా నాటోకు విలువ లేదని, రష్యా, చైనా నాటోను అసలు పట్టించుకోవని అన్నారు. నార్వే నాటో వ్యవస్థాపక సభ్య దేశాల్లో ఒకటని గుర్తు చేసిన ట్రంప్, అమెరికా భద్రతా హామీల వల్లే ఆ దేశం లాభపడుతోందని అన్నారు. అలాంటి దేశమే తన శాంతి ప్రయత్నాలకు గుర్తింపునివ్వకుండా నోబెల్ బహుమతిని నిరాకరించిందని విమర్శించారు.

అమెరికా లేకుండా నాటోకు విలువ లేదు!

రష్యా, నాటోపై కూడా ట్రంప్ విస్తృత వ్యాఖ్యలు చేశారు. అమెరికా మద్దతు లేకపోతే నాటోపై రష్యాకు ఎలాంటి భయం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. తాను జోక్యం చేసుకోకపోతే ఇప్పటికే రష్యా మొత్తం ఉక్రెయిన్ను ఆక్రమించేసేదని పేర్కొన్నారు. తన ప్రయత్నాల వల్లే అది సాధ్యపడలేదని చెప్పారు. పోస్టులో కొన్ని భాగాలను పెద్ద అక్షరాల్లో రాస్తూ ట్రంప్ తన వాదనలను మరింత గట్టిగా ఉంచారు. అమెరికా లేకుండా నాటోకు విలువ లేదని, రష్యా, చైనా నాటోను అసలు పట్టించుకోవని అన్నారు. అంతేకాదు, ఒకవేళ అమెరికాకు ముప్పు ఎదురైతే నాటో దేశాలు నిజంగా సహాయం చేస్తాయా అనే సందేహాన్ని కూడా వ్యక్తం చేశారు.




# శాస్త్ర విజ్ఞానం ప్రజల ముంగిట చేరాలి

● సైన్స్‌కు ఆదరణ, అవగాహన పెరగాలి ● హైదరాబాద్‌లో ల్యాబ్ టూ సొసైటీ రోల్ ● ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వికసిత్ భారత్ ఏ2047 సదస్సు ● ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్ : సమాజం కోసం ఆలోచించడం, పని చేయడం 'ఈనాడు' డీఎన్ఏలోనే ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శాస్త్రీయ అంశాలకు పత్రికలో ప్రముఖ స్థానం కల్పిస్తోందని ఆయన ప్రశంసించారు. తెలుగు పత్రికా రంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని వెంకయ్యనాయుడు కొనియాడారు. హైదరాబాద్ నగరంలోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో 'ఈనాడు' గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ల్యాబ్ టూ సొసైటీ-రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వీబీ-2047' కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

**అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతం** : క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతమని వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని ఆయన ఎంతో తాపత్రయపడ్డారని గుర్తుచేశారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరమన్న ఆయన, శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు.

దీనిపై అవగాహన పెంచే బాధ్యత శాస్త్రవేత్తలు, నిపుణులు తీసుకోవాల్సిన అవసరముందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. శాస్త్రవిజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదని, ప్రజలకు చేరాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సైన్స్‌పై ఉత్సుకతను మరింత పెంచాలని ఆయన కోరారు. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా 'ఈనాడు'లో జ్ఞాననేత్రం శీర్షికన ప్రచురిస్తున్నారన్నారని తెలిపారు. సైన్స్‌పై ఎంత ఆదరణ పెంచగలిగితే ఆ రంగంలో దేశం అంత ముందుంటుందన్నారు.



**శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో ఉండాలన్నదే లక్ష్యం** : మన దేశంలో మేధస్సుకు కొదవ లేదని, రామానుజం, శకుంతలా దేవి, సీవీ రామన్ వంటి ప్రముఖులు దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేశారని వెంకయ్యనాయుడు తెలిపారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలు, క్షిపణులను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి మనం చేరుకోవడం సంతోషించదగ్గ విషయమన్న ఆయన, శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో భారత్ ఉండాలన్నదే మన లక్ష్యమన్నారు. మానవ జీవన నాణ్యత పెంచడంలో శాస్త్ర సాంకేతికత పాత్ర చాలా కీలకమైనదని వివరించారు. ఈ రంగంలో దూసుకెళ్లేందుకు ప్రైవేటు సంస్థలు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో భారత్ స్వయంసమృద్ధిని సాధించిందన్నారు.

"ఈ రోజుల్లో ఏఐ గురించి విస్తృతంగా మాట్లాడుకుంటున్నాం. ఏఐ పరిజ్ఞానం వెనుక కీలక పాత్ర పోషించేది డేటా సైన్స్. వివిధ గణాంక నమూనాలకు ఆధారం కల్యంపూడి రాధాకృష్ణరావు పరిశోధనలే. ప్రచారం లభించకపోయినా తెరవెనక ఉండి ఎంతోమంది భారతీయ శాస్త్రవేత్తల కృషిని స్మరించుకోవాలి. ఎల్లాప్రగడ సుబ్బారావు లాంటి మహనీయులు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఉండాలి. అలాంటి గొప్పవారు చేసిన కృషిని మనం ప్రోత్సహిస్తూ ఉండాలి. వారి నుంచి స్ఫూర్తిని పొందేందుకు యువతను ప్రోత్సహించాలి. మన మేధస్సును వ్యవస్థీకృతం చేయాలి. అది ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్లనే మనం పరిశోధన పత్రాల విషయంలో వెనకబడ్డాం. మనకు ఆ శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. పరిశోధనల దిశగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది"– వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

**ప్రతి శాస్త్రవేత్త ప్రధాన లక్ష్యం ప్రజాహితమే** : ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ముందుకెళ్తోంది అని అన్నారు. సైన్స్ అంటే కేవలం ల్యాబ్లో చేసే పరిక్షలు కావని సమాజానికి అత్యంత అవసరమైన అంశమని తెలిపారు. సైన్స్ వ్యాప్తికి సోషల్ లిజనింగ్ ముఖ్యమైన అంశమని చెప్పారు. వికసిత్ భారత్ కోసం మురీడు పనులు చేయాలన్నారు. వాటిలో మొదటిది వినడం, రెండోది విశ్వసనీయత ఉన్న వ్యక్తులచే మేసేజింగ్, క్షేత్రస్థాయి పనితీరు అని వివరించారు.

"మానవ మెదడు మొదటి ఐదేళ్లలో బాగా వృద్ధి చెందుతుంది. ఆ సమయంలో పోషకాహారం చాలా కీలకం. పిల్లలు, యువత పోషకాహార లోపంతో ఉండకూడదు.



దీనిపై అవగాహన చాలా తక్కువగా ఉంది. పాలసీ మేకర్స్తో శాస్త్రవేత్తలు సంయుక్త విషయ విశ్లేషణ చేయాలి. ప్రతీ శాస్త్రవేత్త ప్రధాన లక్ష్యం ప్రజా హితమే. జర్నలిస్టులు కూడా క్యూరియస్ గా ఉండాలి"–డాక్టర్ సౌమ్య స్వామినాథన్, ఎంఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్

గడిచిన 51 ఏళ్లుగా ఈనాడు పత్రిక శాస్త్ర విజ్ఞానాన్ని జనాలకు అందించడంలో ఈనాడు దినపత్రిక తమ వంతు పాత్ర పోషిస్తోందని 'ఈనాడు' ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు తెలిపారు. ఈనాడుతో పాటు ఈటీవీ, ఈటీవీ భారత్, ఈనాడు డిజిటల్, ఈనాడు రేడియో విభాగం కూడా శాస్త్రీయ అంశాలను కవర్ చేయడంలో ముందుటాయని పేర్కొన్నారు. ఇలాంటి సైన్స్ పండుగలో తాము కూడా భాగమవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. భారత్ సైన్స్కి పవర్ హౌస్ అన్న ఆయన మాతృభాషలో సైన్స్ బోధనను సమర్థించారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్‌టీసీ గౌరవ అధ్యక్షుడు డా.ఆర్‌బీఎన్ ప్రసాద్, ఎస్ఏసీ-ఏఎస్‌టీసీ ఛైర్మన్ డా.సీహెచ్ మోహన్‌రావు, డబ్ల్యూహెచ్‌వో మాజీ శాస్త్రవేత్త డా.సౌమ్యా స్వామినాథన్, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ డా.పావులూరి సుబ్బారావు, సీఎస్ఐఆర్ డైరెక్టర్ డా.డి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ సమావేశం తర్వాత పలువురు ప్రముఖులతో ప్యానల్ డిస్కషన్స్ జరిగాయి. కాగా శాస్త్రీయ విజ్ఞానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన కలిగితే 2047 వికసిత్ భారత్లో సైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

# జలాలు సముద్రం పాలైతే ఎవరికి ఉపయోగం

● వాడుకుంటే మేలే కదా ● మంత్రి వర్గంలో రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు ● లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచస్థాయిలో పోటీ పడాలని సూచన

అమరావతి : వైఎస్సార్సీపీ చేసే తప్పుల్ని కూటమి ప్రభుత్వంపై మోపే యత్నం చేస్తోందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. దీనిని ఎక్కడికక్కడ సమర్థంగా తిప్పికొట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలన్న సీఎం నీరు కడలి పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అజెండా అంశాలు ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు సహచర మంత్రులతో చర్చించారు. పోలవరం పూర్తయితే గోదావరి జలాల్ని విశాఖకు తీసుకెళ్లవచ్చని సీఎం స్పష్టం చేశారు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చని అన్నారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల సమన్వయంతో ప్రతి ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలని తేల్చిచెప్పారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పిస్తే తర్వాత అవే విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని అన్నారు. పర్యాటకరంగం ఓ గేమ్ ఛేంజర్ అవుతుందన్న సీఎం ఈ రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చీరాల టూరిజం హబ్గా మారుతోందని అక్కడ పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ: జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయితో పోటీపడాలని సూచించారు. జల రవాణా మెరుగుపరుచుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా ప్రతి తీరప్రాంత జిల్లాలో ఓ పోర్టు ఏర్పాటు కావాలని స్పష్టం చేశారు. జగన్ హయాంలో విధించిన రూ.4,490 కోట్లు ట్రూ అప్ ఛార్జీలు ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. యూనిట్ విద్యుత్ ఛార్జీ 5 రూపాయల 19 పైసలు నుంచి 4 రూపాయల 90 పైసలకు తగ్గించామని గుర్తు చేశారు. దీనిని మార్చి నాటికి 4 రూపాయల 80 పైసలకు తగ్గించాలని అన్నారు. 2029 నాటికి యూనిట్ విద్యుత్ ఛార్జి రూ.1.19 తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్పత్తి పెంచుకుని, ట్రాన్స్మిషన్ లాస్ తగ్గించాలని అన్నారు. ధాన్యం సేకరణ ఈసారి రికార్డు స్థాయిలో చేశామని అన్ని రకాల పంటలు కొనుగోలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. రైతుల్ని కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని చెప్పారు. పీపీపీ విధానం అమల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో 270 ప్రాజెక్టులు పీపీపీ



ద్వారా చేపట్టామని గుర్తు చేశారు. సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలన్న సీఎం నీరు సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు.

# జగన్‌వి అవగాహన లేని మాటలు

● అమరావతిపై అసత్య ప్రచారం చేస్తున్నారు ● రాజధానిపై జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్ ● జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదు ● రెండో విడత భూ సమీకరణకు అనూహ్య స్పందన

అమరావతి : రాజధానిపై జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ గట్టి కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని జగన్ స్వయంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని దుయ్యబట్టారు. వైస్సార్సీపీ హయాంలో కాంట్రాక్టర్లకూ డబ్బులు ఇవ్వలేదని తాము రాగానే రాజధాని పునర్నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. అమరావతిపై జగన్ విష ప్రచారం : జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారని, అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవని స్పష్టం చేశారు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. రాజధాని అమరావతిపై జగన్ విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి – మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పు' 'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడటం తప్పు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదు' – నారాయణ, మంత్రి

**జగన్ ఇలాగే వ్యవహరిస్తే 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయి** : ఇలాగే వ్యవహరిస్తే ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని ఎద్దేవా చేశారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుందని, ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయని అన్నారు. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు




పూర్తవుతాయని, మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు.

**జగన్ అమరావతి విషయంలో మాట మార్చారు** : రాజధాని విషయంలో జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటున్నారని, అధికారం కోల్పోయాక జగన్ రాజధానిపై మాట మార్చారని అన్నారు. అమరావతిపై తప్పుగా అర్థం చేసుకున్నట్లు ఓడిన తర్వాత జగన్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అమరావతి నదీగర్భంలో ఉందని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# పేద బ్రాహ్మణ కుటుంబాలకు గరుడ పథకంతో మేలు



● మృతి చెందిన పేద బ్రాహ్మణులకు రూ.10 వేల ఆర్థిక సాయం ● బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ● కూటమి ప్రభుత్వం రాకతో బ్రాహ్మణులకు మంచి రోజులు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో గరుడ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైనట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గరుడ పథకం విధివిధానాలపై చర్చించారు. త్వరలో ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. గరుడు పథకం నిరుపేదలైన బ్రాహ్మణులు మృతి చెందితే రూ.10 వేల ఆర్థిక సాయం అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థికసాయంతో పేద బ్రాహ్మణ కుటుంబాలకు కష్టసమయంలో ఉపశమనం లభిస్తుందన్నారు. బ్రాహ్మణుల సంక్షమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో పేదరిక నిర్మూలనకు 2014లోనే సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. 2014-19లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ వచ్చిన తరవాత చంద్రబాబు అమలు చేసిన పథకాన్నింటినీ నిలిపేశారన్నారు. అన్ని వర్గాల మాదిరిగానే నవరత్నాల పేరిట బ్రాహ్మణులనూ నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచిరోజులు వచ్చాయన్నారు. పాత పథకాలతోపాటు కొత్త పథకాలూ అమలుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడిరచారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆదాయం లేని ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని 2014-19లో సీఎం చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో అర్చకులకు రూ.3 వేల గౌరవ వేతనంతోపాటు ధూప దీపాల కోసం మరో రూ.2 వేలు ఇచ్చేవారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అర్చకుల గౌరవ వేతనం రూ.7వేలకు, ధూప దీపాల కోసం రూ.3 వేలు పెంచుతూ ఇటీవల జీవో జారీ చేశారన్నారు. రూ.50 వేలకు పైగా ఆదాయం వచ్చే ఆలయాల్లో దేవస్థానాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ భృతిని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచామన్నారు. నిరుద్యోగ వేదపండితులకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని సంభావన పేరుతో అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్, ఎండీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాలు
# చరిత్ర సృష్టిస్తున్నాయి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ నుంచి స్వయం సహాయక సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇందుకోసంరుణంగా రూ.1,375 కోట్ల చెక్కును సీఎం అందజేశారు. సెర్ప్ నుంచి రూ.2171 కోట్లను స్వయం సహాయక సంఘాలకు రుణంగా ముఖ్యమంత్రి అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ. డ్వాక్రా, మెప్మా స్వయం సహాయ సంఘాలు దేశవ్యాప్తంగా చరిత్ర సృష్టించాయన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసమే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశాం అని సీఎం చెప్పారు. రాష్ట్రంలో మహిళా సంఘాలన్నీ ఒక్కో రూపాయి పొదుపు చేస్తూ ఆర్థిక సుస్థిరతను సాధించడం హర్షించదగ్గ పరిణామం అన్నాడు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే తరహా కార్యక్రమాన్ని గుంటూరులో నిర్వహించటం సంతోషదాయకం అని సీఎం చెప్పారు. సరస్ కార్యక్రమం చూస్తుంటే మినీ ఇండియా గుర్తుకు వస్తోంది. భవిష్యత్ అంతా మహిళలదే అని సీఎం స్పష్టం చేశారుసాంప్రదాయ హస్తకళలు, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇవ్వాలని ఈ సరస్ సంస్థ సదుపాయాలు కల్పిస్తోందనీ. వెల్లడించారు. సంక్రాంతిని గుర్తుచేసేలా సరస్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 80 లక్షల మంది ఉన్నారు. మెప్మాలో 24 లక్షల మంది ఉన్నారనీ చెప్పారు. మహిళలు రూ.26 వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశారు. దీంతో ఎంత వ్యాపారం చేయొచ్చో మహిళలు గుర్తించాలి. ఎస్ హెచ్ జీలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించి, విక్రయిస్తే మంచి లాభాలు వస్తాయని వెల్లడించారు. 93 వేల మంది మహిళలు మైక్రో, ఎంఎస్ఎంఈ, ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ఓ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా ఆర్థిక సాయం అందించాం. మహిళల కష్టాన్ని చూసి దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు అందిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానాన్ని అమలు చేస్తున్నాం అన్నారు. మన మిత్ర వాట్సప్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే వివిధ సేవలు పొందే అవకాశం ఉందిరాష్ట్రంలో 5 కోట్ల మంది ఆరోగ్యంగా ఉండాలనే సంజీవని కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించాం రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలనే రాత్రిపగలు పనిచేస్తున్నా అని ముఖ్యమంత్రి చెప్పారు.

# రాయచోటిలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయచోటిలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధి చేపట్టేందుకు అవసరమైన పలు అంశాలను మంత్రి గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు రాయచోటిని సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. అలాగే రాయచోటి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి గారు కోరారు. మంత్రి వినతికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని, అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాయచోటి అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు.

## పరకామణి కేసులో
# పోలీసులపై హైకోర్టు ఆగ్రహం




అమరావతి : పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్తో కుమ్మక్కై కేసును టీటీడీ, పోలీసు అధికారులు బలహీనపర్చారని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీఐడి, ఏసీబీ నివేదికల్లో నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు స్పష్టం అవుతోందని న్యాయస్థానం తెలిపింది. రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగి పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది. రవికుమార్ ఆస్తులు స్వీకరించే సమయంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు,సెక్యూరిటీ అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని తెలిపింది. పరకామణి ఘటనలో సీఐడీ, ఏసీబీ డీజీలు చట్టనిబంధనల మేరకు నడుచుకునేందుకు న్యాయస్థానం వెసులుబాటు కల్పించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులను న్యాయస్థానం ఆదేశించింది. ఏవీఎస్వీ సతీష్ కుమార్ మరణంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సీఐడీకి ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్ షీట్ దాఖలు చేసేవరకు దర్యాప్తును పర్యవేక్షిస్తామని ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని చట్టప్రకారం ముందుకెళ్లాలని సీఐడీ, ఏసీబీకి ఉత్తర్వులు ఇచ్చింది. పరకామణిలో తక్షణ సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం కానుకల లెక్కింపు విధానాన్ని ఆధునికరించేందుకు మెరుగైన ఆలోచనలతో ముందుకురావాలని టీటీడీ ఈవోకు హైకోర్టు ఆదేశించింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలి: తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై గతంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టీటీడీని ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26కి వాయిదా వేసింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన హుండీ కానుకల లెక్కింపు కేంద్రం పరకామణిలో దొంగతనం కేసు విచారణలో భాగంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు, సూచనలు చేసిన విషయం తెలిసిందే. విరాళాల లెక్కింపులో అవకతవకలు అత్యంత తీవ్రమైనవిగా పేర్కొంది. ఇది కోట్ల మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అభిప్రాయపడింది. పరకామణిలో జరిగిన నేరం దొంగతనం కంటే మించిందనే భావనను వ్యక్తం చేసింది. భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలను ఎంత మాత్రం ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. పూర్తిస్థాయిలో దర్యాప్తునకు ఆదేశం: మరోవైపు ఏప్రిల్ 2023లో టీటీడీకి చెందిన ఒక మఠం ఉద్యోగి సి.వి. రవికుమార్ పరకామణి హాల్‌లో సుమారు 900 అమెరికన్ డాలర్లను దొంగిలిస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డారు.



# కోనసీమలో భయాల

# బ్లో అవుట్

ప్రాణాంతకమైన మందుపాతరల్లా మారుతున్న చమురునిక్షపాల తవ్వకాలు

మందుపాతరల్లామారుతున్న గ్యాస్ పైప్ లైన్లు

ముప్పు ముంగిట బిక్కుబిక్కుమంటూ నిలబడిన వందలగ్రామాలు



**కోనసీమ అనగానేపచ్చని కొబ్బరి తోటలు, పరవళ్లు తొక్కేగోదావరి, ప్రశాంతమైన పల్లెవాతావరణమే కళ్ల ముందు మెదులుతుంది. ఇప్పుడదే కోనసీమ .. బ్లో అవుట్‌ల ముప్పు ముంగిట నిలబడింది. భూగర్భంలో దాగున్న చమురు, సహజ వాయువు నిక్షపాలు.. ఈ ప్రాంతానికి సిరిని తేవాల్సింది పోయి.. జనంజీవితాల్లో చిచ్చు పెడుతున్నాయ్. చమురు నిక్షపాల తవ్వకాలు ప్రాణాంతకమైన మందు పాతరల్లా మారుతుంటే.. పైపులైన్లు ఎప్పుడు పేలతాయో తెలియని స్థితిలో స్థానికప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారు మరిన్ని వివరాలలోకి వెళితే...**

*చమురు నిక్షపాలవెలికితీత.. కోనసీమ గుండెల్లో చిచ్చు పెడుతోంది. బ్లో అవుట్లతో గుండెకోతమిగులుస్తోంది. వందల ఎకరాల్లో సాగుతున్న తవ్వకాలు.. మందుపాతరల్లా మారుతున్నాయ్. మంటలై ఎగసిపడుతున్నాయ్. భూమి కింద ఉన్న పైపులైన్లు ఎప్పుడు, ఏ విధ్వంసానికి కారణమవుతాయోనన్న భయం.. కోనసీమప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అంతేకాదు.. చమురు తవ్వకాలతో.. ఇక్కడిభూముల్లోనూ దిగుబడి ఘోరంగా పడిపోతోందని రైతులు, వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.*



**కోనసీమలో దశాబ్దాలుగా :** చమురు నిక్షపాల వెలికితీత కోనసీమవ్యాప్తంగా ఆన్‌షోర్, ఆఫ్‌షోర్‌లోచమురు నిక్షపాల వెలికితీత దశాబ్దాలుగా కొనసాగుతోంది. పొలాలు, గ్రామాలు, ఇళ్ల మధ్య నుంచి చమురు పైపులైన్లు ఉండటంతో..ఎప్పుడు, ఏ విస్ఫోటంసంభవిస్తుందో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. 2014లో మామిడికుదురు మండలం నగరం గ్రామంలో జరిగినభారీ పేలుడు తర్వాత.. కొన్నాళ్ల పాటు హడావుడి చేసిన చమురు సంస్థలు.. తర్వాతఎప్పటిలాగే నిర్వహణను పక్కనపెట్టేశాయన్న విమర్శలున్నాయి. ఇప్పుడు.. ఇరుసుమండలోచోటుచేసుకున్న బ్లోఅవుట్.. జనావాసాలకు సమీపంలో సంభవించి ఉంటే పరిస్థితేమిటన్నఆందోళన కోనసీమ వాసుల్లో మొదలైంది.

**భూమి పొరల్లో భారీ విధ్వంసం :** భూమి పొరల్లో భారీ విధ్వంసం జరుగుతోందన్న నిపుణులుఅంబేద్కర్ కోనసీమజిల్లా పరిధిలో ఆన్‌షోర్, ఆఫ్‌షోర్‌లో 217 ప్రాంతాల్లో చమురు వెలికితీస్తున్నారు. ఇందులో అమలాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 158 ప్రాంతాల్లో 870 ఎకరాల్లోనిక్షపాలను వెలికితీస్తున్నారు. కొత్తపేట రెవెన్యూ డివిజన్‌లో 20 ప్రాంతాల్లో 125 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో తవ్వకాలుజరుపుతున్నారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌లో 39 ప్రాంతాల్లో 260 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిక్షపాలనువెలికితీస్తున్నారు. అయితే.. బ్లోఅవుట్ లాంటి అంశాలు చాలా చిన్నవని, చమురు, న్యాచురల్ గ్యాస్ నిక్షపాల వెలికితీతతో భూమి పొరల్లో భారీ విధ్వంసంజరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. రిగ్ పేరిట కిలోమీటర్ల మేర తవ్వి.. తిరిగిపూడ్చకుండా వదిలేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

**జిల్లావ్యాప్తంగా పూడ్చిన బావులు :** 61 మాత్రమే!నిక్షపాలవెలికితీతకు భూములను గుర్తించి.. రైతుల నుంచి 3 నుంచి 5 ఏళ్లకు లీజు ప్రాతి పదికన తీసుకుంటున్నాయ్చమురు కంపెనీలు. ఏడాదికి రెండు పంట లకు వచ్చే దిగుబడిని అంచనా వేసి ఎకరాకు 80 వేల నుంచి 85 వేలు, బీడు భూములకు 26 వేలకు పైగాచెల్లిస్తున్నారు. తవ్వకాలు పూర్తయిన తరువాత.. భూములను తిరిగి రైతులకుఅప్పగిస్తున్నారు. అయితే.. తవ్వకాలు చేసిన ప్రాంతంలో గోతులను పూర్తిగా పూడ్చిఇవ్వాలి. ఇది.. ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో.. పూడ్చివేత ఖర్చుల కింద 60 నుంచి 70 వేలు ఇస్తున్నారు. చాలామంది రైతులు.. వీటినిపూడ్చడం లేదు. చమురు నిక్షపాల వెలికితీత తర్వాత.. కోనసీమ జిల్లా వ్యాప్తంగా కేవలం61 బావులను మాత్రమేపూడ్చారు. వాటిలో అమలాపురం డివిజన్‌లో 43, కొత్తపేటలో 12, రామచంద్రపురంలో 6 ఉన్నాయి.



**చమురు తవ్వకాలతర్వాత తగ్గుతున్న దిగుబడి :** చమురు తవ్వకాల తర్వాత.. తిరిగి రైతులకు అప్పగించిన భూముల్లో.. సాగు ప్రారంభిస్తే ఒక్కసారిగాదిగుబడి తగ్గిపోతోంది. తర్వాత క్రమంగా కొంతవరకు దిగు బడి పెరుగుతోంది. కానీ.. అదేపొలం చుట్టుపక్కల ఉన్న భూముల్లో ఎకరా కు 35 బస్తాల వరకు దిగుబడి వస్తోంది. నిక్షపాల తవ్వకాల తర్వాత కనీసం 10 బస్తాల దిగుబడి తగ్గిపోతోంది. ఇక.. ఇదే ప్రాంతంలో కొబ్బరి చెట్టుకు 100 కాయలువచ్చేవని.. చమురు తవ్వకా ల తర్వాత 70 కాయలకుతగ్గిందని అధికారులే నిర్ధారించారు. కొబ్బరి కాయ సైజు కూడా తగ్గినట్లు తేల్చారు. ఇలా.. చమురు నిక్షపాల వెలికితీత కోనసీమకు గుండెకోత మిగులుస్తోంది. జిల్లాలో 1255 ఎక రాల్లో కొనసాగుతున్న తవ్వకాలు.. చాప కిందనీరులా ప్రతికూల ప్రభా వాన్ని చూపుతోంది. పైపులైన్లు ఎప్పుడు పగిలిపోతాయోనన్న భయం.. ఇక్కడి ప్రజలకు కంటికి నిద్ర లేకుండా చేస్తోంది. చమురు తవ్వకాలతో.. భూముల్లోదిగుబడి పడిపోతుండటంతోనూ మరింత ఆందోళన చెందుతున్నారు ఈ ప్రాంత రైతులు.

**క్రమంగాదెబ్బతింటున్నప్రకృతి :** , పర్యావరణం,వ్యవసాయం పాతబడిన పైపులైన్లు.. నిర్వహణ లోపాలు.. భూగర్భంలో తుప్పుపట్టిన పైపులు.. తరచుగా లీకేజీలు..ఎప్పుడు పేలతాయో తెలియని భయాలు.. ఇవన్నీ.. కోనసీమ గుండెల్లో డేంజర్ బెల్స్మోగిస్తున్నాయ్. అనేక గ్రామాల్లో ఇళ్ల మధ్య నుంచే పైపులైన్లు వెళ్లడం మరింతటెన్షన్ పెడుతోంది. కోనసీమ అంటే.. ఆంధ్రా కేరళ అంటారు. కానీ.. చమురు తవ్వకాలుఇక్కడి ప్రకృతిని, పర్యావరణాన్ని,వ్యవసాయ రంగాన్ని క్రమంగాదెబ్బ తీస్తున్నాయ్. నిరంతర తవ్వకాలు, రసాయనాల వినియోగం వల్ల.. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయ్. భూమిలో తేమ తగ్గి,చమురు జిగటు పేరుకుపోతోంది. వరి, కొబ్బరి పండించేరైతులు దిగుబడి రాక విలవిల్లాడుతు న్నారు. చమురు కంపెనీల నుంచి వెలువడే వేడి,కలుషితమైన పొగ వల్ల..కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని, కాయ సైజుతగ్గిపోతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో సాగుతున్న తవ్వకాల వల్లసాగు భూమి విస్తీర్ణం తగ్గిపోవడమే కాదు.. మిగిలిన భూమి కూడా సేద్యానికిపనికిరాకుండా పోతోంది. చమురు, సహజ వాయువునిక్షపాల వెలికితీత వల్ల.. స్థానిక పర్యావర ణం చిన్నాభిన్నమవుతోంది. జలవనరులుకలుషితం కావడం వల్ల.. చేపలు, రొయ్యల చెరువులుదెబ్బతింటున్నాయి.



**అగ్ని గుండంపైఉన్నట్లు :** అగ్ని గుండంపైఉన్నట్లుగా భయపడుతున్న కోనసీమపచ్చని ప్రకృతికి చిరునామాగా విరజిల్లే ఈ ప్రాంతం ఇప్పుడు అగ్ని గుండంపై ఉన్నట్లుగా భయపడుతోంది. నేలతల్లి గర్భం నుంచి ఎంతో విలువైన సహజ వాయువును, క్రూడ్ ఆయిల్‌ను వెలికితీస్తున్న కంపెనీలు..అదే నేల మీద బతుకుతున్న మనుషుల ప్రాణాలకు, పర్యావరణాన్ని ప్రమాదంలో పడేశాయి. కనీస భద్రత కల్పించలేకపోతున్నాయి. ఈతవ్వకాలతో.. కోనసీమ పర్యావరణంపై పడు తున్న ప్రభావం అంతా ఇంతా కాదు. చమురు కంపెనీలడ్రిల్లింగ్ కార్యకలా పాలు.. కోనసీమ పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి.డ్రిల్లింగ్ సమ యంలో వెలువడే విషపూరిత రసాయనాలు, చమురు అవశేషాలు భూమిలోకి ఇంకిపోతున్నాయి.దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయ్. గ్యాస్ లీకేజీలు, పైపులైన్ల ద్వారా బయటకొచ్చే ఉద్గారాలు వల్ల..గాలిలో కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్లాంటి ప్రమాదకర వాయువుల శాతం పెరుగుతోంది. ఇది స్థానిక ప్రజల్లో శ్వాసకోశవ్యాధులకు కారణమవుతోంది.

**ప్రజాభద్రతపై కంపెనీలు దృష్టి సారించాలనే డిమాండు :** కోట్లు విలువ చేసే సంపదను వెలికితీస్తున్నప్పుడు.. అందులో కొంత భాగమైనా స్థానిక ప్రజల భద్రతకోసం, పర్యావరణపరిరక్షణ కోసం ఖర్చు చేయాలి. కానీ.. కోనసీమలో జరుగుతున్నది వేరు. ఇక్కడ ప్రజలఆవేదనను కేవలం నష్ట పరిహారంతో తీర్చలేం. కంపెనీలు లాభాల మీద కాకుండా, ప్రజా భద్ర తపైనా దృష్టి సారించాలి. పాతబడినపైపులైన్లను తక్షణమే మార్చాలి. అధునాతన సెన్సార్ల ద్వారా లీకేజీలను ముందేగుర్తించే వ్యవస్థను ఏర్పా టు చేయాలి. వ్యవసాయానికి జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగాఅంచనా వేసి రైతులకు తగిన సాయం అందించాలి. ప్రకృతి ఇచ్చిన వనరులను వాడుకోవడం తప్పుకాదు. అయితే.. ఆ ప్రక్రియలో ప్రకృతిని, మనుషు లను బలి పెట్టడమే ఆందోళనకరమైన విషయం. అందుకే.. ఈ పరిస్థితులను మార్చాలనికోనసీమ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**గొట్టిపాటి నాగేశ్వరరావు – ఏపి బ్యూరో ప్రతినిధి**
**– ఒంగోలు 70360 00444**

## నెలల తరబడిఅదుపులోకి రాని మంటలు



ముఖ్యంగా బ్లోఅవుట్ లాంటి ఘటనలు కోనసీమ చరిత్రలో మాయ ని మచ్చలుగా మిగిలిపోయాయి. గతంలో జరిగినబ్లో అవుట్ ఘటనలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. అంతెత్తున ఎగసిపడే మంటలు..నెలల తరబడి అదుపులోకి రాకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు క్షణమొక యుగంగా గడపాల్సివచ్చింది. గ్యాస్ లీక్ వల్ల.. గాలిలో కలిసిన విషవాయులు, కురిసిన చమురు వల్ల ప్రాణనష్టంతో పాటు ఆస్తినష్టం కూడా భారీగా జరిగింది. ఇప్పటికీ.. ఎక్కడ తవ్వకాలు మొదలైనా, ఎక్కడ గ్యాస్ లీక్ వాసన వచ్చినా.. జనం ప్రాణాలుఅరచేతిలో పెట్టుకొని పరుగులు తీయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయ్. కోనసీమలోదశాబ్దాలుగా సాగుతున్న చమురు నిక్షపాల వెలికితీత వల్ల జరుగుతున్న మేలు కంటే..నష్టమే ఎక్కువని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. దేవరపల్లి,నగరం, ఇరుసుమండ.. ప్లేస్ మారుతున్నా.. విధ్వంసం మారడంలేదు. కోట్లు విలువ చేసే క్రూడ్ ఆయిల్, న్యాచురల్ గ్యాస్ తరలించుకుపోతున్నా.. ప్రజలకు భద్రత కల్పించడంలో మాత్రం అంతావిఫలమవుతున్నారు. చమురు కంపెనీల కార్యకలాపాలతో జరుగుతున్న బ్లో అవుట్‌లు, గ్యాస్ లీకేజీల వల్ల.. ఎప్పుడెలాంటి ఉపద్రవంవస్తుందో తెలియని దుర్భర పరిస్థితుల్లో కోనసీమ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఈతవ్వకాలు.. కోనసీమ ప్రాంతంలోని పర్యావరణంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది. రాబోయేతరాలకు జరిగే నష్టమేంటి?



## రాత్రి పూటప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు!



కోనసీమలో..అంతర్జాతీయ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని కంపెనీలు చెబుతున్నా, ఆచరణలో మాత్రం అలాంటివేవీ కనిపించడం లేదు.పాతబడిన పైపులైన్లను మార్చకపోవడం, నిరంతరపర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయ్. ఈ ప్రాంతంలో..రాత్రి పూట ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు. ఎక్కడ పైపులైన్ పేలుతుందో,ఎప్పుడు మంటలు ఆకాశాన్నితాకుతాయో తెలియని భయాందోళనతో ప్రజలు బతుకుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే,కాలుష్యం, వరుస ప్రమాదాల వల్ల కోనసీమ నివాసయోగ్యం కానిప్రాంతంగా మారుతుందనే ఆందోళన మొదలైంది. రాబోయే తరాలు ఈ పచ్చటి ప్రాంతాన్ని వదిలివెళ్లే దుస్థితి వచ్చినా ఆశ్చర్యపోన వసరం లేదనే పర్యావరణ వేత్తలుహెచ్చరిస్తున్నారు. కోనసీమలోని మడ అడవులు, అరుదైన పక్షులు, జలచరాలన్నీ.. ఈరసాయన కాలు ష్యానికి బలైపోతున్నాయి.

# యాషెస్ సిరీస్ విన్స్ ఆస్ట్రేలియా



మిచెల్ స్టార్క్ 31 వికెట్లు తీశాడు. ట్రావిస్ హెడ్ మూడు సెంచరీలు చేసి 629 పరుగులు సాధించాడు. అలెక్స్ క్యారీ 28 డిస్మిస్సల్స్ పూర్తి చేశాడు.బౌలింగ్, బ్యాటింగ్ మరియు ఫీల్డింగ్ ప్రదర్శనలు యాషెస్‌లో ఆస్ట్రేలియన్ల తరఫున సార్వకాలిక జాబితాలలో ఉన్నత స్థానంలో నిలిచాయి, ఇది సిడ్నీలో జరిగిన ఐదవ టెస్ట్ ఐదవ రోజున ఐదు వికెట్ల తేడాతో సాధించిన 4-1 సిరీస్ విజయంలో ఆస్ట్రేలియా ఆధిపత్యాన్ని నొక్కి చెబుతోంది."అవును, ఇది అద్భుతంగా ఉంది," అని పాట్ కమిన్స్ గైర్హాజరీలో ఐదు టెస్టుల్లో నాలుగు టెస్టులకు ఆస్ట్రేలియా తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్ వ్యక్తిగత ప్రదర్శనల గురించి అన్నాడు. "ప్రతి ఒక్కరూ వేర్వేరు సమయాల్లో రాణించారని నేను భావిస్తున్నాను. (స్టార్క్, హెడ్ మరియు క్యారీ) స్పష్టంగా అద్భుతంగా నిలిచారు, కానీ ఇతర ఆటగాళ్లు కూడా సిరీస్ పొడవునా వేర్వేరు సమయాల్లో రాణించారు, మరియు మీకు తెలుసు, అదే ఒక మంచి జట్టును తయారు చేస్తుంది."సిరీస్ ఫైనల్ ఐదవ రోజు ఉదయం ఆస్ట్రేలియన్లు ఇంగ్లాండ్‌ను 342 పరుగులకు ఆలౌట్ చేశారు మరియు విజయం కోసం 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి, 161-5తో ముగించారు, క్యారీ విజయం సాధించే పరుగులు చేయగా, కామెరాన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉస్మాన్ ఖవాజాకు గార్డ్ ఆఫ్ ఆనర్ మరియు స్టాండింగ్ ఓవేషన్‌తో వీడ్కోలు పలికారు."ఉన్నత స్థాయిలో ముగించడం చాలా బాగుంది," అని మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసి సార్వకాలిక జాబితాలో 6వ స్థానానికి ఎగబాకిన స్మిత్ అన్నాడు. "ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ దృష్ట్యా ప్రతి టెస్ట్ మ్యాచ్ యొక్క ప్రాముఖ్యత మాకు తెలుసు, కాబట్టి ఇక్కడ ఫలితం సాధించి సిరీస్ను ఉన్నత స్థాయిలో ముగించడం చాలా సంతోషంగా ఉంది."మొదటి మూడు టెస్టుల్లో విజయాలతో ఆస్ట్రేలియన్లు యాషెస్‌ను నిలబెట్టుకున్నారు, కానీ మెల్‌బోర్న్‌లో కరువును తీర్చే విజయం తర్వాత ఇంగ్లాండ్ తేడాను తగ్గించాలని నిశ్చయించుకుంది."మేము దీని కంటే చాలా మెరుగ్గా ఆడగలమని తెలిసినప్పటికీ, ఇది జీర్ణించుకోవడం కష్టమైన విషయం, కానీ... ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు, వారు ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో అద్భుతంగా ఆడారు," అని గాయపడిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. "అయితే, మనకు మనం నిజాయితీగా చెప్పుకోవాలంటే, మనం కూడా కొంత నష్టం చేసుకున్నాము."ఖవాజా వీడ్కోలు ముద్దు స్మిత్‌ను విల్ జాక్స్ బౌల్డ్ చేసిన తర్వాత ఆస్ట్రేలియా 92-3గా ఉన్నప్పుడు 39 ఏళ్ల ఈ వెటరన్ క్రీజులోకి నడిచాడు. అతనికి ఇంగ్లాండ్ ఆటగాళ్ల నుండి గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది, అతను స్టోక్స్‌తో కరచాలనం చేసి, మార్నస్ లబుషేన్‌ను కౌగిలించుకున్నాడు. అతను ప్యాడిల్ రివర్స్ స్వీప్‌తో పరుగుల ఖాతా తెరిచాడు మరియు వికెట్ కీపర్, ఫస్ట్ స్లిప్ మధ్య నుండి మరో బంతిని ఎడ్జ్ చేసి మరో 2 పరుగులు రాబట్టాడు.లబుషేన్ 20 పరుగుల వద్ద ఉన్నప్పుడు జాకబ్ బెథెల్ క్యాచ్ జారవిడవడంతో అతనికి ఒక అవకాశం లభించింది. ఆ తర్వాత జాక్స్ వేసిన తర్వాతి ఓవర్‌లో అతను 16 పరుగులు చేసి, లక్ష్యాన్ని 41 పరుగులకు తగ్గించాడు. అక్కడే ఖవాజా యొక్క 88 టెస్టుల కెరీర్ ముగిసింది, అతను జోష్ టంగ్ (3-42) వేసిన బంతిని తన వికెట్లపైకి లాగాడు.అతను ప్రేక్షకులకు అభివాదం చేసి, ఆ తర్వాత మోకరిల్లి మైదానంలో పెయింట్ చేసిన "ధంక్యూ ఉజ్జీ" అనే బోర్డు ముందు మైదానాన్ని ముద్దుపెట్టుకున్నాడు. లబుషేన్ సింగిల్ కోసం పరుగెత్తినప్పుడు క్యారీ అతన్ని వెనక్కి పంపడంతో 37 పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. 121-5 స్కోరు వద్ద ఉత్కంఠ నెలకొంది, ఆ తర్వాత క్యారీ మరియు గ్రీన్ కలిసి ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చారు.ఐదవ రోజు ఉదయం ఇంగ్లాండ్ ఐదవ రోజు 302-8 స్కోరుతో ఆటను ప్రారంభించింది, ఇది 119 పరుగుల ఆధిక్యం, మరియు మరో 40 పరుగులు జోడించింది.స్టార్క్ బెథెల్‌ను 154 పరుగులకు మరియు టంగ్‌ను (6) అవుట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు మరియు 19.9 సగటుతో 31 వికెట్లతో సిరీస్‌ను ముగించాడు, ఈ ప్రదర్శనకు అతనికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గౌరవం లభించింది.ఆస్ట్రేలియా ఛేజింగ్ వేగంగా ప్రారంభమైంది, మొదటి ఓవర్‌లోనే 10 పరుగులు చేసింది, ఆ తర్వాత హెడ్ 29 పరుగుల వద్ద డీప్‌లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు.16 పరుగుల వద్ద వివాదాస్పదమైన డీఆర్‌ఎస్ నిర్ణయం వల్ల పెద్ద ఊరట పొందిన తర్వాత, జేక్ వెదరాల్డ్ టంగ్ వేసిన షార్ట్ బంతిని సరిగ్గా అంచనా వేయలేక 34 పరుగుల వద్ద క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు.వివాదాస్పద నిర్ణయం ఆ డీఆర్‌ఎస్ నిర్ణయం సిరీస్‌లోని చివరి రోజుకు మరింత ఉత్కాహాన్ని జోడించింది.బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో వెదరాల్డ్‌కు వ్యతిరేకంగా వచ్చిన క్యాచ్ బిహైండ్ అప్పీల్‌పై అంపైర్ అహ్సాన్ రజా ఇచ్చిన నాటౌట్ నిర్ణయాన్ని ఇంగ్లాండ్ సమీక్షించింది.బంతి వెదరాల్డ్ బ్యాట్ అంచును దాటి వికెట్ కీపర్ వద్దకు వెళ్తేటప్పుడు స్వల్ప శబ్దం వచ్చినట్లు డీఆర్‌ఎస్ టెక్నాలజీ చూపించింది. కానీ టీవీ అంపైర్ కుమార్ ధర్మసేన తగిన ఆధారాలు లేవని భావించి, అసలు నిర్ణయాన్ని సమర్థించాడు.స్టేడియం స్క్రీన్‌లపై డీఆర్‌ఎస్ రీప్లేలను చూసిన తర్వాత ఇంగ్లాండ్ ఆటగాళ్లు దిగ్భ్రాంతికి గురయ్యారు, మరియు కార్స్ వివరణ కోరుతూ అంపైర్ రజా వద్దకు వెళ్లడంతో, స్టోక్స్ జోక్యం చేసుకుని అతన్ని అక్కడి నుండి పక్కకు తీసుకెళ్లాల్సి వచ్చింది. స్టోక్స్ ప్రశాంతంగా అంపైర్ వద్దకు వెళ్లి, నిర్ణయం తీసుకునే ప్రక్రియ గురించి చర్చించి, ఆటను కొనసాగించాడు. ప్రేక్షకుల రికార్డు ఐదవ టెస్ట్ యొక్క ఐదు రోజులలో మొత్తం ప్రేక్షకుల సంఖ్య 211,032, ఇది సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు ఒక రికార్డు.

# సింధు గెలుపు బోణీ



గాయం నుంచి కోలుకొని కొత్త సీజన్లో తొలి టోర్నీ ఆడుతున్న భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు గెలుపు బోణీ చేసింది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్‌1000 టోర్నీలో సింధు క్వార్టర్ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 21-14, 22-20తో సుంగ్ షువో యున్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించింది. 51 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రెండు గేముల్లోనూ ఒకదశలో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ షట్లర్ ఆ తర్వాత తేరుకోవడం గమనార్హం. తొలి గేమ్లో 6-9తో వెనుకబడ్డ దశలో సింధు ఒక్కసారిగా చెలరేగి వరుసగా 10 పాయింట్లు గెలిచి 16-9తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో తొలి గేమ్ను దక్కించుకుంది. రెండో గేమ్ ఆరంభంలో 3-5తో వెనుకబడ్డ సింధు ఆ తర్వాత కోలుకొని 15-11తో ఆధిక్యంలోకి వచ్చింది.ఈ తరుణంలో సుంగ్ షువో వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి స్కోరును 15-15తో సమం చేసింది. ఆ తర్వాత స్కోరు 20-20 వద్ద సింధు వరుసగా రెండు పాయింట్లు నెగ్గి గేమ్తోపాటు మ్యాచ్ను సొంతం చేసుకుంది. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 9వ ర్యాంకర్ టొమోకా మియాజాకి (జపాన్)తో సింధు తలపడుతుంది. ముఖాముఖి రికార్డులో ఇద్దరు 1-1తో సమంగా ఉన్నారు.

సాత్విక్-చిరాగ్ జంట శుభారంభం:పురుషుల డబుల్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) జోడీ శుభారంభం చేయగా... హరిహరన్-అర్జున్ (భారత్) ద్వయం తొలి రౌండ్లో వెనుదిరిగింది. సాత్విక్-చిరాగ్ జంట 21-13, 21-15తో లీ జె హుయ్-యాంగ్ పో సువాన్ (చైనీస్ తైపీ) జోడీపై గెలిచింది. హరిహరన్-అర్జున్ జంట 10-21, 20-22తో హిరోకి మిడోరికావా-క్యోహీ యామాషిటా (జపాన్) చేతిలో ఓడిపోయింది.

మహిళల డబుల్స్లో భారత జోడీల కథ ముగిసింది. పుల్లెల గాయత్రి-త్రిసా జాలీ... కవిప్రియ సెల్వంఅసిమ్రాన్... రుతుపర్ణ-శ్వేతపర్ణ పాండా జోడీలు తొలి రౌండ్లోనే నిష్క్రమించాయి. గాయత్రి-త్రిసా 9-21, 23-21, 19-21తో ఫెబ్రియానా కుసుమ-మెలిసా (ఇండోనేసియా) చేతిలో... కవిప్రియ-సిమ్రాన్ 12-21, 11-21తో యుకి ఫుకుషిమా-మయు మత్సుమోటో (జపాన్) చేతిలో... రుతుపర్ణ-శ్వేతపర్ణ 11-21, 9-21తో టాన్ పియర్లీ-థినా మురళీధరన్ (మలేసియా) చేతిలో ఓటమి పాలయ్యారు.

రుత్విక-రోహన్ జోడీ అవుట్ : మిక్స్ డబుల్స్ విభాగంలోనూ భారత జోడీల పోరాటం ముగిసింది. తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్)... అమృత-అశిత్ సూర్య... తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల జంటలు తొలి రౌండ్లోనే వెనుదిరిగాయి. రుత్విక-రోహన్ 10-21, 17-21తో జియాంగ్ జెన్ బాంగ్-వెయ్ యా జిన్ (చైనా) చేతిలో... అమృత-అశిత్ 11-21, 9-21తో పువానరేచ్-పెలాప్ (థాయ్‌లాండ్) చేతిలో, తనీషా-ధ్రువ్ 15-21, 21-18, 15-21తో ప్రెస్లీ-జెనీ గాయ్ (అమెరికా) చేతిలో పరాజయం పాలయ్యారు.

# వైభవ్ సూర్యవంశీ సంచలనం



భారత క్రికెట్లోకి దూసుకువచ్చిన సరికొత్త సంచలనం పేరు వైభవ్ సూర్యవంశీ. తోటి పిల్లలంతా స్కూల్ చదువుతో బిజీగా ఉంటే... అతడు మాత్రం అద్భుత బ్యాటింగ్తో ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేస్తున్నాడు. పద్నాలుగేళ్ల వయసుకే ఇప్పటికే ఆరు దేశాల్లో ఆరు సెంచరీలు చేసి మరో 'మాస్టర్ బ్లాస్టర్'గా నీరాజనాలు అందుకుంటున్నాడు. దూకుడైన ఆటకు మారుపేరైన వైభవ్ సూర్యవంశీ (ఐపీఎల్ రాజస్థాన్ రాయల్స్). భారత అండర్-19 జట్టు కెప్టెన్గానూ అరంగేట్రంలోనే అదరగొట్టాడు. సౌతాఫ్రికా అండర్-19 జట్టుతో బుధవారం ముగిసిన మూడు మ్యాచ్ యూత్ వన్డే సిరీస్ను 3-0తో క్లీన్స్వీప్ చేశాడు. ఆఖరి వన్డేలో విధ్వంసకర శతకం బాది.. మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నాడు.

సెంచరీల మోత

చెన్నై వేదికగా 2024లో ఆస్ట్రేలియా అండర్-19 జట్టు (104)తో యూత్ టెస్టులో శతక్కొట్టిన వైభవ్.. ఐపీఎల్-2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున గుజరాత్ టైటాన్స్(101)పై సెంచరీ సాధించాడు. గతేడాది ఇంగ్లండ్ గడ్డ మీద యూత్ వన్డేలో శతకం (143) నమోదు చేసిన ఈ లెఫ్టాండర్ బ్యాటర్.. ఆస్ట్రేలియాలో యూత్ టెస్టులోనూ (113) శతక్కొట్టాడు.

ఇక ఇండియా-ఎ తరఫున దోహా వేదికగా యూఏఈపై టీ20 సెంచరీ (144) సాధించిన వైభవ్ సూర్యవంశీ.. తన సొంతజట్టు బిహార్ తరఫున దేశీ క్రికెట్లో మహారాష్ట్రపై టీ20 శతకం (108) సాధించాడు. అనంతరం దుబాయ్లో యూఏఈ అండర్-19 జట్టుతో యూత్ వన్డేలో (171)లోనూ శతక్కొట్టిన ఈ ఓపెనింగ్ బ్యాటర్.. ఇటీవల విజయ్ హజారే వన్డే టోర్నీలో అరుణాచల్ ప్రదేశ్పై (190) భారీ శతకం సాధించాడు. తాజాగా సౌతాఫ్రికాతో మూడో యూత్ వన్డేలో 127 పరుగులతో సత్తా చాటాడు.

ఆరు దేశాల్లో ఆరు సెంచరీలు : ఇలా భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, ఖతార్, యూఏఈ, సౌతాఫ్రికా దేశాల్లో సెంచరీలు చేసి.. తాను ఎక్కడైనా బ్యాట్ ఝుళిపించగలనని నిరూపించుకున్నాడు. ఈ నేపథ్యంలో త్వరలోనే వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ విషయంపై భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందిస్తూ.. "171(95), 50(26), 190(84), 68(24), 108(61), 46(25) & 127(74)... గత మూడ్నెళ్ల రోజులుగా లిస్ట్-ఏ, అండర్-19 క్రికెట్లో వైభవ్ సూర్యవంశీ సాధించిన స్కోర్లు ఇవి. ఏంటి తమ్ముడూ ఇది!

ఇదంతా ఏంటి తమ్ముడూ?... శాంపిల్ చూపించావా? మున్ముందు ఇంతకంటే గొప్పగా చెలరేగిపోతావా?.. 14 ఏళ్ల వయసున్న పిల్లడు ఇలా ఆడుతున్నాడంటే నమ్మశక్యంకావడం లేదు. అతడి ఆటను వర్ణించేందుకు మాటలు రావడం లేదు. సంజూ శాంసన్ స్థానంలో అండర్-19 వరల్డ్కప్-2026లో అతడు షోటాపర్ కాబోతున్నాడు. ఆ తర్వాత ఐపీఎల్.. రాజస్థాన్ రాయల్స్ సంజూ శాంసన్ స్థానంలో పూర్తి స్థాయి ఓపెనర్గా బరిలోకి దిగబోతున్నాడు.

వచ్చే నాలుగు నెలలు మనకు వైభవ్ జాతరే!

అతడి పట్టుదల, టెంపర్మెంట్, పరుగుల దాహం.. మనకు సరికొత్త అనుభూతి పంచబోతోంది" అంటూ అశ్విన్.. వైభవ్ ఆకాశానికెత్తాడు. ఐపీఎల్-2026లో రాజస్థాన్ ఓపెనర్గా సంజూ స్థానాన్ని ఈ చిచ్చరపిడుగు భర్తీ చేస్తాడని అంచనా వేశాడు.ఓపెనింగ్ స్థానానికి ఎసరు ఈ నేపథ్యంలో కొంతమంది నెటిజన్లు మరో అడుగు ముందుకు వేసి.. భారత టీ20 జట్టులోనూ సంజూ ఓపెనింగ్ స్థానానికి వైభవ్ ఎసరుపెట్టబోతున్నాడని కామెంట్లు చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్-2026లో సత్తా చాటితేనే సంజూ స్థానం పదిలంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

ఒకవేళ అన్నీ కలిసొచ్చి ఈ ఏడాదే గనుక వైభవ్ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేస్తే.. క్రికెట్ దేవుడు, దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండుల్కర్ పేరిట ఉన్న రికార్డు బద్దలవడం ఖాయం. సచిన్ పదహారేళ్లకు టీమిండియా తరఫున అరంగేట్రం చేస్తే.. వైభవ్ పద్నాలుగు- పదిహేనేళ్ల వయసులోనే ఈ ఘనత సాధించే అవకాశం ఉంది.

# తిలక్ వర్మకు శస్త్రచికిత్స



భారత బ్యాటర్ తిలక్ వర్మ గజ్జల్లో తీవ్రమైన నొప్పికి కారణమైన సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీంతో అతను న్యూజిలాండ్తో జరగబోయే టీ20 అంతర్జాతీయ సిరీస్కు దూరమవనున్నాడు. అంతకుకాదు, వచ్చే నెలలో జరగబోయే టీ20 ప్రపంచ కప్లోని మొదటి రెండు మ్యాచ్లకు కూడా అతను అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై తీవ్ర సందేహం నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ వన్డే ఛాంపియన్షిప్లో హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతున్న 23 ఏళ్ల తిలక్ వర్మ, రాజ్కోట్లో తీవ్రమైన నొప్పిగా ఉందని ఫిర్యాదు చేయడంతో అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. న్యూజిలాండ్తో ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ జనవరి 21న నాగ్పూర్లో ప్రారంభమవుతుంది."విజయ్ హజారే టోర్నమెంట్లో హైదరాబాద్ జట్టులో భాగంగా ఉన్న తిలక్ వర్మకు రాజ్కోట్లో తీవ్రమైన వృషణాల నొప్పి వచ్చింది. అతడిని గోకుల్ ఆసుపత్రికి తరలించగా, స్కానింగ్లో వృషణాల మెలిక (అకస్మాత్తుగా, తీవ్రమైన నొప్పి) ఉన్నట్లు నిర్ధారణ అయింది మరియు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు," అని బీసీసీఐ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు."మేము నిపుణుల అభిప్రాయం తీసుకున్నాము, వారు కూడా అదే విషయాన్ని ధృవీకరించారు. తిలక్కు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది మరియు ఇప్పుడు అతను బాగానే ఉన్నాడు."వైద్య బృందంతో చర్చించిన తర్వాత, అతని కోలుకోవడం మరియు తిరిగి మైదానంలోకి రావడానికి పట్టే సమయం గురించి మాకు మరింత సమాచారం అందిన వెంటనే మీకు తెలియజేస్తాము," అని ఆయన తెలిపారు.వర్మ న్యూజిలాండ్తో సిరీస్కు దూరమవడం ఖాయమని విశ్వసనీయంగా తెలిసింది. భారత్ మరియు శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ప్రపంచ కప్ ఫిబ్రవరి 7న ప్రారంభమవుతుంది. భారత్ తమ తొలి మ్యాచ్లో ముంబైలో యూఎస్ఏతో తలపడుతుంది. సహ-ఆతిథ్య దేశం ఫిబ్రవరి 12న ఢిల్లీలో నమీబియాతో తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది.

# ఇంటర్ మిలన్ అగ్రస్థానం



బుధవారం పార్మాపై 2-0 తేడాతో గెలిచిన తర్వాత సెరీ-ఎలో అగ్రస్థానంలో ఉన్న ఇంటర్ మిలన్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉండి, ప్రత్యర్థి నాపోలి వెరోనాతో 2-2తో హోమ్ డ్రాగా పోరాడింది. ఫెడెరికో డిమార్కో హాఫ్ టైమ్కు ముందు గోల్ చేయగా, పియో ఎస్పొసిటో ఆలస్యంగా రెండో గోల్ చేశాడు, ఆ తర్వాత మార్కస్ తురామ్ స్ట్రైక్ వీడియో సమీక్ష తర్వాత నిరాకరించబడింది. ఇంటర్ పాయింట్ల పట్టికలో... ఇంటర్ నాపోలితో 38 పాయింట్లతో సమానంగా ఉండటంతో వారి ఆధిక్యాన్ని ఒక పాయింట్కు తగ్గించవచ్చు.ఈరోజు గెలవడం చాలా ముఖ్యం మరియు మేము అదే చేశాము, ఇప్పుడు మనం ఆదివారం మ్యాచ్ గురించి ఆలోచించడం ప్రారంభించవచ్చు" అని డిమార్కో డాజ్న్‌కి చెప్పాడు.ఆదివారం నాపోలితో జరిగిన మ్యాచ్ దృష్ట్యా తురామ్ స్థానంలో ఆట ప్రారంభించిన పియో ఎస్పోసిటో 29వ నిమిషంలో క్రాస్బార్ను తాకగా, పార్మా పాత బాలుడు ఆంగే-యోన్ బోనీ హ్యాండ్బాల్ కోసం ఆలస్యంగా గోల్ చేయడంతో ఇంటర్ మరింత సులభంగా గెలవగలిగింది.కానీ రెండవ అర్ధభాగం మధ్యలో రాత్రి ఉత్తమ అవకాశాన్ని వృథా చేసింది పెటార్ సుసిక్, లౌటారో మార్టినెజ్ క్రాస్ చేసిన బంతిని ఏదో విధంగా వైడ్ షాట్ చేశాడు.చివరికి అది పట్టింపు లేదు మరియు ఇంటర్ ఇప్పుడు తమ మరియు నాపోలి మధ్య ఆరోగ్యకరమైన పరిస్థితిని కలిగి ఉంది, వారు నేపుల్స్లో డ్రాగా ముగించడానికి హెల్లాస్ వెరోనాతో రెండు గోల్స్ వెనుకబడి ఉన్నప్పటికీ తిరిగి పోరాడాల్సి వచ్చింది.నాపోలి స్లిప్ రెండవ అర్ధభాగం ప్రారంభంలో స్కాట్ మెక్టోమినే హెడర్తో పోరాటం ప్రారంభించిన తర్వాత, గియోవన్నీ డి లోరెంజో ఒక పాయింట్ను సాధించడానికి చివరి నిమిషాల మిగిలి ఉండగానే అద్భుతమైన లెవలర్ను కైవసం చేసుకున్నాడు."సానుకూల విషయం ఏమిటంటే మేము రెండు గోల్స్ వెనుకబడి తిరిగి వచ్చాము కానీ అది సరిపడ ఫలితం కాదు... 2026లో మా మొదటి మ్యాచ్ మా అభిమానుల ముందు గెలవాలని మేము కోరుకున్నాము" అని డి లోరెంజో డాజ్నీకి చెప్పాడు."గోల్ చేసినందుకు నేను ఒక పట్టు సంతోషంగా ఉన్నాను కానీ అది సరిపోదు."ఇంటర్ విజయం నాపోలిపై ఒత్తిడిని పెంచింది, ముఖ్యంగా అంటోనియో కాంటే జట్టును ప్రభావితం చేస్తున్న గాయాల సంక్షోభం దృష్ట్యా.ఆండ్రీ-ఫ్రాంక్ అంగుయిస్సా మరియు రొమేలు లుకాకు స్టాండ్స్లో ఉండగా, స్టార్ సమ్మర్ సైనింగ్ కెవిన్ డి బ్రూయిన్ ఇప్పటికీ లేరు, దాదాపు ప్రతి మ్యాచ్లో చిన్న చిన్న గాయాల సమస్యలను కలిగిస్తున్నాయి.సీజన్లో మెక్టోమినే చేసిన మూడవ లీగ్ గోల్ వెరోనా గోల్ను దాదాపు దారితీసింది, కానీ ఎలా- చెక్ తర్వాత హ్యాండ్బాల్ కారణంగా రాస్మస్ హొజ్లుండ్కు పెనాల్టీ విధించబడినప్పుడు 72వ నిమిషంలో ఈక్వలైజర్ నిరాకరించబడింది.అమీర్ రహ్మానీ కూడా ఆఫ్సైడ్ కారణంగా ఒక గోల్ కొట్టబడిన తర్వాత, కెప్టెన్ డి లోరెంజో మ్యాచ్ నుండి ఏదో ఒకదాన్ని కాపాడుకున్నాడు మరియు ఈ సీజన్లో నాపోలి యొక్క అజేయమైన హోమ్ రికార్డును కొనసాగించాడు.బోలోగ్నాలో 2-0 విజయంతో రోఫెల్ పల్లాడినో ఆధ్వర్యంలో అట్లాంటా తమ పునరుజ్జీవనాన్ని కొనసాగించింది, గాయపడిన జియాన్లూకా స్కామాక్కా స్థానంలో నికోలా క్రిస్టోవిక్ రెండు గోల్స్ చేశాడు.ప్రతి అర్ధభాగంలోనూ క్రిస్టోవిక్ తెలివైన లో ఫినిషింగ్ సాధించి, బోలోగ్నా కంటే పైన ఉన్న అట్లాంటాను ఏడో స్థానానికి నెట్టింది, అయితే గత ఛాంపియన్స్ లీగ్ స్థానంలో నాల్గవ స్థానంలో ఉన్న జువెంటస్ ఎనిమిది పాయింట్లు వెనుకబడి ఉంది.అట్లాంటా కొత్త జట్లుగా కనిపిస్తున్నప్పటికీ, బోలోగ్నా ఇటాలియన్ సూపర్ కప్తో పాల్గొనడం వల్ల వారి చేతిలో ఒక ఆట ఉన్నప్పటికీ, నవంబర్ చివరి నుండి గెలవకపోవడంతో పట్టికలో పడిపోతోంది.లాజియోతో జరిగిన ఉత్కంఠభరితమైన 2-2 డ్రాలో పెడ్రో స్ట్రహీ-టైమ్ పెనాల్టీ ద్వారా ఫియోరెంటీనా సీజన్లో రెండవ విజయంజెనోవా రెండు పాయింట్లు వెనుకబడి ఉంది.

# జాతీయ షూటింగ్ కోచ్‌పై పోక్సో కేసు



ఫరీదాబాద్లోని ఒక హోటల్లో 17 ఏళ్ల జాతీయ స్థాయి మహిళా షూటర్పై లైంగిక దాడికి పాల్పడిన ఆరోపణలపై జాతీయ షూటింగ్ కోచ్ అంకుష్ భరద్వాజ్పై హర్యానా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి కుటుంబం ఇచ్చిన వివరణాత్మక ఫిర్యాదు ఆధారంగా ఈ చర్య తీసుకున్నారు. మంగళవారం ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది మరియు దర్యాప్తు జరుగుతోంది, ఇందులో సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయడం మరియు సీసీటీవీ ఫుటేజీని సేకరించే ప్రయత్నాలు కూడా ఉన్నాయి. ఎఫ్ఐఆర్ ప్రకారం, ఈ సంఘటన న్యూఢిల్లీలోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్లో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ పోటీల సమయంలో జరిగింది. భరద్వాజ్ ఆమె ప్రదర్శనను మూల్యాంకనం చేసే నెపంతో ఫరీదాబాద్లోని ఒక హోటల్ గదిలో ఆ షూటర్పై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు అతనిపై ఎన్ఐటి ఫరీదాబాద్లోని మహిళా పోలీస్ స్టేషన్లో లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టంలోని సెక్షన్ 6 మరియు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 351(2) కింద కేసు నమోదు చేశారు."కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మైనర్ బాలిక ఆరోపణలను ధృవీకరించడానికి సంఘటన సంబంధాల అధికారి యశ్పాల్ యాదవ్ అన్నారు.

# సూర్య సినిమా

## మన శంకర వర ప్రసాద్ గారు
# ఆల్రెడీ సూపర్ హిట్

### వెంకటేష్‌తో కాంబినేషన్ అదిరిపోతుంది - మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వర ప్రసాద్ గారుతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తుండగా, శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సినిమా ప్రమోషన్‌లు అద్భుతంగా జరుగుతున్నాయి. ట్రైలర్, పాటలు సినిమా పై అంచనాలను భారీగా పెంచాయి. మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. మెగా ఫ్యాన్స్ అందరికీ హృదయపూర్వక నమస్కారం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు, ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ సంక్రాంతి కేవలం శంకర వరప్రసాద్ దే కాదు.. మొత్తం తెలుగు సినిమా పరిశ్రమది అవ్వాలని కోరుకుంటున్నాను. ప్రభాస్ రాజాసాబ్, నా తమ్ముడు రవితేజ సినిమా, మా ఇంట్లో చిన్నప్పుడు నుంచి సరదాగా తిరుగుతూ పెరిగిన శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి, నన్ను గురువుగా భావిస్తూ నా శిష్యుడుగా ఉన్న నవీన్ సినిమా..అన్ని సినిమాలు ఈ సంక్రాంతికి సూపర్ హిట్ అవ్వాలని, తెలుగు చిత్రం పరిశ్రమ సుభిక్షంగా ఉండాలని ఆశిస్తున్నాను.



## రాజా సాబ్‌కు మొదటి రోజు గ్లోబల్‌గా
# రూ.100 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ రాజా సాబ్. ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. రాజా సాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు ఈ నెల 9న రాజా సాబ్ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ – రాజా సాబ్ ఈవెంట్ కోసం అన్ని భాషల నుంచి వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. మూడేళ్ల క్రితం రాజా సాబ్ జర్నీ మొదలైంది. మొదట హారర్ కామెడీ చేయాలని అనుకున్నాం. ఆ తర్వాత మరింత స్కేల్ పెంచి హారర్ ఫాంటసీగా మార్చాం. భారీ సెట్స్ నిర్మించాం. ఇప్పటిదాకా మన ఇండియన్ సినిమాలో ఇంత హ్యూజ్ హారర్ ఫాంటసీ మూవీ రాలేదు. ఒక ప్రెస్టీజియస్ మూవీగా రాజా సాబ్ ను ప్రొడ్యూస్ చేయడంలో మేము సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. హారర్, కామెడీ, రొమాన్స్, యాక్షన్, ఎమోషన్ అన్నీ ఈ మూవీ కథలో బాగా కుదిరాయి. టెక్నికల్ గా మేకింగ్ గ్రాండియర్ కు తగిన అన్ని ఎలిమెంట్స్ మూవీలో బ్యాలెన్స్ గా ఉంటాయి. అవన్నీ మీరు మూవీలో చూసి ఎంజాయ్ చేస్తారు. తెలుగు స్టేట్స్ లో అద్భుతమైన బజ్ రాజా సాబ్ కు ఉంది. నార్త్ లో కూడా బెస్ట్ రీచింగ్, బజ్, అప్పీల్ కనిపిస్తోంది. కర్ణాటకలో చాలా బాగుంది. తమిళనాట మాకే కాదు ఏ మూవీకి కూడా భారీ రిసెప్షన్ ఉండదు. తమిళనాట 150 నుంచి 200 స్క్రీన్స్ ప్రస్తుతం లభించాయి. నార్త్ ఇండియాలో 4500 స్క్రీన్స్ లో రాజాసాబ్ రిలీజ్ అవుతోంది. ఏపీలో టికెట్ రేట్స్ హైక్ ఇచ్చారు, తెలంగాణలో రేపటికి అనుమతి వస్తుందని ఆశిస్తున్నాం. కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చింది. సంక్రాంతికి 11 సినిమాలు వస్తున్నాయి. అన్నింటికీ థియేటర్స్ కావాలి కాబట్టి పోటీ ఉంది. 8వ తేదీ నుంచి అన్ని ఏరియాల్లో రాజా సాబ్ కు మంచి థియేటర్స్ ఉంటాయి. ప్రభాస్ గారు బాహుబలి ముందు ఎలా కనిపించారో అలా రాజా సాబ్ లో ఆయన్ని చూడబోతున్నారు. సినిమా చివరి 40 నిమిషాలు ఒక గ్లోబల్ మూవీ ఇంపాక్ట్ ఇస్తుంది. మరో 5 నిమిషాల ఫాంటసీ ఎలిమెంట్ ను పండుగ టైమ్ లో యాడ్ చేయబోతున్నాం. రాజా సాబ్ కు మొదటి రోజు గ్లోబల్ గా 100 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు వస్తాయని ఆశిస్తున్నాం అన్నారు.

## పండగకు అల్లుడు వస్తున్నాడు.. ఆకట్టుకుంటున్న
# అనగనగా ఒక రాజు ట్రైలర్



మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి, ఈ సంక్రాంతికి తన తదుపరి చిత్రం అనగనగా ఒక రాజుతో అలరించనున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. అసలుసిసలైన పండగ చిత్రంగా 2026, జనవరి 14న థియేటర్లలో అడుగుపెట్టనున్న అనగనగా ఒక రాజుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి నుంచి ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది ఈ చిత్రం. ప్రోమోలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ ను విడుదల చేసింది చిత్ర బృందం. దాదాపు మూడు నిమిషాల నిడివితో రూపొందిన అనగనగా ఒక రాజు ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. కింగ్ నాగార్జున అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనగనగా ఒక రాజు.. ఆ రాజుకి చాలా పెద్ద మనసు. ఆ మనసులోకి ధగధగా మెరిసిపోయే నగలు వేసుకొని యువరాణి దిగింది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమైంది. ఊరి పెద్దమనిషిలా బుల్లెట్ బండి మీద నవీన్ పొలిశెట్టి పాత్రను పరిచయం చేసిన తీరు బాగుంది. నోట్ల కట్టను గుడిలోని హుండీలో వేయబోతూ కన్నాన్ని పెద్దది చేయండి అని పూజారితో చెప్పడం భలే ఉంది. ట్రైలర్ లోని ప్రతి సంభాషణ గిలిగింతలు పెడుతోంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది మా టీమ్ అందరి ఏడాదిన్నర కష్టం. ఈ సంక్రాంతికి మీ కుటుంబంతో కలిసి చూసి ఎంజాయ్ చేసేలా సినిమాని రూపొందించాం. మొదటి నుంచి చివరివరకు నవ్వుతూనే ఉంటారు. అదే సమయంలో అందమైన భావోద్వేగాలు కూడా ఉంటాయి. దర్శకుడు మారి మొదటి సినిమా అయినా చాలా బాగా తెరకెక్కించారు. ఈ సంక్రాంతికి నా అభిమాన హీరోలు ప్రభాస్ గారు, చిరంజీవి గారు, రవితేజ గారి సినిమాలు కూడా విడుదలవుతున్నాయి. అన్ని సినిమాలు విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నాకు జరిగిన ఒక రోడ్డు ప్రమాదం వల్ల నా సినిమా రావడం ఆలస్యమైంది. ఆ లోటుని భర్తీ చేసేలా అనగనగా ఒక రాజు సినిమా రెట్టింపు వినోదాన్ని అందిస్తుంది. అన్నారు.

## పూలే ప్రతి ఒక్కరిలో సేవా స్ఫూర్తి కలిగిస్తుంది



భారతజాతి గర్వించదగ్గ గొప్ప సామాజిక సంస్కర్తలు మహాత్మ పూలే, సావిత్రీబాయి పూలే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా పూలే. ఈ చిత్రంలో ప్రతీక్ గాంధీ, పత్రలేఖ పాల్ ప్రధాన పాత్రల్లో నటిం చారు. అనంత్ మహదేవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా హిందీలో గతేడాది విడుదలై ఘన విజయం సాధించింది. ప్రముఖ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర పూలే చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రదర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఘన విజయం సాధించిన నేపథ్యంలో తన కృతజ్ఞతను తెలియజేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు నిర్మాత, జర్నలిస్ట్ పొన్నం రవి చంద్ర. ఈ కార్యక్రమంలో పూలే సినిమాకు పనిచేసిన ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, ప్రముఖ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ – మన ఆడబిడ్డలు చదువుకుని గొప్ప స్థాయికి వెళ్తున్నారంటే కారణం సావిత్రీబాయి పూలే ఎన్నో ఏళ్ల కిందట చేసిన కృషి కారణం. సమాజంలోని ఎన్నో దురాచారాలను రూపుమా పేందుకు పూలే దంపతులు పోరాటం చేసి, సమాజ హితం కోసమే తమ జీవితాలను అంకితం చేశారు.

## ఓం శాంతి శాంతి శాంతి
## హార్ట్ టచ్చింగ్ థీమ్ సాంగ్



ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా అలరిస్తున్నారు. ఆయన లీడ్ రోల్ లో నటిస్తున్న చిత్రం ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ.ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్ , నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ సిన్నారి కోన సాంగ్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెకండ్ సింగిల్ ఓం శాంతి శాంతి శాంతిః థీమ్ సాంగ్ రిలీజ్ చేశారు. ప్రతి మహిళకు అంకితంగా నిలిచే ఈ పాటని జయ్ కృష్ణ హార్ట్ టచ్చింగ్ గా కంపోజ్ చేశారు. అభయ్ జోధ్‌పుర్కర్ వోకల్స్ మరింత ఎమోషన్‌ని యాడ్ చేశాయి. భరద్వాజ్ గాలి రాసిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి పదం మనసుని హత్తుకొని సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశాయి.

# నేను రెడీ
## అంటున్న హవీష్



నువ్విలా, జీనియస్, రామ్ లీల, సెవెన్ వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో హవిష్, దర్శకుడు త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. సినిమా చూపిస్తా మామ, నేను లోకల్, ధమాకా, మజాకా వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన నేను రెడీ చిత్రాన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. హర్నిక్స్ ఇండియా బ్యానర్‌పై నిఖిల కొనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా టీజర్‌కు సంబంధించి చిత్ర బృందం ఒక ముఖ్యమైన అప్‌డేట్‌ను రివిల్ చేసింది. రేపు (జనవరి 9వ తేదీ) రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ ప్రదర్శిస్తున్న అన్ని థియేటర్లలో ఈ టీజర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. సంక్రాంతి బరిలో ఉన్న ఈ పెద్ద సినిమాతో పాటు టీజర్ విడుదల కావడం వల్ల మ్యాసీవ్ రీచ్ లభించనుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో కూడా త్వరలోనే విడుదల చేయనున్నారు. టీజర్ పోస్టర్‌లో హవిష్ ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. కళ్లజోడు ఆయన లుక్‌కు ఇంటెలెక్చ్యువల్ టచ్‌తో పాటు ఫెరోషియస్ ఎడ్జ్‌ను యాడ్ చేస్తోంది.

## శోభిత ధూళిపాల ముఖ్యపాత్రలో
## క్రైమ్ సస్పెన్స్ డ్రామా
# చీకటిలో



చంద్ర పెమ్మరాజు రచనా సహకారంతో శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన చిత్రం చీకటిలో సురేష్ ప్రొడక్షన్ ప్రై.లి. బ్యానర్ పై డి. సురేష్ బాబు నిర్మించగా ప్రైమ్ ఒరిజినల్ సినిమాగా రానుంది. భారతదేశపు ప్రేక్షకుల అత్యంత పాత్రను పొందిన ప్రైమ్ వీడియో ఈ ప్రైమ్ ఒరిజినల్ తెలుగు సినిమా చీకటిలో ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీగా జనవరి 23 ను ప్రకటించింది. హైదరాబాద్ నేపథ్యములో చిత్రీకరించబడిన ఈ క్రైమ్ సస్పెన్స్ సినిమా, సంధ్య అనే ఒక ట్రూ క్రైమ్ పాడ్కాస్టర్ చుట్టూ తిరుగుతుంది. సంధ్య పాత్రను శోభిత ధూళిపాల పోషించారు. ఆమె నగరములో జరిగే కొన్ని దారుణమైన చీకటి రహస్యాలను వెలికితీస్తుంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సురేష్ ప్రొడక్షన్స్ ప్రై. లి. బ్యానర్ పై డి. సురేష్ బాబు నిర్మించగా ఈ చిత్రానికి చంద్ర పెమ్మరాజు రచనా సహకారం అందించారు. ఈ చిత్రములో ప్రధాన పాత్రలలో శోభిత ధూళిపాలతో పాటు విశ్వదేవ్ రాచకొండ కనిపించనున్నారు. వెంట చైతన్య విశాలక్ష్మి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ ఇతరులు కీలక పాత్రలు పోషించారు. ఈ తెలుగు ఒరిజినల్ సినిమా ప్రైమ్ వీడియో భారతదేశములో అలాగే ప్రపంచవ్యాప్తంగా 240 పైగా దేశాలలో జనవరి 23న ప్రీమియర్ అవుతుంది. ఎప్పుడు సందడిగా ఉండే హైదరాబాద్ నేపథ్యములో సాగే కథతో, చీకటిలో ఒక అద్భుతమైన తెలుగు ఒరిజినల్ క్రైమ్ సస్పెన్స్ సినిమాగా నిలుస్తుంది. ఇందులో సంధ్య అనే ట్రూ క్రైమ్ పాడ్కాస్టర్, తన వద్ద శిక్షణ పొందుతున్న వ్యక్తి అనుమానాస్పద మృతికి న్యాయం చేయాలనే అలుపెరగని ప్రయత్నములో, దారుణమైన నేరాల గురించి కనిపెడుతుంది. చీకటిలో నిర్మాత డి. సురేష్ బాబు తన అభిప్రాయాలను పంచుకుంటూ... చీకటిలో ఒక భావోద్వేగాలు నిండిన సస్పెన్స్ డ్రామా. చీకటిని ఎదుర్కోవడానికి, నిజాలు మాట్లాడటానికి కావలసిన ధైర్యాన్ని ఇది అన్వేషిస్తుంది. ఈనాటి సమాజములో ఇది మనకెంతో అవసరం. ఈ అమెజాన్ ఒరిజినల్ కోసం ప్రైమ్ వీడియోతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవాన్ని ఇచ్చింది.

# సారా అర్జున్ రేర్‌ఫీట్



కొన్ని సినిమాలు కొంతమంది నటీనటులను ఎక్కడికో తీసుకెళ్తాయి. అప్పటివరకు ఉన్న క్రేజ్, మార్కెట్ ను తాము నటించిన కొన్ని సినిమాలు విపరీతంగా పెంచుతాయి. అలా ఇప్పటికే ఎన్నో సినిమాలు ఎంతో మంది నటీనటులకు మంచి పేరు తీసుకురాగా, రీసెంట్ గా వచ్చిన బాలీవుడ్ సినిమా దురంధర్ అందులో నటించిన అందరికీ పెద్ద పేరుని తెచ్చిపెట్టింది. బాక్సాఫీస్ వద్ద దురంధర్ కలెక్షన్ల సునామీ రణ్‌వీర్ సింగ్ హీరోగా, సారా అర్జున్ హీరోయిన్ గా తెరకెక్కిన ఈ సినిమా మంచి హిట్ గా కొనసాగుతుంది. ఇప్పటికీ దురంధర్ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో తన నటనతో అందరినీ మెప్పించిన సారా అర్జున్ ఇప్పుడందరి దృష్టిని ఆకర్షిస్తూ వార్తల్లోకెక్కారు. ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ట్రెండింగ్ సెలబ్రిటీల లిస్ట్ లో సారా నెం.1 పొజిషన్ ను దక్కించుకుని రికార్డు సృష్టించారు. టాప్ ట్రెండింగ్ లిస్ట్ లో సారా నెం.1 ఐఎండీబీ ప్రతీ వారం పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ లిస్ట్ ను అనౌన్స్ చేస్తుంది. ఈ వారం లిస్ట్ లో సారా టాప్ లో నిలిచారు. సారా ఈ లిస్ట్ లో ప్రభాస్, విజయ్ లాంటి పాన్ ఇండియా హీరోలను కూడా వెనక్కి నెట్టి మరీ మొదటి స్థానంలో ఉండటం విశేషం. ఈ లిస్ట్ లో విజయ్ 8వ స్థానంలో ఉండగా, ప్రభాస్ 19వ స్థానంలో ఉన్నారు. విజయ్, ప్రభాస్ ను సారా దాటి మొదటి స్థానం దక్కించుకోవడానికి కారణం దురంధర్ లో సారా చేసిన యాలినా జమాలి పాత్ర అందరినీ ఆకట్టుకోవడమే. ఆ పాత్రలో ఆమె ఒదిగిపోయి నటించిన తీరు, రణ్‌వీర్ సింగ్ తో ఆమె కెమిస్ట్రీ, యాక్షన్ సీక్వెన్స్ ఆడియన్స్ ను మెప్పించాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇండియన్ సినీ హిస్టరీలో సరికొత్త రికార్డులను సృష్టించింది.

## విష్ణు విన్యాసంనుంచి కామికల్ సెలబ్రేషన్



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు విష్ణు విన్యాసం అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. తాజాగా చిత్ర బృందం మ్యూజికల్ జర్నీని ప్రారంభించింది. ఫస్ట్ సింగిల్ దేఖో విష్ణు విన్యాసంను విడుదల చేశారు. ఈ సరదా పాట కథానాయకుడికి జ్యోతిష్యంపై ఉన్న పిచ్చిని ప్రజెంట్ చేస్తోంది. ప్రతి బీట్, ప్రతి పదం, ప్రతి ఎక్స్ ప్రెషన్ విష్ణు పాత్ర జాతకాలను జీవితానికి మార్గదర్శకంగా ఎలా భావిస్తుందో తెలియజేస్తాయి. రధన్ అందించిన మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యం, శ్రీకృష్ణ పవర్ ఫుల్ వోకల్స్ ఈ పాటను మూఢనమ్మకాలపై ఒక సరదా వేడుకగా మార్చాయి. నయన సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళి శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని అందించగా, ఎ. రమణాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్, కార్తికేయన్ రోహిణి ఎడిటర్చిత్ర నిర్మాణం దాదాపు పూర్తి కావస్తుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**